ESTD : 1999
# విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY



స్టేట్ విజన్
STATE VISION
ఆదివారం 13-09-2026 పేజీలు : 16

## సెల్ ఫోన్ టవర్ పైకెక్కి యువకుడి హల్చల్



తాడూర్ రిపోర్టర్ (విజన్ ఆంధ్ర) సెప్టెంబర్ 12 శనివారం : నాగర్ కర్నూల్ జిల్లా తాడూర్ మండలం ఐతోలు గ్రామంలో శనివారం మధ్యాహ్నం కూరాకుల తిరుపతి అనే యువకుడు కుటుంబ కలహాల వల్ల సెల్ ఫోన్ టవర్ పైకి ఎక్కి కలకలం సృష్టించాడు. మధ్యాహ్నం 3 గంటలకు నుంచి టవర్ పైనే ఉండటంతో గ్రామస్థులు ఆందోళన చెంది పోలీసులకు, రెస్క్యూ టీమ్కు సమాచారం అందించగా రెండు టీమ్ లు అక్కడికి చేరుకొని మూడు గంటల పాటు రెస్క్యూ ఆపరేషన్ నిర్వహించి సాయంత్రం 6 గంటలకు యువకుడిని క్షేమంగా కిందకు దించినట్లు తాడూర్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ తెలిపారు.




## అమ్రాబాద్ టైగర్ రిజర్వ్‌లో 170 మంది ఫ్రంట్‌లైన్ సిబ్బందికి రక్షణ సామగ్రి పంపిణీ.

అచ్చంపేట సెప్టెంబర్ 12 (విజన్ ఆంధ్ర) : నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ అటవీ, వన్యప్రాణుల సంరక్షణలో ముందుండి విధులు నిర్వహిస్తున్న ఫ్రంట్‌లైన్ సిబ్బంది భద్రత, సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని అమ్రాబాద్ టైగర్ రిజర్వ్‌లో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు.

15 పేజీలో...

## తల్లి మరణం తట్టుకోలేక కుమారుడి ఆత్మహత్య

3 పేజీలో...

# అనుమతుల్లేకుండా రోడ్డు కటింగ్..!

**సంజీవయ్య నగర్ ప్రధాన రహదారిపై యథేచ్ఛగా తవ్వకాలు**

**మ్యాన్‌హోల్ ముంపు నుంచి కోలుకోకముందే మరో ముప్పు..**


**రాత్రివేళల్లో పనులు సాగుతున్నాయని స్థానికుల ఆరోపణ.. చర్యలు తీసుకోవాలని డిమాండ్**

**వినాయక చవితి వేళ విగ్రహాల ఊరేగింపులు జరిగే మార్గంలో తవ్వకాలు.. భద్రతపై ఆందోళన**

జీడిమెట్ల, సెప్టెంబర్ 12 (విజన్ ఆంధ్ర): జీడిమెట్ల సర్కిల్ పరిధిలోని సంజీవయ్య నగర్ ప్రధాన రహదారిపై అనుమతులు లేకుండా సీసీ రోడ్డు కటింగ్ చేస్తున్నారన్న ఆరోపణలు స్థానికంగా కలకలం రేపుతున్నాయి. సైబరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ నుంచి అవసరమైన అనుమతులు తీసుకోకుండానే రోడ్డు తవ్వకాలు చేపడుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. దీంతో నిత్యం రద్దీగా ఉండే ప్రధాన రహదారిపై వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెబుతున్నారు.

మ్యాన్‌హోల్ ముంపు నుంచి ఇప్పుడే ఉపశమనం..

సంజీవయ్య నగర్ ప్రధాన రహదారిలో భూగర్భ డ్రైనేజీ మ్యాన్‌హోళ్లు ధ్వంసమై, కుంగిపోవడంతో




కొంతకాలంగా స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఇటీవలే సంబంధిత సమస్యల నుంచి ప్రజలకు కొంత ఉపశమనం లభించిన నేపథ్యంలో మళ్లీ రహదారిని తవ్వడం పట్ల స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రహదారి పునరుద్ధరణకు అధికారులు చర్యలు తీసుకుంటున్న సమయంలో అనుమతుల్లేకుండా కటింగ్ చేయడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు.

17 పేజీలో...

## గజ్వేల్ లోక్ అదాలత్‌లో 2,020 కేసుల పరిష్కారం

**- రాజీ మార్గంతో సత్వర న్యాయం : న్యాయమూర్తి స్వాతి గౌడ్**

గజ్వేల్, 12 సెప్టెంబర్ 2026 (విజన్ ఆంధ్ర) : రాజీ మార్గం ద్వారా కేసులను పరిష్కరించుకోవడం వల్ల సమయం, ఖర్చు ఆదా కావడంతో పాటు ఇరువక్షాలకు సత్వర న్యాయం జరుగుతుందని మండల లీగల్ సర్వీస్ అథార్టీ చైర్మన్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి స్వాతి గౌడ్ అన్నారు.




15 పేజీలో...

# శివంపేటలో అక్రమ మట్టి తవ్వకాలకు అడ్డుకట్ట

- **రాత్రివేళ మట్టి దందా.. రెవెన్యూ అధికారుల ఆకస్మిక దాడి**
- **టిప్పర్లు, జేసీబీలు స్వాధీనం.. పోలీస్ స్టేషన్‌కు తరలింపు**

చౌటకూర్, సెప్టెంబర్ 12 (విజన్ ఆంధ్ర): చౌటకూర్ మండలం శివంపేట గ్రామ శివారులో రాత్రివేళ అక్రమంగా మట్టి తవ్వకాలు, రవాణా చేస్తున్న వ్యవహారంపై రెవెన్యూ అధికారులు కొరడా ఝుళిపించారు. అనుమతులు లేకుండా మట్టి తవ్వకాలు జరుగుతున్నట్లు సమాచారం అందడంతో శుక్రవారం రాత్రి అధికారులు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఈ దాడుల్లో మట్టి తరలిస్తున్న టిప్పర్లతో పాటు మట్టి తవ్వకాలకు ఉపయోగిస్తున్న జేసీబీని అధికారులు స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు.




15 పేజీలో...

# లెనిన్ నగర్‌లో సీసీ రోడ్లకు శ్రీకారం!

**- రూ.54 లక్షలతో అంతర్గత రోడ్ల నిర్మాణం**

**- నియోజకవర్గవ్యాప్తంగా రూ.50 కోట్లతో రోడ్ల పనులు**

**- మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యం: కూన శ్రీశైలం గౌడ్**



కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 12 (విజన్ ఆంధ్ర): రోడా మేస్త్రి నగర్ డివిజన్ పరిధిలోని లెనిన్ నగర్‌లో రూ.54 లక్షలతో మంజూరైన అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులకు కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వ పదేళ్ల పాలనలో ప్రజల మౌలిక అవసరాలపై తగినంత శ్రద్ధ చూపకపోవడంతో అనేక ప్రాంతాల్లో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం ప్రజల మౌలిక అవసరాలకు ప్రాధాన్యం ఇస్తూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గవ్యాప్తంగా సుమారు రూ.50 కోట్లతో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేపడుతున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నిరుపేద, మధ్యతరగతి కుటుంబాలకు ప్రయోజనం చేకూరుస్తున్నాయని పేర్కొన్నారు. ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, సన్నబియ్యం పంపిణీ వంటి పథకాలతో ప్రజలకు ఉపశమనం లభిస్తోందన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో రోడ్ల నిర్మాణానికి నిధుల విడుదలలో సహకరించిన జిల్లా ఇన్‌చార్జి మంత్రి శ్రీధర్‌బాబుకు కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గంలో ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తామని అన్నారు. కార్యక్రమంలో మేడ్చల్--మల్కాజిగిరి డీసీసీ ఉపాధ్యక్షులు కూన శ్రీనివాస్‌గౌడ్‌తో పాటు స్థానిక నాయకులు బుచ్చిరెడ్డి, రషీద్‌బేగ్, డివిజన్ అధ్యక్షులు మధుసూదన్, రాజిరెడ్డి, రవీందర్‌రెడ్డి, రామ్‌నర్సయ్య, సలీం, సాయిలు, రజాక్, నాగరాజు, రవిచారి, ఆదినారాయణ, ఉప్పల రవి, వెంకట్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆస్ట్రేలియాలో ఆన్లైన్ ద్వారా శ్రీ సత్యనారాయణ వ్రతం పూజ



ఆర్మూర్ నిజామాబాద్ జిల్లా సెప్టెంబర్ 12 (విజన్ ఆంధ్ర) : ఏ దేశంలో. నైనా దైవ నామస్మరణ కు దేశం అడ్డు కాదు ఎక్కడ ఉన్నా పుట్టిన ఊరు సనాతన ఆచార వ్యవహారాలను పాటించినప్పుడే ఆ దైవ కృపకు పాత్రులవుతాం దేశం. కానీ. దేశంలో ఇష్టదైవం సత్యదేవుని పూజ వ్రత సంకల్పం ఆ భగవంతుడు. ఆన్లైన్ ద్వారా నెరవేర్చాడు. ఈ బృహత్తర. కార్యక్రమాన్ని తెలుగు సినిమా ఇండస్ట్రీ నటులతో సన్నిహిత సంబంధాలు ఉన్న ప్రముఖ వేద పండితులు సాహసం రంజిత్ శర్మ గారు ఆన్లైన్ ద్వారా ఆస్ట్రేలియాలో ఉన్న తెలుగు. వారికి శాస్త్రోక్తంగా కనుల విందుగా పూజ వ్రతం జరిపించారు. ఆస్ట్రేలియాలో. ఉంటున్న రాజా ప్రతాప్ రెడ్డి. ప్రణీత దంపతుల. ఇంటిలో ఆన్లైన్ ద్వారా జరిగిన ఈ వేడుకల్లో అక్కడి తెలుగువారు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సతీష్ శ్రీ పాఠశాల వద్ద క్షుద్ర పూజల కలకలం

**- అర్థరాత్రి పూజా సామగ్రితో గుర్తుతెలియని వ్యక్తుల హల్‌చల్**

**- భయాందోళనలో గంగాపూర్ గ్రామస్తులు.. పోలీసులకు ఫిర్యాదు**

నార్నూర్,సెప్టెంబర్ 12(విజన్ ఆంధ్ర): మండలంలోని గంగాపూర్ గ్రామ సమీపంలో ఉన్న సతీష్ శ్రీ ప్రైవేట్ పాఠశాల వద్ద శుక్రవారం అర్థరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు పూజా సామగ్రితో అనుమానాస్పదంగా వ్యవహరించిన ఘటన కలకలం రేపింది. ఈ ఘటనతో స్థానిక ప్రజలు భయాందోళనకు గురయ్యారు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం..పోలాల అమావాస్య మరుసటి రోజు బడుగ పూజా కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. శుక్రవారం అర్థరాత్రి కొందరు గుర్తుతెలియని వ్యక్తులు సతీష్ శ్రీ ప్రైవేట్ పాఠశాల రోడ్డుపై వివిధ పూజా సామగ్రిని ఏర్పాటు చేసి పూజలు చేస్తున్నట్లు గ్రామానికి చెందిన కొంతమంది యువకులు గుర్తించారు. దీంతో వారు కేకలు వేయడంతో అక్కడున్న వ్యక్తులు అక్కడి నుంచి పరారైనట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ ఘటనపై అదే రాత్రి స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు గ్రామ పెద్దలు ఉరువేత రూప్‌దేవ్ తెలిపారు. ఘటనపై పోలీసులు విచారణ చేపట్టి, అక్కడ పూజలు నిర్వహించిన వ్యక్తులు ఎవరు? వారి ఉద్దేశం ఏమిటనే విషయాలను వెలుగులోకి తేవాలని గ్రామస్తులు కోరుతున్నారు. అర్థరాత్రి వేళ ఇలాంటి ఘటనలు చోటుచేసుకోవడంతో పాఠశాల పరిసర ప్రాంతాల్లో భద్రతపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## శబరీమాత నామస్మరణతో మారుమోగిన కనుగుట్ట

బోథ్. సెప్టెంబర్ 12. (విజన్ ఆంధ్ర) బోథ్ మండలం లోని కనుగుట్ట గ్రామంలో శబరీ మాత అఖండ జ్యోతి కార్యక్రమం గత 30 రోజుల పాటు అత్యంత వైభవంగా జరిగింది. ఆగస్టు 13 న ప్రారంభమైన అఖండ జ్యోతి పూజ మహోత్సవ వేడుకలు సెప్టెంబర్ 12వ ముగిసాయి. నెల రోజుల పాటు గ్రామస్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో, నిష్ఠ నియమాలతో శబరి మాతా కు ప్రత్యేక పూజలు చేస్తూ అమ్మ వారిని ఆరాధించారు. ప్రతిరోజు తెలుగు, మరాఠీ, హిందీ భాషలలో అమ్మవారి సంకీర్తనలను ఆలపిస్తూ భజన కార్యక్రమాలు నిర్వహించారు. అఖండ జ్యోతి మహోత్సవాలు కొనసాగిన 30 రోజులపాటు గ్రామస్తులు ఎవరు కూడా మద్యపానం, మాంసాహారాలు ముట్టుకోలేరు. కనుగుట్ట లో నెల రోజుల పాటు నిర్వహించిన అఖండ జ్యోతి కార్యక్రమంకు జిల్లా వ్యాప్తంగా ఉన్న శబరిమాత భక్తులతో పాటు మహారాష్ట్ర నుండి కూడా పెద్ద సంఖ్యలో భక్తులు పోటెత్తారు.

**కనుగుట్ట గ్రామస్తులకు అభినందనల వెల్లువ**

నెల రోజుల పాటు కొనసాగిన శబరిమాత అఖండ జ్యోతి కార్యక్రమంకు వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా కనుగుట్ట గ్రామ ప్రజలు పటిష్ట ఏర్పాట్లు చేశారు. 40 మంది సభ్యులతో కూడిన శబరిమాత ఆలయ కమిటీని ఏర్పాటు చేసి ఎవరికివారు వారికి ఇచ్చిన విధులను సక్రమంగా నిర్వహిస్తూ భక్తులకు ఎలాంటి లోటు లేకుండా చేస్తున్నారు. ప్రతిరోజు మహా అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. నెల రోజుల పాటు అత్యంత వైభవంగా శబరి మాతా అఖండ జ్యోతి కార్యక్రమంను నిర్వహించిన గ్రామస్థులకు జిల్లా వ్యాప్తంగా అభినందనలు తెలియజేస్తున్నారు.

## ఆర్యవైశ్య భవన శంకుస్థాపనకు తరలిరావాలి

దౌల్తాబాద్,సెప్టెంబర్ 12 (విజన్ ఆంధ్ర): హైదరాబాద్ ఉప్పల్ బాగాయత్‌లో ఈ నెల 13న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా జరగనున్న ఆర్యవైశ్య భవన నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సిద్దిపేట జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షుడు గంప రవి గుప్తా పిలుపునిచ్చారు. ఆర్యవైశ్య భవన నిర్మాణానికి ప్రభుత్వం ఐదెకరాల స్థలం కేటాయించడం అభినందనీయమన్నారు. సిద్దిపేట జిల్లా నుంచి ఆర్యవైశ్యులు పెద్ద సంఖ్యలో హైదరాబాద్‌కు తరలివచ్చి కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు. శంకుస్థాపనతో పాటు శ్రీనివాస కల్యాణం, ఆర్యవైశ్య ఆత్మీయ సమ్మేళనం నిర్వహించనున్నట్లు తెలిపారు.




## చింతల్‌లో గణనాథుడి ఆగమనం

**గణేష్ ఉత్సవాలకు ఘనంగా స్వాగతం**

**ముఖ్య అతిథిగా మాజీ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి**

**పెద్ద సంఖ్యలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు**



కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 12 (విజన్ ఆంధ్ర): చింతల్ డివిజన్‌లో గణనాథుడి ఆగమన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు ముద్దాపురం శ్రీకాంత్ గౌడ్ మరియు ఆయన మిత్రబృందం ఆధ్వర్యంలో నిర్వహించిన గణేష్ ఆగమన కార్యక్రమానికి మాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తిశ్రద్ధలతో స్వాగతం పలికారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సవ సందడిని పెంచారు. కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ కావలి చంద్రయ్య, గణేష్‌నగర్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇరుగు రాధాకృష్ణ, రంగారెడ్డినగర్ డివిజన్ అధ్యక్షుడు జలీల్ ఖాన్, పద్మనగర్ డివిజన్ అధ్యక్షుడు గడ్డం రాజేందర్ రెడ్డి, దుండిగల్ డివిజన్ అధ్యక్షుడు జక్కుల మల్లేష్ యాదవ్, నిజాంపేట్ డివిజన్ అధ్యక్షుడు కోటపాటి మురళి, బండారి లేఔట్ డివిజన్ అధ్యక్షుడు వాసు వరగాని, జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి గద్దమీది భరత్ గౌడ్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు బొట్ల విజయ్‌కుమార్, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి ఎండీ జకీర్, యువజన కాంగ్రెస్ నాయకులు మాదిరెడ్డి అరుణ్‌రెడ్డి, బత్తుల చిరంజీవి తదితరులు పాల్గొన్నారు. సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఖాజా భాయ్, ఎండీ హఫీజ్, షేక్ జానీబాషా, పాకాల రాజీవ్, భీమ్‌రావు, సంపత్‌కుమార్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.






# తల్లి మరణం తట్టుకోలేక కుమారుడి ఆత్మహత్య

పెద్ద శంకరంపేట్, సెప్టెంబర్ 12: విజన్ ఆంధ్ర: మెదక్ జిల్లాలో విషాద ఘటన చోటుచేసుకుంది. తల్లి మరణాన్ని తట్టుకోలేక కుమారుడు ఆత్మహత్యకు పాల్పడిన ఘటన పెద్ద శంకరంపేట్ మండలంలో విషాదాన్ని నింపింది. మండలంలోని మక్తలక్ష్మాపూర్‌కు చెందిన బేతమ్మ (45) కుటుంబ కలహాల నేపథ్యంలో హైదరాబాద్‌లో ఉరేసుకుని మృతి చెందినట్లు సమాచారం.

తల్లి మృతితో తీవ్ర మనస్తాపానికి గురైన ఆమె కుమారుడు ప్రవీణ్ కూడా పెద్ద శంకరంపేట మండలం కోలపల్లి సమీపంలో చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిసింది. వరుస విషాద ఘటనలతో కుటుంబ సభ్యులు, బంధువులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. బేతమ్మ కొన్నేళ్ల క్రితం భర్తతో కలిసి బతుకుదెరువు కోసం హైదరాబాద్‌కు వెళ్లినట్లు సమాచారం. అయితే కుటుంబ కలహాల నేపథ్యంలో ఆమె ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలుస్తోంది. తల్లి మృతితో తీవ్రంగా కలత చెందిన కుమారుడు కూడా ఈ దారుణ నిర్ణయానికి పాల్పడినట్లు స్థానికులు పేర్కొంటున్నారు. ఘటనలకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన అనంతరం మరిన్ని వివరాలు వెల్లడయ్యే అవకాశం ఉంది.




# నేడు రవీంద్ర భారతిలో 2026పొన్నం సత్తయ్య జీవిత సాఫల్య పురస్కారాలు

**హుస్నాబాద్ ప్రాంతానికి చెందిన ప్రముఖ జానపద గాయని గొట్టె కనుకవ్వకు పురస్కారం రావడంపై పలువురి హర్షం**

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర సెప్టెంబర్ 12 : బీసీ సంక్షేమ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తండ్రి పొన్నం సత్తయ్య 16వ వర్ధంతి సందర్భంగా వివిధ రంగాలలో విశిష్ట సేవలందించిన ప్రముఖులకు ప్రతిష్ఠాత్మక పొన్నం సత్తయ్య జీవిత సాఫల్య పురస్కారాలు ఈనెల 13వ తేదీ ఆదివారం రోజున హైదరాబాద్ రవీంద్రభారతిలో 2026 ప్రదానం చేస్తున్నారు. ఈ సందర్భంగా ఈ ఏడాది పురస్కార గ్రహీతలు వ్యవసాయ రంగం ఎం. కోదండరెడ్డి, సాహిత్య రంగం వెలిచాల కొండలరావు, కళారంగం గొట్టె కనకవ్వలను పురస్కారాలు అందజేయనున్నారు. ఈ పురస్కార ప్రదానోత్సవ కార్యక్రమానికి శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, జూపల్లి కృష్ణారావు, గడ్డం వివేక్ వెంకట్ స్వామి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, పొన్నం ప్రభాకర్ ప్రధానం చేయనున్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, వివిధ రంగాల ప్రముఖులు, సాహితీవేత్తలు, కళాకారులు, రైతు నాయకులు మరియు పెద్ద ఎత్తున అభిమానులు హాజరుకానున్నారు. హుస్నాబాద్ ప్రాంతానికి చెందిన ప్రముఖ జానపద గాయని గొట్టె కనుకవ్వను పొన్నం సత్తయ్య గౌడ్ స్మారక జీవన సాఫల్య పురస్కారానికి ఎంపిక చేయడం పట్ల ఈ ప్రాంత ప్రముఖులు, రాజకీయనాయకులు, మట్టిపాటకు దక్కిన గౌరవమని కళాకారులు ముక్కెర సంపత్ కుమార్, తిప్పర్తి శ్రీనివాసులు, గడిపె బాలయ్య హర్షం వ్యక్తం చేశారు. కనుకవ్వకు శుభాకాంక్షలు, ట్రస్ట్ నిర్వాహకులకు ధన్యవాదాలు తెలియజేశారు.

# భూపాలపల్లి జిల్లాలో ప్రైవేట్ ఆసుపత్రులపై నిఘా కొరవడిందా? తనిఖీలు ఎవి ..?

**చర్యలు ఎన్నింటిపై తీసుకున్నారు ? ప్రజల ఆరోగ్యంతో ముడిపడిన వ్యవహారంపై అధికారుల పర్యవేక్షణపై ప్రశ్నలు**

భూపాలపల్లి సెప్టెంబర్ 12 (విజన్ ఆంధ్ర ) జిల్లాలో ప్రైవేట్ ఆసుపత్రులు, క్లినిక్‌లు, డయాగ్నస్టిక్ సెంటర్ల నిర్వహణపై వైద్య ఆరోగ్యశాఖ అధికారుల నిఘా ఏ మేరకు ఉందనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలుఅందుతున్నాయా? ఆసుపత్రులు ప్రభుత్వ నిబంధనలను పాటిస్తున్నాయా? రిజిస్ట్రేషన్లు, వైద్యుల అర్హతలు, సిబ్బంది, అత్యవసర వైద్య సదుపాయాలు, ల్యాబొరేటరీ సేవలు తదితర అంశాలపై అధికారులు క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహిస్తున్నారా? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ప్రైవేట్ వైద్య సంస్థలపై నియంత్రణకు చట్టపరమైన వ్యవస్థ ఉన్నప్పటికీ, క్షేత్రస్థాయిలో దాని అమలు ఎలా జరుగుతోందన్నది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ముఖ్యంగా ప్రైవేట్ ఆసుపత్రుల సంఖ్యకు అనుగుణంగా తనిఖీలు జరుగుతున్నాయా? తనిఖీల్లో నిబంధనల ఉల్లంఘనలు గుర్తిస్తే వెంటనే చర్యలు తీసుకుంటున్నారా? అనే అంశాలపై స్పష్టత అవసరమవుతోంది. జిల్లాలో ఉన్నటువంటి ప్రైవేట్ ఆసుపత్రులలో డాక్టర్ల సూచిక బోర్డులు పెట్టుకొని ఎండి ఫిజీషియన్ జనరల్ సర్జన్ ఆర్థోపెడిక్ పీడియాట్రిక్ బోర్డులు పెట్టుకొని అర్హత లేనటువంటి డాక్టర్ల చేత వైద్యం చేసి డబ్బులు గుంజుతున్నారనే ఆరోపణలు తలెత్తుతున్నాయి ప్రధానంగా ప్రైవేట్ ఆస్పత్రిలో తనిఖీలు చేస్తున్నారా ఆసుపత్రిలో ఉన్నటువంటి డిజిగ్నేషన్ ప్రకారం డాక్టర్లు పనిచేస్తున్నారా అనే అంశంపై ప్రజలు కంద్రగోళ పరిస్థితుల్లో ఉన్నారు ఇప్పటికైనా జిల్లాలో ఉన్నటువంటి ఆస్పత్రులపై ఎప్పటికప్పుడు తనిఖీలు చేసి అక్కడ ఉన్నటువంటి అర్హత ప్రకారం అర్హత బోర్డు ప్రకారం డాక్టర్లు ఉన్నారా లేకపోతే ఆసుపత్రిలో ఉన్నటువంటి సూచిక బోర్డును తొలగించే ప్రయత్నం చేయాలంటూ ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ముఖ్యంగా జిల్లాలో ఉన్నటువంటి డయాగ్నోస్టిక్ సెంటర్లలో ఫీజులు ప్రభుత్వం నియమించిన రేటు ప్రకారం ప్రజల వద్ద నుండి తీసుకుంటున్నారా లేకపోతే వాటిపై చర్యలు ఎందుకు తీసుకుంటలేరా అనే ప్రశ్నలు అధికారుల ముందు ఉన్నాయి ఇప్పటికైనా జిల్లాలో ఉన్నటువంటి ప్రైవేట్ ఆసుపత్రులు మరియు డయాగ్నస్టిక్ సెంటర్లలో తనిఖీలు ముమ్మరం చేసి ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియజేసే బాధ్యత కూడా జిల్లా వైద్య అధికారులకు పై ఉందని జిల్లాలో ఉన్నటువంటి అధికారులు జిల్లా కలెక్టర్ మరియు జిల్లా వైద్యశాఖ అధికారులు తక్షణమే అనుమతులు లేని ఆసుపత్రులపై మరియు డయాగ్నోస్టిక్ సెంటర్ లపై చర్యలు తీసుకొని వాడిని సీజ్ చేయాలని ప్రజలు కోరుతున్నారు.



# గల్ఫ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం

జన్నారం, సెప్టెంబర్ 12 (విజన్ ఆంధ్ర) : గల్ఫ్ అ సోసియేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందించి మానవత్వం చాటారు. జన్నారం మండలంలోని ధర్మారం గ్రామానికి చెందిన చిట్యాల భీమేష్ తల్లి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో శనివారం రోజున ధర్మారం గల్ఫ్ కార్మికుల అసోసియేషన్ ఆధ్వర్యంలో బాధిత కుటుంబాన్ని పరామర్శించి అసోసియేషన్ తరఫున 5 వెల రూపాయలు ఆర్థిక సహాయం అందించి కుటుంబానికి అండగా నిలి చారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ వ్యవస్థా పకులు మగ్గిడి తిరుపతి, సభ్యులు చిట్యాల రాజు, చిట్యాల శేఖర్, గుమ్ముల లింగేశ్వర్, గుమ్ముల గం గన్న, సుందిల్ల రాజన్న, ఎర్రోళ్ల ఎర్రన్న తదితరులు పాల్గొన్నారు.

# ఆగని నాకిలి వైద్యం...

విజన్ ఆంధ్ర హత్నూర : హత్నూర మండలంలోని పలు గ్రామాలలో అనుమతులు లేకుండా అర్హత లేకుండా రోగులకు వైద్యం చేస్తూ డబ్బులు దండుకుంటునా ఆర్.ఎం.పి పిఎంపి డాక్టర్లు హత్నూర మండలం పరిధిలోని గోవిందరాజుపల్లి. నవపేట. బోరుపట్ల ఇబ్రహీంబాద్ సిరిపురం లింగాపూర్

తదితర గ్రామాలలో ఎలాంటి ప్రభుత్వం అనుమతులు లేకుండా మెడికల్ షాపులు దావకానాలను ఏర్పాటు చేసుకుని దర్జాగా వైద్యం చేస్తున్నారు. ఇటీవల జిల్లా వైద్యాధికారులు దాడులు నిర్వహించిన హత్నూర మండల పరిధిలోని దౌల్తాబాద్ గ్రామంలో ఏడు అనుమతులు లేని క్లినిక్ లను సీజ్ చేశారు. అయినా మళ్లీ యధావిధిగా హత్నూర దౌల్తాబాద్ ఇబ్రహీంబాద్ గోవిందరాజు పల్లి నవపేట్ సిరిపురం బోరుపట్ల గ్రామాలలో దర్జాగా క్లినిక్ తెరిచి వైద్యం చేస్తున్నారు. ఏకకాలంలో దాడులు చేస్తే మరింత మంది నకిలీ వైద్యుల బాగోతం బయటపడే అవకాశం ఉందని హత్నూర మండల పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

# భక్తితో పూజిద్దాం...పర్యావరణాన్ని కాపాడుదాం..మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి

భూపాలపల్లి సెప్టెంబర్ 12 (విజన్ ఆంధ్ర ) వినాయక చవితి సందర్భంగా పర్యావరణ పరిరక్షణలో భాగంగా మాజీ రాజ్యసభ సభ్యులు సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మట్టి వినాయక ప్రతిమలనుపంపిణీచేయడంఅభినందనీయమని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి అన్నారు. భూపాలపల్లి పట్టణానికి మట్టి వినాయక ప్రతిమలను పంపించినందుకు రాజ్యసభ సభ్యులు సంతోష్ కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు. మట్టి గణేశుడి ప్రతిమలను పూజించి నిమజ్జనం చేయడం ద్వారా పర్యావరణానికి హాని కలగకుండా పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకోవచ్చని అన్నారు. ప్రజలందరూ పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ మట్టి వినాయక ప్రతిమలను పూజించాలని పిలుపునిచ్చారు. ఎల్లుండి అనగా తేది 14.09.2026 నాడు జరుపుకోబోయే వినాయక చవితి పర్వదినం సందర్భంగా ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు.

# ఘనంగా శివ శంకర భజన మండలి 4వ వార్షికోత్సవం

లక్సెట్టిపేట సెప్టెంబర్, 12 (విజన్ ఆంధ్ర ) : పట్టణంలోని శివ శంకర భజన మండలి 4వ వార్షికోత్సవాన్ని శుక్రవారం రోజున భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పట్టణ పురోహితులు భరద్వాజ శర్మ హాజరై ఆధ్యాత్మిక ప్రవచనాలు అందించారు. స్థానిక సాంబశివాలయంలో భజన కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. అనంతరం భజన మండలి సభ్యులను, ఇంటింటా భజనలు నిర్వహించుకున్న భక్తులను, అలాగే ఆలయంలో భజన అనంతరం భక్తులకు అల్పాహారాన్ని ఏర్పాటు చేసిన దాతలను శివ శంకర భజన మండలి ఆధ్వర్యంలో నిర్వాహకులు చిరు సన్మానంతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కన్వీనర్ ముత్యం రమేష్, కో-కన్వీనర్ చింతల శ్రీనివాస్ మాట్లాడుతూ.. పట్టణంలో ఆధ్యాత్మిక భావాన్ని పెంపొందించేందుకు ప్రతి ఇంటి

# మట్టి వినాయకున్ని పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం..

## లయన్స్‌క్లబ్ ఆఫ్ సహార ఆధ్వర్యంలో మట్టివినాయక ప్రతిమల పంపిణీ



నిజామాబాద్, సెప్టెంబర్ 12 (విజన్ ఆంధ్ర) లయన్స్‌క్లబ్ ఆఫ్ సహార ఆధ్వర్యంలో నగరంలోని బాపూజీ వచనాలయంలో శనివారం మట్టి గణపతి ప్రమతిలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బాపూజీ వచనాలయ చైర్మన్ భక్తవత్సలం వినాయక ప్రతిమలను పలువురికి అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ కొరకు మట్టి గణపతులను పూజించాలని అన్నారు. గత మూడు సంవత్సరాలుగా లయన్స్ మట్టి ప్రతిమలను పంపిణీ చేయడం హర్షనీయమని అన్నారు. వినాయక చవితి సందర్భంగా పర్యావరణ పరిరక్షణలో భాగంగా లయన్స్‌క్లబ్ ఆఫ్ సహార ఆధ్వర్యంలో మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేయడం జరుగుతుందని కార్యక్రమ చైర్మన్ లయన్ సూర్యభగవాన్ అన్నారు. మట్టి వినాయకుని ప్రతిమలను పూజించి నిమజ్జనం చేయడం ద్వారా పర్యావరణానికి హాని కలగకుండా పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకోవచ్చని, ప్రజలందరూ పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ మట్టి వినాయక ప్రతిమలను పూజించాలని పిలుపునిచ్చారు. ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి మీసాల సుధాకర్, డైరెక్టర్లు ప్రతాప్, లక్కంరెడ్డి, గ్రంథాలయ సిబ్బంది, క్లబ్ కార్యదర్శి లయన్ సి. ధనుంజయరెడ్డి, లయన్ డి. వివేకానంద్, తదితరులు పాల్గొన్నారు.

# పంటలు ఎండిపోతున్నాయి రైతులకు 24 గంటల విద్యుత్ సరఫరా చేయాలి

### - కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంతో రైతులు రోడ్లు ఎక్కుతున్నారు



హుస్నాబాద్ విజన్ ఆంధ్ర సెప్టెంబర్ 12 : కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి రావడానికి రైతులకు అనేక హామీలు ఇచ్చి వాటిని అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని బిఆర్ఎస్ పార్టీ ఆరోపించింది. ఈ సందర్భంగా సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో స్థానిక బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ రైతులకు 24 గంటల కరెంటు ఇస్తామని గొప్పలు చెప్పి కనీసం పది గంటలు కుడా సరఫరా చేసే పరిస్థితి లేదన్నారు. ఇచ్చిన కరెంటు సరఫరాలో నాణ్యమైన కరెంటు ఇవ్వక పోవడంతో మోటార్లు,ట్రాన్స్ ఫార్మర్ లు కాలిపోతున్నాయన్నారు. రైతులకు ఉన్న కొద్దీ పాటి మూడు నాలుగు ఎకరాలల్లో వరి పంట సరిపడే కరెంటు అందించకపోవడంతో పంటలు ఎండిపోతున్నాయన్నారు. వ్యవసాయం చేస్తున్న రైతులకు అడుగు అడుగున కష్టాలు ఎదురుఅవుతున్నాయని చేసిన కష్టం అంత వృధా అవుతుందని,తెచ్చిన అప్పులు మీదపడి బ్రతుకుదెరువుకు భారంగా మారిందని కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు సరిపడే విద్యుత్తు సరఫరా చేయకపోవడంతో ఆవేదనతో ప్రభుత్వాన్ని కళ్ళు తెరిపిచేందుకు రైతులు ఎక్కడ చుసిన రోడ్లక్కి పోరాటం చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతంగాన్ని ఇబ్బందులు గురి చేస్తే తప్పకుండా బిఆర్ఎస్ పార్టీ తరపున రైతుల పక్షాన అండగా నిలబడి పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో నియోజకవర్గ నాయకులు సుద్దాల చంద్రయ్య, అయిలేని మల్లికార్జున్ రెడ్డి, చిత్తారి శ్రీనివాస్, మేకల వికాస్ యాదవ్, యాస శ్రీనివాస్, ఇంద్రాల సారయ్య, ఇరుగు రమేష్, గుగులోతు తిరుపతి నాయక్, పెట్టుగడి కనుక రాజు, సమ్మయ్య, శివ తదితరులు పాల్గొన్నారు.

# వర్గల్ మండల నాయకులు బిఆర్ఎస్ పార్టీలో చేరిక



గజ్వేల్ నియోజకవర్గం, 12 సెప్టెంబర్ 2026 (విజన్ ఆంధ్ర) : సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం, వర్గల్ మండలం శేరిపల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ బోయిని కుమార్, బిజెపి వార్డు మెంబర్ లావణ్య నర్సింలు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కనకయ్య తో పాటు పలువురు నాయకులు శనివారం గజ్వేల్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గజ్వేల్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరికి వంటేరు ప్రతాప్ రెడ్డి పార్టీ గులాబీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వంటేరు ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పాలన తెలంగాణ చరిత్రలోనే స్వర్ణ యుగమని కొనియాడారు. గతంలో కేసీఆర్ 24 గంటల ఉచిత కరెంటు, రైతుబంధు, రైతుబీమా, కల్యాణలక్ష్మి, షాదీముబారక్, ఆసరా పెన్షన్, ప్రతి ఎకరానికి సాగునీరు, తాగునీరు, కేసీఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్ వంటి అనేక సంక్షేమ పథకాలను ఎలాంటి అవినీతి లేకుండా నేరుగా ప్రజల గడపలకు అందించారని తెలిపారు. కాంగ్రెస్, బిజెపిలు అబద్ధాల పునాదుల మీద నిలబడి ప్రజా పాలనను పూర్తిగా విస్మరించాయని దుయ్యబట్టారు. హామీల అమలులో విఫలమై, కేవలం అసత్యపు ప్రచారాలతో పబ్బం గడుపుకుంటున్న కాంగ్రెస్ పాలన పట్ల ప్రజలు విసిగెత్తిపోయారని, ప్రస్తుతం యావత్ తెలంగాణ ప్రజలు కేసీఆర్ పాలనను గుర్తుచేసుకుంటున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వర్గల్ మండల పార్టీ అధ్యక్షుడు వేలూరు వెంకటరెడ్డి, శేరిపల్లి గ్రామ సర్పంచ్ పావని మోహన్ రెడ్డి, జిల్లా యువజన అధ్యక్షుడు నాగరాజు, వర్గల్ గ్రామ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులున్నారు.

# మండల క్రీడల్లో హోరాహోరీ పోరు.. విజేతలకు బహుమతులు

### - మండల స్థాయి క్రీడల్లో విద్యార్థుల సత్తా

### - కబడ్డీ, వాలీబాల్, ఖో-ఖోలో పలు విభాగాల్లో ప్రథమ, ద్వితీయ స్థానాలు

నంగునూరు మండలం సెప్టెంబర్ 12 విజన్ ఆంధ్ర :"చదువుతో పాటు క్రీడల్లోనూ విద్యార్థులు రాణించాలి.. క్రీడలతో శారీరక దారుఢ్యంతో పాటు క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయి. గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లో అపారమైన క్రీడా ప్రతిభ దాగి ఉంది. వారికి సరైన ప్రోత్సాహం అందిస్తే జిల్లా, రాష్ట్ర స్థాయిలో సత్తా చాటుతారు" అని నంగునూరు సర్పంచి మండల స్థాయి పాఠశాల క్రీడా సమాఖ్య (ఎస్‌జీఎఫ్) కబడ్డీ పోటీల ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథులు పేర్కొన్నారు.

నంగునూరులో శుక్రవారం ఎస్‌జీఎఫ్ ఆధ్వర్యంలో మండల స్థాయి కబడ్డీ పోటీలను నిర్వహించారు. ఎస్‌జీఎఫ్ మండల కార్యదర్శి గంది రాజమౌళి ఆధ్వర్యంలో పోటీలు జరిగాయి.

నంగునూరు ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు గొట్టిపర్తి రామస్వామి గౌడ్ అధ్యక్షతన జరిగిన ప్రారంభ కార్యక్రమంలో గ్రామ సర్పంచి సనాదుల బాల పోచయ్య, నంగునూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సాదుల పవన్ కుమార్, ఉప సర్పంచి కోల శ్రీధర్ గౌడ్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ గాడిపల్లి వెంకటలక్ష్మి, పోటీల బహుమతులకు విరాళం అందించిన పీఆర్టీయూ నంగునూరు మండల శాఖ అధ్యక్షుడు ఎర్ర పార్థసారథి, నంగునూరు ఉన్నత పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు దుబ్బుడు రవీందర్ రెడ్డి తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొని పోటీలను ప్రారంభించారు. క్రీడా ప్రతిభను వెలికితీయాలి



ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ.. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు ఇలాంటి క్రీడా పోటీలు ఎంతో దోహదపడతాయన్నారు. గెలుపే లక్ష్యంగా కాకుండా క్రీడాస్ఫూర్తితో పోటీల్లో పాల్గొనడం ముఖ్యమని పేర్కొన్నారు. ఓటమి నుంచి పాఠాలు నేర్చుకుని మరింత పట్టుదలతో ముందుకు సాగాలని విద్యార్థులకు సూచించారు.

గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులకు క్రీడల్లో మరిన్ని అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తమ పిల్లలను చదువుతోపాటు క్రీడల్లోనూ ప్రోత్సహించాలని కోరారు.

విజేతలకు బహుమతులు

రోజంతా ఉత్సాహంగా సాగిన కబడ్డీ పోటీల్లో ప్రతిభ కనబరిచి విజయం సాధించిన విద్యార్థులకు శుక్రవారం రాత్రి నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథులు బహుమతులు అందజేసి అభినందించారు. క్రీడాకారులు భవిష్యత్తులో జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీల్లోనూ రాణించి నంగునూరు మండలానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, శారీరక విద్యా ఉపాధ్యాయులు, విద్యార్థులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల క్రీడా సమాఖ్య (ఎస్జీఎఫ్) ఆధ్వర్యంలో నిర్వహించిన నంగునూరు మండల స్థాయి క్రీడా పోటీల్లో వివిధ పాఠశాలల విద్యార్థులు ప్రతిభ చాటారు. కబడ్డీ, వాలీబాల్, ఖో-ఖో క్రీడల్లో జూనియర్, సీనియర్ విభాగాల్లో పోటీలు నిర్వహించారు. శుక్రవారం నంగునూరులో నిర్వహించిన కబడ్డీ పోటీలతో మండల స్థాయి ఎస్జీఎఫ్ క్రీడలు ముగిశాయి. ఈ నెల ఒక్కో క్రీడను ఒక రోజు చొప్పున మూడు రోజులు నిర్వహించారు. ఈ నెల ఒకటవ తేదీన మగ్దుంపూర్ ఉన్నత పాఠశాలలో ఖోఖో క్రీడా పోటీలను నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దాసరి సుధాకర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మగ్దుంపూర్ సర్పంచి పాకాల శ్రీనివాస్ ఖోఖో పోటీలను ప్రారంభించారు. ఈ నెల రెండవ తేదీన వాలీబాల్ పోటీలను నర్మెట ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ పోటీలను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ప్రారంభించారు. ఈ నెల మూడవ తేదీన జరగవలసిన మండల స్థాయి కబడ్డీ క్రీడా పోటీలు వర్షం కారణంగా వాయిదా పడ్డాయి. తిరిగి ఈ పోటీలను శుక్రవారం నంగునూరులో నిర్వహించారు. అన్ని విభాగాల్లో కలిపి ఖోఖో పోటీలో 33 జట్లు, వాలీ బాల్ పోటీలో 28 జట్లు, కబడ్డీ పోటీలో 33 జట్లు పాల్గొన్నాయి. మండల క్రీడా సమాఖ్య కార్యదర్శి, నంగునూరు ఉన్నత పాఠశాల శారీరక విద్యా సంచాలకుడు (ఫిజికల్ డైరెక్టర్- పీడీ) గంది రాజమౌళి ఆధ్వర్యంలో పీడీలు లలితాభవాని (పాలమాకుల), దర్శనాల రాజ్ కుమార్ (గట్లమల్యాల), భాగ్యలక్ష్మి (నర్మెట) జ్యోతి(రాజగోపాలపేట), శారీరక విద్యా ఉపాధ్యాయులు(ఫిజికల్ విద్యా ఉపాధ్యాయులు– పీఈటీలు) తడకంటి రాజు(మగ్దుంపూర్), నరేశ్(టీఎస్ఎంఎస్ అక్కెనపల్లి), కట్ట రమేశ్(బద్దిపడగ), శారద(కేజీబీవీ నర్మెట) ఈ క్రీడలను నిర్వహించారు. క్రీడలను పలు పాఠశాలల జట్లు ప్రథమ, ద్వితీయ స్థానాలను కైవసం చేసుకున్నాయి.

# ఏకగ్రీవంగా పంచాయతీ కార్యదర్శుల మండల కమిటి



## అధ్యక్షుడిగా సాయి చరణ్

మల్హర్, సెప్టెంబర్ 12 విజన్ ఆంధ్ర : మండల పంచాయతీ కార్యదర్శుల నూతన కార్యవర్గ కమిటీని శనివారం తాడిచర్ల మండల పరిషత్ కార్యాలయంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.
అధ్యక్షుడిగా టి. సాయి చరణ్, ఉపాధ్యక్షుడిగా జి. ప్రవీణ్‌రాజ్, జనరల్ సెక్రటరీగా పి. సతీష్, ట్రెజరర్‌గా రజిత్, గౌరవ అధ్యక్షుడిగా మల్లికార్జున్ ఎన్నికయ్యారు.
కార్యవర్గ సభ్యులుగా శివప్రసాద్, మధుకర్, రాజు, భాస్కర్, సరస్వతి, అపర్ణ ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గం పంచాయతీ కార్యదర్శుల సమస్యల పరిష్కారానికి సమన్వయంతో పనిచేయనున్నట్లు తెలిపారు.

# రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక సలహాదారు పొద్దుటూరి సుదర్శన్ రెడ్డిని కలిసిన కేదారేశ్వర ఆశ్రమ స్వామి



## కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వినయ్ కుమార్ రెడ్డి.

ఆర్మూర్ నిజామాబాద్ జిల్లా సెప్టెంబర్ 12 (విజన్ ఆంధ్ర)
ఆర్మూర్ నియోజకవర్గం లోని నందిపేట్ కేదారేశ్వర ఆశ్రమంలో శ్రీ కేదారేశ్వర నేత్రాలయం నిర్మాణం కొరకు శ్రీ కేదారేశ్వర జనరల్ ఆసుపత్రి నిర్మాణం కొరకు రాష్ట్ర ప్రభుత్వం ఆరు ఎకరాల భూమిని కేటాయించినందుకు నందిపేట కేదారేశ్వర ఆశ్రమ వ్యవస్థాపకులు శ్రీ శ్రీ శ్రీ కేదార నంద స్వాముల వారు మరియు ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి శ్రీ పొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి గారితో కలిసి జూబ్లీహిల్స్ లో ఉన్న రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక సలహాదారులు శ్రీ పొద్దుటూరి సుదర్శన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలియపరచడం జరిగింది. కేదారేశ్వర ఆశ్రమంలో ఎంతో అద్భుతంగా సామాజిక ఆధ్యాత్మిక ధార్మిక సేవ కార్యక్రమాలు ఎంతో అద్భుతంగా కొనసాగుతున్నాయని ఆశ్రమం. తరఫున ఇప్పటి వరకు శంకర కంటి ఆసుపత్రి నానక్ రామ్ గూడా హైదరాబాద్ వారి సహకారంతో 3150 మంది ప్రజలకు ఉచితంగా కంటి ఆపరేషన్లు నిర్వహించడం ఎంతో హర్షించదగ్గ విషయమని ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి గారు ఆశ్రమ సేవల గురించి కొని ఆడారు.
కేదారేశ్వర ఆశ్రమానికి రాష్ట్ర ప్రభుత్వ అదేవిధంగా మా సహాయ సహకారాలు ఎప్పటికీ ఉంటాయని ఆసుపత్రి నిర్మాణం కొరకు ప్రభుత్వ నిధులు ఇప్పించడానికి కృషి చేస్తానని పొద్దుటూరి సుదర్శన్ రెడ్డి గారు. హామీ ఇచ్చారు. ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వినయ్ కుమార్ రెడ్డి గారు. ఈ సందర్భంగా ఆర్మూర్ నియోజకవర్గంలో కేదారేశ్వర ఆశ్రమం తరఫున ఎంతో అద్భుతమైన సేవలు అందించడం గొప్ప విషయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కేదారేశ్వర ఆశ్రమ కమిటీ సభ్యులు. అడ్వకేట్ సాయి కృష్ణ రెడ్డి గారు. మరియు సహాయకులు. సంజీవ్ గారు. లక్ష్మణ్ గౌడ్ గారు. తదితరులు పాల్గొన్నారు.

# "ఆర్కేపీలో డీజేలపై నిషేధాజ్ఞలు అమలు"



మందమర్రి, సెప్టెంబర్ 12 (విజన్ ఆంధ్ర) : పోలీస్ ఉన్నత అధికారులు ఆదేశాల మేరకు రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో డీజేలపై నిషేధాజ్ఞలు అమలులో ఉన్నట్లు పట్టణ ఎస్సై జాడి శ్రీధర్ తెలిపారు. శనివారం స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో పట్టణ డీజే యజమానులతో సమావేశాన్ని నిర్వహించారు. గణేష్ నిమజ్జనం (ఊరేగింపు)లో డీజే సౌండ్ సిస్టమ్ అనుమతులు లేవన్నారు. ఎవరైనా పై నిబంధనలు ఉల్లంఘిస్తే చట్ట పరమైన చర్యలతో పాటు యజమానులపై కేసులు నమోదు చేస్తామని ఎస్సై పేర్కొన్నారు.

# గణనాథుడి నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు

## -మేడిపల్లి పోలీస్ ఇన్స్పెక్టర్ డి.జలంధర్‌రెడ్డి




బోడుప్పల్, సెప్టెంబరు 12(విజన్ ఆంధ్ర ప్రతినిధి) : గణేష్ నవరాత్రి ఉత్సవాలు,నిమజ్జన కార్యక్రమాలను ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని మేడిపల్లి సీఐ డి.జలంధర్‌రెడ్డి తెలిపారు. బోడుప్పల్ రాచెరువు, చెంగిచెర్ల చింతల చెరువు వద్ద చిన్న విగ్రహాల నిమజ్జనం కోసం ప్రత్యేక నిమజ్జన కొలనులు ఏర్పాటు చేసినట్లు ఆయన వెల్లడించారు.మండపాల నిర్వాహకులు ముందుగా పోలీస్‌శాఖ ఆన్‌లైన్ పోర్టల్‌లో వివరాలు నమోదు చేసుకుని, సంబంధిత పోలీస్‌స్టేషన్‌లో దరఖాస్తు అందజేయాలని సూచించారు. మండపాల ఏర్పాటుతో ప్రజా రవాణా, అత్యవసర వాహనాల రాకపోకలకు ఎలాంటి ఆటంకం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.
ప్రతి మండపం వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడంతో పాటు 24 గంటలూ వాలంటీర్లు అందుబాటులో ఉండేలా చూడాలని, విద్యుత్ షార్ట్ సర్క్యూట్, అగ్నిప్రమాదాల నివారణకు ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు.

**భద్రతే ప్రధాన లక్ష్యం.....**

ప్రజా రవాణా, అత్యవసర వాహనాల రాకపోకలకు ఆటంకం కలగకుండా మండపాలు ఏర్పాటు చేయాలని సూచించారు. సంబంధిత శాఖల అనుమతులు పొందిన తర్వాతే విద్యుత్ కనెక్షన్ తీసుకోవాలన్నారు. ప్రతి మండపం వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి, 24 గంటలూ నలుగురు వాలంటీర్లు అందుబాటులో ఉండేలా చూడాలని చెప్పారు.అగ్నిప్రమాదాల నివారణకు ఫైర్ ఎక్స్‌టింగ్విషర్లు, నీటి డ్రమ్ములు, ఇసుక సిద్ధంగా ఉంచాలన్నారు.

**డీజేలకు నో.....**

మండపాలు, శోభాయాత్రలో డీజేలకు అనుమతి లేదని సీఐ స్పష్టం చేశారు. ఆసుపత్రులు, విద్యాసంస్థలు, ప్రార్థనా మందిరాలు, వృద్ధులు, చిన్నారులకు ఇబ్బంది కలగకుండా పోలీసుల అనుమతితో పరిమిత స్థాయిలో చిన్న స్పీకర్లు మాత్రమే వినియోగించాలని సూచించారు. రాత్రి 10 గంటల వరకు మాత్రమే స్పీకర్లు వినియోగించాలన్నారు. మండపాల వద్ద మద్యం సేవించడం, జూదం ఆడటం, అసభ్యకర కార్యక్రమాలు నిర్వహించడం, ఇతరుల మనోభావాలను కించపరిచేలా ప్రసంగాలు, పాటలు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం నిషేధమని హెచ్చరించారు.

**శోభాయాత్రలో క్రమశిక్షణ తప్పనిసరి**

నిమజ్జన శోభాయాత్రను మధ్యాహ్నం నుంచే ప్రారంభించి నిర్దిష్ట సమయంలో పూర్తి చేయాలని కోరారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని, ఇతరులపై రంగులు చల్లడం, అభ్యంతరకర నినాదాలు చేయడం, టపాసులు పేల్చడం వంటివి చేయరాదన్నారు. శోభాయాత్ర వాహనాలు మంచి స్థితిలో ఉండడంతో పాటు డ్రైవర్‌కు లైసెన్స్, వాహనానికి అన్ని పత్రాలు ఉండాలని సూచించారు. మద్యం సేవించి శోభాయాత్రలో పాల్గొంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

**అనుమానాస్పద వస్తువులపై అప్రమత్తం**

మండపాల వద్ద అనుమానాస్పద బ్యాగులు, వస్తువులు, వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు లేదా డయల్--100కు సమాచారం ఇవ్వాలని సీఐ సూచించారు. సామాజిక మాధ్యమాల్లో వచ్చే వదంతులను నమ్మవద్దని, సందేహాలుంటే పోలీసులను సంప్రదించాలని కోరారు. మహిళలు, చిన్నారుల భద్రతకు ప్రాధాన్యం ఇస్తామని, వారిని ఇబ్బంది పెట్టే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మండపాల వద్ద పాయింట్ బుక్స్ ఏర్పాటు చేసుకోవాలని, పోలీసులు నిర్వహించే తనిఖీలకు నిర్వాహకులు సహకరించాలని కోరారు.

# కరెంటు కోతలపై భగ్గుమన్న రైతులు.. సబ్‌స్టేషన్ల వద్ద నిరసన

- కరెంటు కోసం రైతుల పోరుబాట.. రాజగోపాలపేట, కొండంరాజుపల్లిలో ధర్నా
- సాగుకు 24 గంటల విద్యుత్ ఇవ్వాలి.. రైతుల డిమాండ్
- నంగునూరు-గట్ల మల్యాల-ఖాతా రహదారిపై రాస్తారోకో

నంగునూరు మండలం సెప్టెంబర్ 12 విజన్ ఆంధ్ర : విద్యుత్ కోతలపై అన్నదాతలు ఆగ్రహించారు. విద్యుత్ కోతలతో పంటలకు సాగునీటిని అందించడం ఇబ్బందిగా మారడంతో రైతులు రోడ్డెక్కుతున్నారు. సబ్ స్టేషన్లను ముట్టడించి నిరసన వ్యక్తం చేస్తున్నారు. రహదారులను దిగ్బంధిస్తున్నారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం కొండంరాజుపల్లి, రాజగోపాలపేట విద్యుత్ సబ్ స్టేషన్లను శనివారం రైతులు ముట్టడించి నిరసన వ్యక్తం చేశారు. రహదారిపై బైఠాయించి రాస్తారోకో చేశారు. వ్యవసాయానికి నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేస్తూ రైతులు ఆందోళన బాట పట్టారు. కరెంటు కోతలతో పంటలు ఎండిపోయే పరిస్థితి ఏర్పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.
గట్లమల్యాల, ఘనపూర్, ఖాతా, కొండంరాజుపల్లి, సంతోష్ నగర్ గ్రామాలకు చెందిన రైతులు కొండంరాజుపల్లిలోని విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. వ్యవసాయానికి 24 గంటల నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని నినదించారు. ప్రస్తుత విద్యుత్ కోతలు, సరఫరాలో అంతరాయాలతో సాగునీటి సమస్యలు తలెత్తుతున్నాయని రైతులు తెలిపారు. పంటలకు కీలకమైన సమయంలో విద్యుత్ అందక పోవడంతో బోర్లు, మోటార్లపై ఆధారపడిన రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. నాణ్యమైన విద్యుత్ కోతల వల్ల పంటలు దెబ్బతినే ప్రమాదం ఉందని



ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నాలుగు కొండం రాజు పల్లి, ఖాత, గణపురం, గట్ల మల్యాల సర్పంచులు సర్పంచులు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, రైతులు పాల్గొన్నారు. రైతుల సమస్యలను ప్రభుత్వం, విద్యుత్ శాఖ అధికారులు తక్షణమే పరిష్కరించాలని వారు కోరారు. విద్యుత్ లైన్ మెన్ పోతిరెడ్డి రాములు వినతి పత్రం అందించారు.
- రాజగోపాలపేటలోనూ నిరసన

కరెంటు కోతలతో పంటలు ఎండి పోతున్నాయని ఆరోపిస్తూ రాజగోపాలపేట గ్రామ రైతులు ఆ గ్రామాల్లోని విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద నిరసన తెలిపారు. వ్యవసాయానికి నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. రైతుల ఇబ్బందులను విద్యుత్ శాఖ ఏఈ దృష్టికి తీసుకెళ్లారు. ఈ మేరకు వినతి పత్రం అందజేశారు. విద్యుత్ సరఫరాలో అంతరాయాలను తొలగించాలని డిమాండ్ చేశారు. వ్యవసాయానికి అవసరమైన మేరకు నిరంతరాయ విద్యుత్ అందించాలని కోరారు. రైతుల పొలాలకు నీరు అందాలంటే విద్యుత్ సరఫరా కీలకమని పేర్కొన్నారు. కరెంటు కోతలు కొనసాగితే సాగు తీవ్రంగా దెబ్బతినే అవకాశం ఉందని రైతులు పేర్కొన్నారు. ప్రభుత్వం స్పందించి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు.

# సతీష్ శ్రీ పాఠశాల వద్ద క్షుద్ర పూజల కలకలం

**- అర్ధరాత్రి పూజా సామగ్రితో గుర్తుతెలియని వ్యక్తుల హల్‌చల్**

**- భయాందోళనలో గంగాపూర్ గ్రామస్తులు.. పోలీసులకు ఫిర్యాదు**

నార్నూర్,సెప్టెంబర్ 12(విజన్ ఆంధ్ర): మండలంలోని గంగాపూర్ గ్రామ సమీపంలో ఉన్న సతీష్ శ్రీ ప్రైవేట్ పాఠశాల వద్ద శుక్రవారం అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు పూజా సామగ్రితో అనుమానాస్పదంగా వ్యవహరించిన ఘటన కలకలం రేపింది. ఈ ఘటనతో స్థానిక ప్రజలు భయాందోళనకు గురయ్యారు.గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. పొలాల అమావాస్య మరుసటి రోజు బడుగ పూజా కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. శుక్రవారం అర్ధరాత్రి కొందరు గుర్తుతెలియని వ్యక్తులు సతీష్ శ్రీ ప్రైవేట్ పాఠశాల రోడ్డుపై వివిధ పూజా సామగ్రిని ఏర్పాటు చేసి పూజలు చేస్తున్నట్లు గ్రామానికి చెందిన కొంతమంది యువకులు గుర్తించారు. దీంతో వారు కేకలు వేయడంతో అక్కడున్న వ్యక్తులు అక్కడి నుంచి పరారైనట్లు గ్రామస్తులు తెలిపారు.ఈ ఘటనపై అదే రాత్రి స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు గ్రామ పెద్దలు ఉరువేత రూప్‌దేవ్ తెలిపారు. ఘటనపై పోలీసులు విచారణ చేపట్టి, అక్కడ పూజలు నిర్వహించిన వ్యక్తులు ఎవరు? వారి ఉద్దేశం ఏమిటనే విషయాలను వెలుగులోకి తేవాలని గ్రామస్తులు కోరుతున్నారు. అర్ధరాత్రి వేళ ఇలాంటి ఘటనలు చోటుచేసుకోవడంతో పాఠశాల పరిసర ప్రాంతాల్లో భద్రతపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## శ్రావణమాస ముగింపు సందర్భంగా అష్ట గ్రామంలో అన్నదానం

ముధోల్, సెప్టెంబర్ 12 : విజన్ ఆంధ్ర : ముధోల్ :మండలంలోని అష్ట గ్రామంలో శ్రావణమాసం ముగింపు సందర్భంగా శివాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు, అన్నదాన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.శ్రావణమాసం ప్రారంభం నుంచి ప్రతి శని, సోమవారాల్లో శివాలయంలో నిత్యం భజన కార్యక్రమాలతో పాటు దీపధూప నైవేద్యాలను నిర్వహించారు. శ్రావణమాసం ముగింపు సందర్భంగా శనివారం భజన మండలి సభ్యులు, గ్రామస్తులు గ్రామ సర్పంచ్ రావుల లావణ్య శ్రీనివాస్ సహాయ సహకారాలతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రావుల లావణ్య శ్రీనివాస్ మాట్లాడుతూ.. శ్రావణమాసంలో గ్రామంలోని రామాలయం, శివాలయం, హనుమాన్ మందిరం, మహాలక్ష్మి పోచమ్మ ఆలయాల్లో ప్రతి ఏడాది ప్రత్యేక పూజలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. అదే సంప్రదాయాన్ని కొనసాగిస్తూ శ్రావణమాస ముగింపు సందర్భంగా రామాలయం, శివాలయం, హనుమాన్ మందిరం వద్ద అన్నదాన కార్యక్రమాలను నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సావిత్రి కోటయ్య, గ్రామస్తులు, భక్తులు, పండితులు సట్ల గంగా ప్రసాద్, బ్రహ్మం, భజన మండలి సభ్యులు, మహిళా భజన మండలి సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

## బైక్ ఢీ కొన్న ఘటనలో వ్యక్తి మృతి...

బోధన్, సెప్టెంబర్12 (విజన్ ఆంధ్ర) : ఈ నెల 10న బైక్ ఢీ కొన్న ఘటనలో చికిత్స పొందుతూ వ్యక్తి శనివారం మృతి చెందినట్లు పట్టణ సీఐ వెంకటనారాయణ పేర్కొన్నారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం రోడ్ మీద బెగ్గింగ్ చేసుకుంటూ తిరిగే వ్యక్తిని పట్టణంలోని కొత్త బస్టాండ్ ఏరియాలో టిఎస్ 16ఈ 9102నంబర్ గల బైక్ ఢీ కొట్టడం జరిగింది. పెట్రోలింగ్ లో ఉన్న పోలీస్ సిబ్బంది వెంటనే గాయాలతో ఉన్న వ్యక్తిని 108 అంబులెన్స్ లో నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆ వ్యక్తి చికిత్స పొందుతూ ఈ శనివారం మృతి చెందినట్లు తెలిపారు. మృతుని వయస్సు సుమారు 55 నుంచి 60 సంవత్సరాలు ఉంటాయని, అతని కుడి చేతికి శివుని పచ్చబొట్టు , కడియం ఉందన్నారు. ఎవరికైనా మృతుని వివరాలు తెలిసినట్లయితే బోధన్ పోలీసువారికి సమాచారం 8712659778, 8712659870 నంబర్ లకు సమాచారం అందించాలని ఆయన సూచించారు.

# సాయుధ పోరాట స్ఫూర్తిని చాటాలి

**➡ సెప్టెంబరు 10 నుంచి 17 వరకు వారోత్సవాలు విజయవంతం చేయాలి**

**➡ భూమి.. భుక్తి.. వెట్టిచాకిరి విముక్తి కోసం సాగిన పోరాటాన్ని గుర్తుచేసుకోవాలి**

**➡ వేలాది మంది అమరుల త్యాగాలను నేటి తరానికి తెలియజేయాలి**



కుత్బుల్లాపూర్, సెప్టెంబరు 12 (విజన్ ఆంధ్ర): తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ పిలుపునిచ్చారు. వారోత్సవాల్లో భాగంగా మేడ్చల్––మల్కాజిగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో షాపూర్‌నగర్ భవన నిర్మాణ కార్మికుల అడ్డా నుంచి ఐడీపీఎల్ చౌరస్తా వరకు నిర్వహించిన మోటార్‌సైకిల్ ర్యాలీని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్ అధ్యక్షతన జరిగిన సభలో జాన్‌వెస్లీ, జిల్లా కార్యదర్శి పి.సత్యం మాట్లాడుతూ.. నైజాం పాలనలో భూస్వాముల దోపిడీ, అణచివేతకు వ్యతిరేకంగా వీరనారి చిట్యాల ఐలమ్మ కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో ధైర్యంగా పోరాడారని గుర్తుచేశారు. ఆ స్ఫూర్తితోనే తెలంగాణ వ్యాప్తంగా భూమి, భుక్తి, వెట్టిచాకిరి విముక్తి కోసం చారిత్రాత్మక సాయుధ రైతాంగ పోరాటం సాగిందన్నారు. పోరాటంలో సుమారు మూడు వేల గ్రామాల్లో గ్రామ రాజ్యాలు ఏర్పడి వెట్టిచాకిరి రద్దు చేశారని, నిరుపేదలకు సుమారు పది లక్షల ఎకరాల భూమిని పంపిణీ చేశారని తెలిపారు. నైజాం రజాకార్లు, దొరలు, భూస్వాముల అణచివేతను ఎదుర్కొంటూ వేలాది మంది అమరులయ్యారని పేర్కొన్నారు. వారి త్యాగాలను స్మరించుకోవడంతో పాటు పోరాట స్ఫూర్తిని నేటి తరానికి తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. సెప్టెంబరు 10 నుంచి 17 వరకు రాష్ట్రవ్యాప్తంగా సదస్సులు, మోటార్‌సైకిల్ యాత్రలు, బహిరంగ సభలు నిర్వహిస్తున్నామని, ప్రజలు, పార్టీ శ్రేణులు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని జాన్‌వెస్లీ కోరారు. కార్యక్రమంలో ఐలాపురం రాజశేఖర్, వెంకటరామయ్య, సంతోష్, నరేష్, లింగస్వామి, బిన్ సుదర్శన్, జి.వెంకన్న, టీపీఎస్ రమణ, అంజయ్య, బి.సత్యం, కరుణాకర్, జాకీర్, కే.శీను, స్వాతి, విజయ, జాన్‌బీ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# జంగంగల్లీలో భక్తిశ్రద్ధలతో శ్రావణమాస ఉద్దీపన కార్యక్రమం...

బోధన్, సెప్టెంబర్12 (విజన్ ఆంధ్ర) : బోధన్ పట్టణంలోని జంగంగల్లీలోని పురాణే మఠం ఆధ్వర్యంలో శ్రావణమాస ఉద్దీపన కార్యక్రమం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. పురాణే అజయ్ కుమార్ ఆధ్వర్యంలో సమాజ ప్రముఖులు సిద్ది లింగప్ప మహారాజ్, సంతోష్ మహారాజ్ సుంకిని సారధ్యంలో, అర్చకులు జంగం శివరాజప్పచే కార్యక్రమం ప్రారంభమైంది. కార్యక్రమానికి మహారాష్ట్రలోని తమ్లూర్‌కు చెందిన షట్‌స్థల బ్రహ్మ 108 శివానంద శివాచార్య మహారాజ్ విచ్చేశారు. ఈ సందర్భంగా పొదయ్య రాజేందర్, అంబెల్లి వీరప్ప దంపతులు స్వామివారికి పాదపూజ చేశారు. శ్రావణమాసం పురస్కరించుకుని పురాణే మఠం తరపున గత 18 ఏళ్ళుగా నిర్విరామంగా శిష్య బృందంలోని ప్రతి ఇంటా 30 రోజులపాటు రుద్రాభిషేకం, బిల్వపత్రార్చన, శివాష్టోత్తర శత నామావళి తదితర ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించడం చాలా అభినందనీయమని వీరశైవులకు తమ సంస్కృతి సాంప్రదాయాలను తర్వాత తరాలకు అందించిన వారుగా నిలుస్తున్నారని, నెల రోజులపాటు కొనసాగిన ఈ ఆధ్యాత్మిక కార్యక్రమాలకు ముగింపుగా భాద్రపద మాస శుద్ధ పాడ్యమి రోజున ఉద్దీపన కార్యక్రమాన్ని నిర్వహించి ఈ కార్యక్రమానికి తమని ఆహ్వానించడం చాలా అభినందనీయమన్నారు. దైవ నామస్మరణ మనిషిలో ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించడంతో పాటు మోక్షప్రాప్తికి మార్గం చూపుతుందని పేర్కొన్నారు. దానధర్మాలను జీవితంలో భాగంగా చేసుకోవాలని, ముఖ్యంగా ఆకలితో ఉన్నవారి కడుపు నింపే అన్నదానం అన్ని దానాల్లో అత్యంత విశిష్టమైనదని వివరించారు. అనంతరం భక్తులకు మహాప్రసాద వితరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో జంగం గల్లి కాలనీవాసులు, యువకులు, మహిళలు, వీరశైవ భక్తులు, ప్రముఖులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు.

# మట్టి వినాయకులను పూజిద్దాం.. పర్యావరణాన్ని కాపాడుదాం

**- ఎస్‌పీఆర్ గ్లోబల్ స్కూల్ సిబ్బందికి మట్టి వినాయకుల పంపిణీ**

**- పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించిన చైర్మన్ సొంటిరెడ్డి పున్నారెడ్డి**

కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 12 (విజన్ ఆంధ్ర) : పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని ఎస్‌పీఆర్ గ్లోబల్ స్కూల్ చైర్మన్ సొంటిరెడ్డి పున్నారెడ్డి పిలుపునిచ్చారు. వినాయక చవితి సందర్భంగా రసాయనాలు, ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారు చేసిన విగ్రహాలకు బదులుగా మట్టి వినాయకులను పూజించాలని సూచిస్తూ పాఠశాల సిబ్బందికి మట్టి వినాయకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సొంటిరెడ్డి పున్నారెడ్డి మాట్లాడుతూ..



మట్టి వినాయకుల వినియోగంతో పర్యావరణానికి మేలు చేకూరడంతో పాటు నీటి వనరులు కలుషితం కాకుండా కాపాడుకోవచ్చన్నారు. పర్యావరణ హితమైన మట్టి విగ్రహాలను ప్రోత్సహించడం ద్వారా ప్రకృతి పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించే ఉద్దేశంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## జంబి హనుమాన్ ఆలయ ఆవరణలో హరితహారం మొక్కలు నాటిన ఆలయ నిర్వాహకులు..



ఆర్మూర్ నిజామాబాద్ జిల్లా సెప్టెంబర్ 12 (విజన్ ఆంధ్ర) : ఆర్మూర్ పట్టణంలోని జంబి హనుమాన్ ఆలయ ఆవరణలో ఈరోజు ప్రజా ప్రభుత్వం ప్రవేశపెట్టిన. హరితహారంలో భాగంగా ఆర్మూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వినయ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు జంబి హనుమాన్ ఆలయ కార్య నిర్వహణ అధికారి ఈవో కులకర్ణి రఘునాథ్ గారి ఆధ్వర్యంలో హరితహారం లో భాగంగా. మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. పచ్చదనం పరిశుభ్రతే మన లక్ష్యంగా ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటి దానిని సంరక్షించు కోవాలని పిలుపునిచ్చారు. భావితరాలకు స్వచ్ఛమైన గాలిని అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ధర్మకర్తలు రేగుల సత్యనారాయణ. దొండి రమణ. నూతుల నారాయణ. జంగిడి భోజన. చిట్యాల నవీన్. తదితరులు పాల్గొన్నారు.

## సోమేశ్వర్ తండా దేవాలయానికి రూ.22 లక్షలు మంజూరు



కుబీర్, సెప్టెంబర్ 12: విజన్ ఆంధ్ర : కుబీర్ మండలంలోని సోమేశ్వర్ తండాలో శ్రీ జగదాంబ సేవాలాల్ దేవాలయ నిర్మాణానికి రూ.22 లక్షల నిధులు మంజూరయ్యాయి. దేవాలయ నిర్మాణ పనులకు టెండర్ ప్రక్రియ ప్రారంభం కాగా, టెండర్ ప్రతిని శనివారంతండావాసులకు అందజేశారు.దేవాలయ నిర్మాణానికి నిధులు మంజూరు చేయడంతో పాటు టెండర్ ప్రక్రియ చేపట్టినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, ముధోల్ మాజీ ఎమ్మెల్యే జి. విఠల్ రెడ్డికి సోమేశ్వర్ తండా గ్రామస్తులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. దేవాలయ నిర్మాణానికి నిధులు మంజూరు చేయడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తండా నాయక్ ఆడే నజం, ఆలయ అధ్యక్షుడు సురేష్ రాథోడ్, ఏఎంసీ డైరెక్టర్ అరుణ్, నరేందర్, జాదవ్ తుకారాం, దన్ను, రాథోడ్ శ్యామ్, జాదవ్ రామదాస్, జాదవ్ గజానన్, రాథోడ్ నరేందర్, ఆడే రోహిదాస్, రాథోడ్ జయరాం తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ నిర్వాహకుల పేర్లు నమోదు చేసుకోవాలి..

### నిజాంపల్లి సర్పంచ్ నాన్డే సునీత రవీందర్..



భూపాలపల్లి సెప్టెంబర్ 12, రేగొండ( విజన్ ఆంధ్ర ): గణేష్ నవరాత్రుల సందర్భంగా మండపాలు ఏర్పాటు చేయనున్న నిర్వాహకులు తమ పేర్లను గోరి కొత్తపల్లి పోలీస్ స్టేషన్లో నమోదు చేసుకోవాలని గోరుకొత్తపల్లి మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షురాలు నిజాంపల్లి సర్పంచ్ సునీత రవీందర్ సూచించారు. శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మండపాల ఏర్పాటుకు సంబంధించి న వివరాలను ముందుగా పోలీసులకు తెలియజేసి వారి అనుమతి మేరకు ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించేందుకు సహకరించాలని ఆమె కోరారు.

# స్పీకర్ గడ్డం ప్రసాద్‌పై అనుచిత వ్యాఖ్యలు..

## తాత మధు దిష్టిబొమ్మ దగ్ధం

హత్నూర సెప్టెంబర్ 12 విజన్ ఆంధ్ర (హత్నూర) : తెలంగాణ అసెంబ్లీ స్పీకర్, వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్‌పై తాత మధు అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ కాంగ్రెస్ నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ వ్యాఖ్యలను నిరసిస్తూ శుక్రవారం దౌల్తాబాద్ చౌరస్తాలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు.

ఈ సందర్భంగా తాత మధు దిష్టిబొమ్మను దగ్ధం చేసి నిరసన తెలిపారు. కాంగ్రెస్ జెండాలు చేతబట్టి నినాదాలు చేస్తూ తమ నిరసనను వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఉన్నత పదవిలో కొనసాగుతున్న అసెంబ్లీ స్పీకర్‌పై ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సరికాదని నాయకులు మండిపడ్డారు.

స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకుని క్షమాపణలు చెప్పాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. తెలంగాణలో రాజకీయంగా భిన్నాభిప్రాయాలు ఉ ండొచ్చుగానీ, వ్యక్తిగతంగా కించపరిచే వ్యాఖ్యలు చేయడం మాత్రం తగదని వారు పేర్కొన్నారు.



ఆందోళన నేపథ్యంలో దౌల్తాబాద్ చౌరస్తాలో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బండి రమేష్ చొరవతో లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా సెప్టెంబర్ 12 (విజన్ ఆంధ్ర బ్యూరో): అనారోగ్యంతో బాధపడుతూ వైద్య ఖర్చులు భరించలేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పలువురు లబ్ధిదారులు కూకట్‌పల్లి హేమదుర్గ భవన్‌లోని బండి రమేష్ కార్యాలయాన్ని సంప్రదించి, సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సహాయం అందించాలని కోరారు. లబ్ధిదారుల విజ్ఞప్తిని ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి, సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సహాయం అందేలా బండి రమేష్ చొరవ తీసుకున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో, బండి రమేష్ కృషి ఫలితంగా మొత్తం రూ.3,32,500/- విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు మంజూరయ్యాయి. శనివారం శ్రీ హేమదుర్గ భవన్‌లోని కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బండి రమేష్ లబ్ధిదారులకు చెక్కులను స్వయంగా అందజేశారు.

చెక్కులు అందుకున్న లబ్ధిదారుల వివరాలు:

పొట్టేటి గౌతమి, కేర్ ఆఫ్ పొట్టేటి రవీందర్, రూ.60,000/-, గౌసియా బేగం, డాటర్ ఆఫ్ మొహమ్మద్ దస్తగిరి రూ.50,000/-, తమ్మిరి కృష్ణవేణి, కేర్ ఆఫ్ రామాచారి రూ.60,000/-, దేవుళ్ల నీలం రాజు, సన్నాఫ్ దేవుళ్ల ప్రకాష్ రూ.60,000/-, కడిపప్పుల్



ఫ్రాన్సిస్, సన్నాఫ్ వెంకట రత్నం రూ.42,500/-, మండల చంద్రకళ, కేర్ ఆఫ్ రామిరెడ్డి రూ.60,000/-,

ఈ సందర్భంగా లబ్ధిదారులు ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి కి, తమ సమస్యను పరిష్కరించేందుకు చొరవ చూపిన బండి రమేష్ కి కృతజ్ఞతలు తెలిపారు. కష్టకాలంలో తమకు అండగా నిలిచినందుకు ధన్యవాదాలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, నాగార్జున, శివ చౌదరి, నలినీకాంత్, వరుణ్, జహంగీర్, సజ్జన్, సంధ్య, జోజమ్మ, కల్పన, రజిని, మారుతి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్పీలకు ప్రత్యేక హాల్ కేటాయించాలి

### వయోవృద్ధ మహిళా సభ్యులకు ఇబ్బందులు లేకుండా చూడాలి

బెల్లంపల్లి సెప్టెంబర్ 12 విజన్ ఆంధ్ర :బెల్లంపల్లి మున్సిపల్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న రిసోర్స్ పర్సన్లకు సమావేశాలు, కార్యాలయ పనుల కోసం ప్రత్యేక హాల్ కేటాయించాలని ఆర్పీలు కోరారు. ఈ మేరకు మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. రాంనగర్‌లో అసంపూర్తిగా ఉన్న స్వశక్తి భవన నిర్మాణాన్ని త్వరగా పూర్తిచేయాలని విజ్ఞప్తి చేశారు.

స్వశక్తి భవనం పూర్తయ్యే వరకు మున్సిపల్ కార్యాలయంలోని కింది అంతస్తులో ఉన్న హాల్‌ను తాత్కాలికంగా కేటాయించాలని కోరారు. తమలో పలువురు మహిళలు, వయోవృద్ధులు ఉన్నందున పై అంతస్తులకు వెళ్లడం ఇబ్బందిగా ఉందని తెలిపారు. సమావేశాలు నిర్వహించుకోవడంతో పాటు విధులకు సంబంధించిన పనులు చేసుకునేందుకు సరైన స్థలం లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని పేర్కొన్నారు. అధికారులు స్పందించి తమకు అనుకూలమైన హాల్‌ను కేటాయించాలని, స్వశక్తి భవన నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలని ఆర్పీలు కోరారు. వినతిపత్రం ప్రతులను అదనపు కలెక్టర్, మున్సిపల్ చైర్పర్సన్‌కు అందజేశారు.

# కార్మికుని కుటుంబానికి ప్రిన్స్ యజమాన్యం భరోసా

సదాశివపేట: విజన్ ఆంధ్ర : ప్రిన్స్ కంపెనీలో పనిచేస్తున్న కార్మికునికి యాక్సిడెంట్లో మరణించడం జరిగింది. కంపెనీ మేనేజ్మెంట్ హెచ్ఆర్ హెడ్ రాజశేఖర్, ప్లాంట్ హెడ్ శశిమోల్ మోహన్ ముందుకు వచ్చి 11 లక్షల రూపాయల చెక్కును శనివారం నాడు కుటుంబ సభ్యులకు ఇవ్వడం జరిగింది.

నిజాంపూర్ గ్రామానికి చెందిన రోల్లకాడి రవి ప్రిన్స్ కంపెనీలో విధులు నిర్వహించుకొని వస్తుండగా ఆగస్టు 19వ తేదీ నాడు చందాపూర్ చౌరస్తా వద్ద మిషన్ భగీరథ ఎయిర్ పైప్ కు బైకు స్కిడ్ అయ్యి ఎయిర్ పైపుకు తగిలి అక్కడికక్కడే మరణించడం జరిగింది.

ప్రిన్స్ కంపెనీ మేనేజ్మెంట్తో గ్రామస్తులు చర్చలు జరిపి మీ కంపెనీలో పని చేస్తున్న రోళ్ళకాడి రవి కుటుంబానికి వాళ్ళ భార్య లక్ష్మి కి 11 లక్షల రూపాయలు ఇప్పియ్యడం జరిగింది.

ఈ కార్యక్రమంలో బిఎంఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కుమ్మరి నర్సింలు,



గ్రామ సర్పంచ్ తులసి సత్యనారాయణ, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, శ్యామల, గోపాల్, బిజెపి నాయకులు సారా కృష్ణ, ధనుంజయ్, శ్రీనివాస్, సురేష్, శంకర్, అనంతకృష్ణ, కుటుంబ సభ్యులు నిజాంపూర్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## గోవిందరావు పటేల్, రవికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే నారాయణరావు పటేల్

బైంసా : సెప్టెంబర్ 12 : విజన్ ఆంధ్ర : బైంసాలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం వడ్గాం గ్రామ సర్పంచ్ గోవిందరావు పటేల్, చోండి గ్రామ ఉప సర్పంచ్ రవి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముధోల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే బి. నారాయణరావు పటేల్ వారిని ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా నారాయణరావు పటేల్ మాట్లాడుతూ గోవిందరావు పటేల్, రవిలు ప్రజలకు మరింత సేవలందిస్తూ రాజకీయంగా ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ప్రజా సేవలో మరింత ముందుకు సాగుతూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో జన్మదిన వేడుకలు ఉత్సాహంగానిర్వహించారు. ఈ కార్యక్రమంలో శంకర్ చంద్ర, పురంశెట్టి రవి, చంద్రకాంత్‌తో పాటు ముధోల్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రావుల గంగారెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## లైఫ్ సర్టిఫికెట్ రెన్యువల్ తప్పనిసరి

మందమర్రి, సెప్టెంబర్ 12 (విజన్ ఆంధ్ర) : సింగరేణి విశ్రాంత ఉద్యోగులకు సంస్థ అందిస్తున్న సిపిఆర్ఎంఎస్ – ఎన్ఈ (కాంట్రిబ్యూటరీ పోస్ట్ రిటైర్మెంట్ మెడికల్ స్కీమ్) ద్వారా వైద్య సేవలు నిరంతరాయంగా పొందేందుకు లైఫ్ సర్టిఫికెట్ రెన్యువల్ తప్పనిసరిగా చేసుకోవాలని మందమర్రి ఏరియా డీజీఎం పర్సనల్ సీహెచ్. అశోక్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గత నవంబర్ నెలలో ఆన్లైన్ ద్వారా లైఫ్ సర్టిఫికెట్ సమర్పించకపోవడంతో ఏరియాకు చెందిన 1057 మంది విశ్రాంత ఉద్యోగులు వైద్య సేవలు పొందలేకపోతున్నారని తెలిపారు. లైఫ్ సర్టిఫికెట్ రెన్యువల్ చేసుకొని సంస్థ అందించే స్కీమ్ సహాయంతో వైద్య సేవలు పొందాలని అయన సూచించారు.

## రాజీమార్గమే రాజ మార్గం

లక్సెట్టిపేట సెప్టెంబర్, 12 (విజన్ ఆంధ్ర) రాజీమార్గమే రాజ మార్గమని ఇంచార్జి జూనియర్ సివిల్ జడ్జి కృష్ణ తేజ అన్నారు. శనివారం స్థానిక కోర్టు ఆవరణలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోక్ అదాలత్‌ల ద్వారానే సత్వర న్యాయం లభిస్తుందని అన్నారు . కేసులను రాజీ చేసుకోవడం ద్వారా ఇరువర్గాల వారు విలువైన సమయంతో పాటు డబ్బులను కూడా ఆదా చేసుకోవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా కక్షిదారు లు రాజీపడదగ్గ క్రిమినల్, సివిల్, కేసులను రాజీమార్గం ద్వారా పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గోవిందా రావు , వైస్ ప్రెసిడెంట్ జి పద్మ లీగల్ ఎడ్ నగురు రవీందర్, సీనియర్ న్యాయవాదులు రాజేశ్వర్ రావు, భూమా రెడ్డి , అక్కల శ్రీధర్, కారకూరి సురేందర్, గడి కొప్పుల కిరణ్ కుమార్ , కొమిరెడ్డి సత్తన్న, నలినీ కాంత్, జూనియర్ న్యాయవాదులు వినీత, మౌనిక, పోలీస్ సిబ్బంది, కోర్టు సిబ్బంది కక్షిదారులు తదితరులు పాల్గొన్నారు.



# పర్యావరణహిత మట్టి గణపతి విగ్రహాల ఉచిత పంపిణీ

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా సెప్టెంబర్ 12 (విజన్ ఆంధ్ర బ్యూరో): వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని పర్యావరణ పరిరక్షణలో భాగంగా తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి, ప్రాంతీయ కార్యాలయం మేడ్చల్ ఆధ్వర్యంలో మేడ్చల్--మల్కాజ్‌గిరి జిల్లాలోని పలు ప్రాంతాల్లో ప్రజలకు పర్యావరణహిత మట్టి గణపతి విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ ఉచిత పంపిణీ కార్యక్రమం క్రింది ప్రాంతాల్లో నిర్వహించబడింది : జీడిమెట్ల ఇండస్ట్రీస్ అసోసియేషన్ భవనం, బీబీఆర్ ఆసుపత్రి సమీపంలో బాలానగర్, కూకట్‌పల్లి మెట్రో స్టేషన్ సమీపంలో, బోధి సత్వ స్కూల్, సుభాష్ నగర్కుత్బుల్లాపూర్, కొంపల్లి, ఆనంద్‌బాగ్,రాంపల్లి,నాగారం, తదితర ప్రాంతాలలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రజలకు మట్టి గణపతి విగ్రహాల వినియోగం వల్ల కలిగే పర్యావరణ ప్రయోజనాలను అధికారులు వివరించారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలు , కృత్రిమ రంగుల వినియోగం వల్ల నీటి వనరులు కలుషితమయ్యే అవకాశం ఉన్నందున, వాటికి బదులుగా సహజ మట్టితో తయారు చేసిన పర్యావరణహిత గణపతి విగ్రహాలను వినియోగించాలని సూచించారు.



మట్టి గణపతి విగ్రహాలు నీటిలో సులభంగా కరిగిపోవడంతో పాటు పర్యావరణానికి అనుకూలంగా ఉంటాయని, ప్రజలు పర్యావరణహిత పద్ధతుల్లో వినాయక చవితి పండుగను నిర్వహించాలని అధికారులు ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాన్ని బి. రాజేందర్, ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్, తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి, ప్రాంతీయ కార్యాలయం-మేడ్చల్, వారి ఆధ్వర్యంలో కార్యాలయ సిబ్బందితో కలిసి నిర్వహించారు.

# జిల్లా ప్రైవేట్ స్కూల్ ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారానికి సంధ్య బాబు ఎంపిక

**- ఎమ్మెల్యే చేతుల మీదుగా ఉత్తమ పురస్కారం**

ఎర్రవల్లి సెప్టెంబర్ 12 (విజన్ ఆంధ్ర) : జోగులాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లి మండల కేంద్రంలోని ఎర్రవల్లి శ్రీ సరస్వతి ఇంటర్నేషనల్ సీబీఎస్ఈ స్కూల్ వ్యాయామ ఉపాధ్యాయుడు సంధ్య బాబుకు అరుదైన గౌరవం దక్కింది. ట్రస్మా ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం నిర్వహించే జిల్లా ప్రైవేట్ స్కూల్ ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారానికి ఆయన ఎంపికయ్యారు.

విద్యార్థుల్లో క్రీడా ప్రతిభను వెలికితీయడంతో పాటు క్రమశిక్షణ, సమయపాలన, మంచి నడవడిక, ఆరోగ్యకరమైన జీవన విధానంపై అవగాహన కల్పిస్తూ చేస్తున్న సేవలకు గుర్తింపుగా ఈ పురస్కారం లభించింది. ఈ పురస్కారాన్ని గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి చేతులమీదుగా అందుకున్నారు.

ఈ సందర్భంగా సంధ్య బాబు మాట్లాడుతూ, తనను ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తూ వెన్నుదన్నుగా నిలిచిన పాఠశాల చైర్మన్ వీర గోవర్ధన్ రెడ్డి కి, డైరెక్టర్ వీర శ్రీనివాస్ రెడ్డి కి, కరస్పాండెంట్ మధులిక రెడ్డి కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ అవార్డు గద్వాల నియోజకవర్గం శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి చేతుల మీదుగా



అందుకోవడం తనకు ఎంతో గర్వంగా, అదృష్టంగా ఉందని, పురస్కారం తనలో మరింత బాధ్యతతో పాటు కష్టపడి పనిచేసే శక్తిని నింపిందన్నారు. భవిష్యత్తులో విద్యార్థుల క్రీడా ప్రతిభ, వ్యక్తిత్వ వికాసం కోసం మరింత అంకితభావంతో పనిచేస్తానని తెలిపారు.

తనను ఈ పురస్కారానికి ఎంపిక చేసిన ట్రస్మా పెద్దలకు, పాఠశాల యాజమాన్యానికి, తోటి ఉపాధ్యాయులకు, విద్యార్థులకు సంధ్య బాబు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## వచ్చే నెల 7న దళిత జర్నలిస్టుల పోరం రాష్ట్ర మహాసభను విజయవంతం చెయండి

**- దళిత జర్నలిస్టుల పోరం వ్యవస్థాపకులు కాశపోగు జాన్**

**- కొత్తకోట ఎస్సై విక్రమ్ చేతుల మీదుగా వాల్ పోస్టర్ విడుదల**

కొత్తకోట సెప్టెంబర్ 12 (విజన్ ఆంధ్ర) : కొత్తకోట: వచ్చే నెల 07 వ తేదీన సంగారెడ్డి జిల్లా కేంద్రంలో దళిత జర్నలిస్టుల పోరం 11 వ రాష్ట్ర మహాసభను విజయవంతం చెయాలనీ దళిత జర్నలిస్టుల పోరం వ్యవస్థాపకులు కాశపోగు జాన్ పిలుపునిచ్చారు. శనివారం వనపర్తి జిల్లా కొత్తకోట పోలీస్ స్టేషన్లో ఎస్సై విక్రమ్, సెకండ్ ఎస్సై భాస్కర్ నాయుడు చేతుల మీదుగా వాల్ పోస్టర్ ను విడుదల చేశారు. ఈ సందర్భంగా వ్యవస్థాపకులు కాశపోగు జాన్ మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో దళిత జర్నలిస్టులకు ప్రభుత్వం నుండి రావాల్సిన న్యాయమైన డిమాండ్స్ గురించి మేము పోరాడుతున్నామని తెలిపారు. అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయాలి, దళిత జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలతో పాటు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. అర్హులైన జర్నలిస్టులకు హెల్త్ కార్డులు మంజూరు చేసి తక్షణమే అమల్లోకి తీసుకురావాలని కోరారు. దళిత జర్నలిస్టులకు అభయ హస్తం పథకం కింద సబ్సిడీ రుణాలు



మంజూరు చెయాలనీ డిమాండ్ చేశారు. అక్రిడెషన్ కమిటీలో దళిత జర్నలిస్టులకు అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. వచ్చే నెలలలో జరిగే మహాసభకు దళిత జర్నలిస్టుల సోదరులు పెద్ద ఎత్తుల హాజరు కావాలని పిలుపునిచ్చారు. ముందుగా ఎస్సై విక్రమ్ కు శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ కార్యదర్శి ధనుష్, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్, దళిత జర్నలిస్టుల పోరం లీగల్ అడ్వైజర్ మునగాల కృష్ణ, మాజీ కో ఆప్షన్ సభ్యులు మిషేక్, కాంగ్రెస్ పట్టణ మాజీ అధ్యక్షులు మేస్త్రి శ్రీను, సీనియర్ జర్నలిస్ట్ ఈశ్వర్, దిశ రమేష్, బాలరాజు, లక్ష్మణ్, దాసు తదితరులు ఉన్నారు.

# రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రులకు పాలభిషేకం చేసిన చైర్మన్ గోని లహరి రఘు




ఆర్మూర్ నిజామాబాద్ జిల్లా సెప్టెంబర్ 12 (విజన్ ఆంధ్ర) : ఆర్మూర్ మున్సిపల్ నూతన భవన నిర్మాణానికి 7.5 కోట్ల నిధులు మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క ప్రభుత్వ సలహాదారు పొద్దుటూరి సుదర్శన్ రెడ్డి పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ నియోజకవర్గ ఇన్చార్జి పొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి గార్లకు ఆర్మూర్ మున్సిపల్ చైర్పర్సన్ గోనెల హరి రఘు. ఆధ్వర్యంలో పాలభిషేకం. చేశారు. పురాతన భవనంలో 50 సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్నారని దాని స్థానంలో నూతన భవనం రావడం చాలా సంతోష దయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మరిపెడ అయ్యప్ప స్వామి దేవాలయంలో పంచామృత అభిషేకం

మరిపెడ, విజన్ ఆంధ్ర: మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని స్థానిక అయ్యప్ప స్వామి దేవాలయంలో శ్రీ అయ్యప్ప స్వామి వారి జన్మ నక్షత్రం ఉత్తర నక్షత్రం సందర్భంగా మూల విరాట్‌కు అర్చకులు బుక్కమఠం నవీన్ కుమార్ ఆధ్వర్యంలో పంచామృత అభిషేకం అత్యంత వైభవంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ శాశ్వత చైర్మన్ గోలి జోషిత్ మణికంఠ,ధర్మకర్తలు గోలి శ్రీనివాస్,పద్మ, భక్తులు కొంపల్లి వేణు గోపాల్ రెడ్డి, వెన్నె నాగేశ్వరరావు, బోనగిరి సత్యనారాయణ, బొల్లం శ్రీనివాస్, కంది బండ రామారావు, మూడ్ శ్రీ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మట్టి గణపతులను పూజిద్దాం... పర్యావరణాన్ని రక్షిద్దాం

## టీఎన్జీవో ఆధ్వర్యంలో... మట్టి గణపతుల ఉచిత పంపిణీ

నిజామాబాద్ సెప్టెంబర్12:( విజన్ ఆంధ్ర) : టిఎన్జీవో ఆధ్వర్యంలో... ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా చైర్మన్, టిఎన్జీవో జిల్లా అధ్యక్షులు శ్రీ నాశెట్టి సుమన్ కుమార్ గారి అధ్యక్షతన... ప్రతి సంవత్సరం మాదిరిగా, ఈ సంవత్సరం కూడా టిఎన్జీవో జిల్లా కార్యాలయం నందు గణపతి ప్రతిమలను ఉచితంగా పంపిణీ చేసి, ఉద్యోగులందరికీ మరియు జిల్లా ప్రజలకు వినాయక చవితి పర్వదిన శుభాకాంక్షలు తెలిపి ప్రజలందరూ మట్టి గణపతిని పూజించి, పర్యావరణాన్ని రక్షించాలని కోరారు మరియు గణపతి నవరాత్రులలో భాగంగా ప్రతిరోజు సా. 5.30 గం.లకు టీఎన్జీవో గణేష్ మండలి నందు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నందున ...ఉద్యోగులు, జిల్లా ప్రజలు అధిక సంఖ్యలో హాజరై గణనాథుని కృపకు పాత్రులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు ...టిఎన్జీవో రాష్ట్ర కార్యదర్శి పోల శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు సంజీవయ్య, జాఫర్ హుస్సేన్, టీఎన్జీవో అర్బన్ యూనిట్ అధ్యక్షులు జాకీర్ హుస్సేన్, సృజన్ కుమార్ తదితరులు హాజరై పంపిణీ చేశారు



# డీజే లకు పర్మిషన్ లేదు కమిటీ సభ్యులు తప్పనిసరిగా పర్మిషన్ తీసుకోవాలి- సీఐ సైదా నాయక్

చిన్న శంకరం పేట మండల (విజన్ ఆంధ్ర )12: సెప్టెంబర్ : కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్లో ఈరోజు పీస్ కమిటీ సమావేశం ఎస్సై శివానందం ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిఐ సైదా నాయక్ స్థానిక తాసిల్దార్ మాలతి హాజరై కార్యక్రమాన్ని ఉద్దేశించి సీఐ సైదా నాయక్ ముందుగా మండల ప్రజలందరికీ వినాయక చవితి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం వారు మాట్లాడుతూ డీజే లకు పర్మిషన్ లేదు మండపాల కమిటీ సభ్యులు తప్పనిసరిగా పర్మిషన్ తీసుకోవాలి కాలుష్యాన్ని నివారించాలి మట్టి విగ్రహాలను పెట్టాలి వినాయక చవితి పండగ విషయంలో ఎంత జాగ్రత్త తీసుకుంటారో అంత జాగ్రత్త తీసుకోవాలి తాసిల్దార్ మాలతి మాట్లాడుతూ గణపతి నవరాత్రుల కార్యక్రమంలో భక్తిశ్రద్ధలతో వినాయకుని నిమజ్జనం చేయాలి . 9.11 రోజుల నవరాత్రుల కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పూర్తి బాధ్యత వహించాలి మండప కమిటీ సభ్యులు ఇతరులకు ఇబ్బంది కలిగిస్తే తప్పనిసరిగా చర్యలు తప్పవు భక్తిని భక్తితో జరుపుకోవాలని ఇతరులకు ఇబ్బంది కలిగించకూడదు యువత




చెడు దారి పడకుండా ఇలాంటి సందర్భంలోనే సోషల్ వర్క్ చేయాలి మంచి గుర్తింపు తెచ్చుకోవాలి ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కంచర్ల చంద్రశేఖర్ చందంపేట సర్పంచ్ ప్రవీణ్ కుమార్ కామారం సర్పంచ్ మోహన్ నాయక్ సంగేపల్లి సర్పంచ్ గంగాధర్ మరియు ఆయా గ్రామాల యువజన సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు

# మట్టితో గణనాథుడు.. పర్యావరణానికి మేలు!

## ఐదు వేల పర్యావరణహిత విగ్రహాల పంపిణీ

కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 12 (విజన్ ఆంధ్ర): వినాయక చవితి సందర్భంగా పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు యునైటెడ్ హెల్పింగ్ హ్యాండ్స్ 369 ఆధ్వర్యంలో ఐదు వేల పర్యావరణహిత మట్టి గణేశ విగ్రహాలను పంపిణీ చేశారు. సంస్థ వ్యవస్థాపకుడు ఎస్.ఎల్. రాజేష్, డైరెక్టర్ సునీత ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో చిన్నారులు, పాఠశాలల విద్యార్థులు, స్థానిక ప్రజలకు మట్టి విగ్రహాలను అందజేశారు.

కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అల్వాల్ జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్ భోగేశ్వరరావు, మహేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలకు బదులుగా సహజసిద్ధమైన మట్టి విగ్రహాలను వినియోగించాలని ప్రజలకు సూచించారు. భక్తితో వినాయక చవితిని నిర్వహిస్తూనే పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు.



చిన్నారుల్లో పర్యావరణ పరిరక్షణ పట్ల బాధ్యతను పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని అన్నారు. 'గ్రీన్ గణేష్--పర్యావరణహిత వినాయక చవితి' సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. పర్యావరణహిత మట్టి విగ్రహాల పంపిణీ చేపట్టిన యునైటెడ్ హెల్పింగ్ హ్యాండ్స్ 369 నిర్వాహకులు, సభ్యులను అభినందించారు.

# శ్రీ చక్రేశ్వర శివ మందిరంలో శ్రావణమాస ఉపవాసాల సమాప్తి పూజలు...

బోధన్, సెప్టెంబర్ 12 (విజన్ ఆంధ్ర) : శ్రావణమాసపు పూజలు, అభిషేకాలు, ఉపవాసాల సమాప్తి సందర్భంగా బోధన్ పట్టణంలోని చారిత్రాత్మక శ్రీ చక్రేశ్వరా శివ మందిరంలో శనివారం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. ఆలయ ప్రధాన అర్చకులు గణేష్ శర్మ, అర్చకులు మహేష్ పాఠక్, శివకుమార్ ల వేద మంత్రోచ్చారణలు నడుమ స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, బిల్వార్చనలు, రుద్రాభిషేకాలు, మంగళహారతులు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. శ్రావణ మాసం పూజాదికాలు, అభిషేకాలు, బిల్వార్చనలు పూర్తి కావడముతో సమాప్తి పురస్కరించుకుని బోధన్ పట్టణ,పరిసర గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి తరలివచ్చారు. శ్రావణ మాసం సందర్భంగా ఆలయంలో ప్రతిరోజూ అభిషేకాలు నిర్వహించిన భక్తుల బృందం, ఆలయ కమిటీ ఆధ్వర్యములో ఆలయానికి విచ్చేసిన భక్తులకు పెద్ద ఎత్తున అన్నప్రసాద



వితరణ కార్యక్రమం చేపట్టారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఈఓ ఎన్. రాములు, ఆలయాభివృద్ధి కమిటీ సభ్యులు లక్ష్మణ్ రావు పటేల్, ఆరుగొండ శంకర్, సున్నం గంగాధర్, జక్కం వీరప్ప, ఈరపురం మౌనిక పోశెట్టి, సిబ్బంది సుధాకర్, చంద్రకళ, పుష్ప ఏర్పాట్లను పర్యవేక్షించారు.

# తెలంగాణ అసెంబ్లీ ముట్టడి

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా సెప్టెంబర్ 12 (విజన్ ఆంధ్ర బ్యూరో)

ఏ బి వి పి రాష్ట్ర శాఖ పిలుపు మేరకు అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంలో కూకట్‌పల్లి విభాగ్ కన్వీనర్ నగేష్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులకు ప్రభుత్వం చెల్లించాల్సిన సుమారు ?11,000 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌ల బకాయిలను విడుదల చేయకుండా విద్యార్థుల భవిష్యత్తుతో ప్రభుత్వం చెలగాటం ఆడుతోంది. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించకపోవడంతో లక్షలాది మంది విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విద్యార్థులు అడుగుతున్నది వసతిగృహాల్లో బాసుమతి భోజనం కాదు, నాణ్యమైన భోజనం ఏసి, భవనాలు కాదు పక్క భవనాలు మంత్రులకు, ఎమ్మెల్యేలకు జీతాలు, ఇతర సౌకర్యాలు అందించడానికి ప్రభుత్వం వద్ద నిధులు ఉన్నాయి కానీ విద్యార్థుల చదువుల కోసం, వారి భవిష్యత్తు కోసం నిధులు లేకపోయే, విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడడం




ఆపాలి. పెండింగ్‌లో ఉన్న 11,000 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి. విద్యార్థులకు నాణ్యమైన భోజనం, మెరుగైన విద్యా వసతులు కల్పించాలి.

## శాంతియుత వాతావరణంలో గణేష్ ఉత్సవాలు నిర్వహించాలి

**- నిర్మల్ రూరల్ సీఐ యం. కృష్ణ**

?సారంగాపూర్, సెప్టెంబర్ 12 (విజన్ ఆంధ్ర ): వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత, శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని నిర్మల్ రూరల్ సీఐ యం. కృష్ణ సూచించారు. శనివారం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఎస్సై శ్రీకాంత్ ఆధ్వర్యంలో గణేష్ మండపాల నిర్వాహకులతో ప్రత్యేక సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సీఐ యం. కృష్ణ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ?మండపాల నిర్వాహకులు పోలీస్ మరియు విద్యుత్ శాఖ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సీఐ సూచించారు. మండపాల వద్ద ఎటువంటి అసౌకర్యం కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఉత్సవాల నిర్వహణలో అధికారులకు పూర్తి సహకారం అందించాలని కోరారు. ?ఈ సమావేశంలో తహసీల్దార్ విజయ్‌కాంత్ రావ్, ఎస్ఐ శ్రీకాంత్, ఏఎస్ఐ వసంత్, పోలీస్ సిబ్బంది, పెద్దలు, యువత, విద్యుత్ శాఖ అధికారులు, మండలంలో పలు గ్రామాల సర్పంచ్ లు, ఉపసర్పంచ్ లు, మండల పరిధిలోని వివిధ గణేష్ మండపాల నిర్వాహకులు పాల్గొన్నారు.

## ఇంద్రమ్మ ఇళ్లను వేగవంతం చేయాలి

**- కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ముత్తిగళ్ళ రామచంద్రం**



చిన్న శంకరంపేట (విజన్ ఆంధ్ర )12: సెప్టెంబర్ మండలం కొరివిపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లను స్థానిక ఎమ్మెల్యే ఆదేశాల మేరకు ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు రామచంద్రం పరిశీలించడం జరిగింది ఇందిరమ్మ ఇండ్లు వేగవంతం పెంచాలని కాంట్రాక్టర్ తో చర్చించి స్థానిక ఎమ్మెల్యే గారి స్వగ్రామమైన కోరిపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్ తో చర్చించడం జరిగిందని ముత్యాల రామచంద్రం ఓ ప్రకటనలో తెలిపారు ఆయనతో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉదయ్ కుమార్ రాములు లక్ష్మగలరాములు తదితరులు ఉన్నారు

## పద్మశాలి పురస్కారం అందుకున్న కౌన్సిలర్ పులిపాటి వెంకటేష్

గద్వాల, సెప్టెంబర్ 12( విజన్ ఆంధ్ర) : హైదరాబాద్ నారాయణగూడలోని పద్మశాలి భవన్‌లో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో జోగులాంబ గద్వాల జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు కౌన్సిలర్ పులిపాటి వెంకటేష్ కు ప్రతిష్ఠాత్మక పద్మశాలి పురస్కారం లభించింది.పద్మశాలి ప్రజాప్రతినిధుల సేవలను గుర్తిస్తూ నిర్వహించిన ఈ కార్యక్రమంలో అఖిలభారత పద్మశాలి అధ్యక్షులు కందగట్ల స్వామి,పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ గూడూరు శ్రీనివాసులు,గుండు సుధారాణి, ఎమ్మెల్సీ ఎల్.రమణ,తెలంగాణ ప్రాంతీయ పద్మశాలి అధ్యక్షులు కామర్తి మురళి తదితరుల చేతుల మీదుగా పులిపాటి వెంకటేష్ పురస్కారాన్ని అందుకున్నారు.ఈ సందర్భంగా పద్మశాలి సమాజ అభివృద్ధి, ప్రజా సేవలో తన వంతు కృషి కొనసాగిస్తానని పులిపాటి వెంకటేష్ తెలిపారు.ఆయనకు పలువురు పద్మశాలి సంఘం నాయకులు,ప్రజాప్రతినిధులు,అభిమానులు అభినందనలు తెలిపారు.



# అక్రమాలపై ప్రశ్నించే గొంతుకగా టీఆర్‌పీ.

**- ఉమామహేశ్వరుడి సాక్షిగా తీన్మార్ మల్లన్న పాదయాత్రకు మద్దతు.**

**- దేవుడి సొమ్ముతో అక్రమాలకు పాల్పడితే సహించేది లేదు.**

**- బీసం ఆంజనేయులు**

అచ్చంపేట సెప్టెంబర్ 12 (విజన్ ఆంధ్ర) రాష్ట్రంలో జరుగుతున్న అక్రమాలు, అవినీతి, ప్రజా సమస్యలపై ప్రశ్నించే గొంతుకగా తీన్మార్ మల్లన్న ముందుకు సాగుతున్నారని తెలంగాణ రాజ్యాధికార పార్టీ నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షుడు బీసం ఆంజనేయులు అన్నారు. ఆయన ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట అంబేద్కర్ చౌరస్తా (లింగాల) నుంచి ఉమామహేశ్వరం దేవస్థానం వరకు సుమారు 12 కిలోమీటర్ల పాదయాత్ర నిర్వహించారు.ఉమామహేశ్వర క్షేత్రానికి చేరుకున్న అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి, తీన్మార్ మల్లన్న చేపట్టనున్న 14 వేల కిలోమీటర్ల పాదయాత్ర విజయవంతం కావాలని స్వామివారిని కోరారు. హైదరాబాద్ నడిబొడ్డున ఉన్న గోల్కొండ కోట నుంచి సెప్టెంబరు 17న ప్రారంభించనున్న ఈ పాదయాత్రకు తమ పార్టీ తరఫున సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు.

ఈ సందర్భంగా ఉమామహేశ్వరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీసం ఆంజనేయులు మాట్లాడుతూ తీన్మార్ మల్లన్న మాదిరిగానే తెలంగాణ రాజ్యాధికార పార్టీ సైనికులుగా ప్రజా సమస్యలపై నిరంతరం ప్రశ్నిస్తామని అన్నారు. ఉమామహేశ్వర దేవస్థానంలో బస్సుల నిర్వహణ, దాతల విరాళాలు, అన్నదాన సత్రాలకు అందుతున్న విరాళాల విషయంలో అక్రమాలుజరుగుతున్నాయనే ఆరోపణలకు సంబంధించిన ఆధారాలను మీడియా ముందు ప్రదర్శించినట్లు తెలిపారు. ఈ అంశాలపై సమాచార హక్కు చట్టం కింద దేవస్థానం ఎండోమెంట్ అధికారికి దరఖాస్తు చేసి వివరాలు కోరినా ఇప్పటివరకు సమాచారం అందలేదని ఆరోపించారు. దేవుడి సొమ్ము భక్తుల ప్రయోజనాలకే వినియోగించాలని, అభివృద్ధి పేరుతో అక్రమాలకు పాల్పడితే సహించేది లేదని హెచ్చరించారు. దేవస్థానానికి సంబంధించిన వ్యవహారాల్లో పారదర్శకత తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షుడు మదన్‌మోహన్‌చారి, మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షుడు జెపాల్, వనపర్తి జిల్లా అధ్యక్షుడు విజయ్ యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి నరేష్ యాదవ్, ఎస్సీ మోర్చా నాయకుడు బికులాల్, ప్రచార కార్యదర్శి పూలే నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు నాగరాజు, లక్ష్మణ్, అచ్చంపేట నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు శైలజ, రాష్ట్ర నాయకుడు కోరుట్ల సతీష్, సోషల్ మీడియా ప్రతినిధి గుండోజి స్వామితో పాటు జిల్లాలోని వివిధ మండలాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.


# మోర్తాడ్ లో వెయ్యి రోజుల పాలన విజయోత్సవ భారీ సభ...

**- ఈనెల 15 తారీకు నాడు ఇంచార్జ్ సీతక్క రాక**

మోర్తాడ్ సెప్టెంబర్ 12(ఆంధ్ర విజన్) : నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం మండల కేంద్రమైన మోర్తాడ్ గ్రామంలో గల మార్కెట్ కమిటీ విశాలమైన మైదానంలో కాంగ్రెస్ పార్టీ వెయ్యి రోజుల పాలన విజయోత్సవ మహాసభ బాల్కొండ నియోజకవర్గ ఇన్చార్జ్ ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో 1000 రోజుల పాలన విజోత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. బాల్కొండ నియోజకవర్గం స్థాయిలో జరిగే వెయ్యి రోజుల పాలన కార్యక్రమానికి నియోజకవర్గ స్థాయి తాజా మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో విచ్చేసి జయప్రదం చేయనున్నారు. కాంగ్రెస్ పార్టీ వెయ్యి రోజుల పాలన విజయోత్సవ మహాసభకు 15 తారీకు జిల్లా ఇన్చార్జ్ మంత్రి సీతక్క విచ్చేస్తున్న నేపథ్యంలో సభ వేదిక పనులు చురుకుగా కొనసాగుతున్నాయి. సభకు విచ్చేసే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా బాల్కొండ నియోజకవర్గ ఇన్చార్జి ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకున్నారు. దీంతో సభా వేదిక పనులు సక్రమంగా జరుగుతున్నాయి. సభను జయప్రదం చేయడానికి ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని అన్ని విధాలుగా కృషి చేస్తున్నారు. స్థానిక మోర్తాడ్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ముత్యాల రాములు, బూత్ పురం మహిపాల్, ఎలాల ప్రకాష్, చొక్కాయి గంగారెడ్డి, కమటం ప్రదీప్ కుమార్,సైతం దగ్గరుండి పనులను పర్యవేక్షిస్తున్నారు

# జిల్లా కోర్టు ప్రాంగణంలో జాతీయ లోక్ అదాలత్

నాగర్ కర్నూల్ జిల్లా (విజన్ ఆంధ్ర) సెప్టెంబర్ 12 శనివారం : రాష్ట్ర హైకోర్టు ఆదేశానుసారం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో జిల్లా కోర్టు ప్రాంగణంలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి రమాకాంత్ ప్రిన్సిపల్ హాజరయ్యారు. డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జ్ మరియు చైర్మన్ డిస్టిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ ప్రిన్సిపల్ డి రమాకాంత్ మాట్లాడుతూ.... నాగర్ కర్నూల్ జిల్లాలోని అన్ని కోర్టు ప్రాంగణాల్లో లోక్ అదాలత్ నిర్వహించ బడుతుంది అన్నారు. ఈ లోక్ అదాలత్ లో భూతగాదా కేసులు, రాజీ చేసుకోదగిన క్రిమినల్ కేసులు, చెక్ బౌన్స్ కేసులు, కుటుంబ కేసులు, మోటారు వాహనాల ఆక్సిడెంట్ కేసులు, బ్యాంకు కేసులు తదితర పెండింగ్ కేసులను పరిష్కరించుకోవడానికి రాజీ మార్గమే రాజమార్గం అని అన్నారు. లోక్ అదాలత్ ద్వారా సత్వర పరిష్కారంతో అప్పీల్ లేని తీర్పును పొంది సమయాన్ని , డబ్బును ఆదా చేసుకోవచ్చని అన్నారు. లోక్ అదాలత్ లో కేసులు పరిష్కరించుకోవడం ద్వారా ఇరువర్గాలు సుఖ సంతోషాలతో జీవించవచ్చు అన్నారు. ఈ సందర్భంగా స్పెషల్ జడ్జ్ ఫర్ పోక్సో కోర్ట్ నసీం సుల్తానా మాట్లాడుతూ...కక్షి దారులు పగలు ప్రతీకారాలు పెంచుకోకుండా




ఇరు వర్గాలు రాజీ చేసుకోవడం వల్ల మానవ సంబంధాలు బలపడతాయి అన్నారు. సెక్రెటరీ డిస్టిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ నిహారిక మాట్లాడుతూ... సంవత్సరాల తరబడి కోర్టుల చుట్టూ తిరగకుండా లోక్ అదాలత్ అనేది కేసులు త్వరగా పరిష్కరించుకోవడానికి గొప్ప అవకాశం అన్నారు. ఈ కార్యక్రమంలో గోపిక, నాగ శ్రావ్య, సీనియర్ సివిల్ జడ్జ్,శృతి దూత, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్,బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రవికాంత్ రావు, బార్ అసోసియేషన్ సెక్రెటరీ పర్వత్ రెడ్డి, కక్షిదారులు, సీనియర్, జూనియర్ న్యాయవాదులు, పాల్గొన్నారు.

## బైక్‌ను ఢీకొట్టిన ఆటో, ముగ్గురికి తీవ్ర గాయాలు

గోపాల్ పేట సెప్టెంబర్ 12(విజన్ ఆంధ్ర) : నాగర్‌కర్నూల్ జిల్లా బిజినేపల్లి మండలం మంగనూరు గ్రామానికి చెందిన వేముల రామకృష్ణ తన భార్య రాణి, కూతురు అక్షిత (10) తో కలిసి సెప్టెంబర్ 9, 2026 న మోటార్ సైకిల్‌పై (TS32B4667) బుద్దారం గ్రామం నుండి గండి ఆంజనేయ స్వామి ఆలయం వైపు వెళ్తున్నారు. బుద్దారం గ్రామంలోని ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ సమీపానికి రాగానే, ఎదురుగా వస్తున్న మహీంద్రా ఆటో (TG32T3994) డ్రైవర్ వడ్డే మోలలు S/o రాములు R/o బుద్దారం అతివేగంగా, నిర్లక్ష్యంగా నడిపి బైక్‌ను ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో రామకృష్ణ కుడిచేతి చిటికెన వేలు విరిగిపోగా, నుదురు, కనుబొమ్మ, మోకాలికి తీవ్ర గాయాలయ్యాయి. ఆయన భార్య రాణికి, కూతురు అక్షితకు ముఖం, చేతులు, కాళ్లపై రక్తగాయాలయ్యాయి.క్షతగాత్రులను చికిత్స నిమిత్తం వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బాధితుడి అన్న వేముల మధు ఫిర్యాదు మేరకు గోపాల్‌పేట పోలీస్ స్టేషన్‌లో ఆటో డ్రైవర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై డి. శశిధర్ తెలిపారు.



## ప్రకృతిని కాపాడుకుందాం.. మట్టి వినాయకులను పూజిద్దాం

### - కోయిలకొండలో RSS ఆధ్వర్యంలో పంపిణీ

కోయిలకొండ సెప్టెంబర్ 12 విజన్ ఆంధ్ర : పర్యావరణాన్ని కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, రాబోయే వినాయక చతుర్థి నవరాత్రి ఉత్సవాల్లో హైందవ సోదరులందరూ మట్టి గణపతులనే ప్రతిష్ఠించి పూజలు చేయాలని ఆర్‌ఎస్‌ఎస్ నాయకులు పిలుపునిచ్చారు. మండల కేంద్రమైన కోయిలకొండలోని శ్రీ ఆది ఆంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో శనివారం ఆర్‌ఎస్‌ఎస్ శాఖ ఆధ్వర్యంలో ఉచితంగా మట్టి గణపతుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.?ఈ సందర్భంగా సంఘ సభ్యులు మాట్లాడుతూ... రసాయనాలతో కూడిన ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాల వల్ల నీరు, పర్యావరణం కలుషితమవు తాయని, ప్రకృతిని కాపాడుకోవడానికే ఈ ఉచిత పంపిణీ చేపట్టినట్లు తెలిపారు. భక్తులందరూ సోదర భావంతో, శాంతియుత వాతా వరణంలో గణపతి నవరాత్రి ఉత్సవాలను జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, భక్తులు మరియు ఆర్‌ఎస్‌ఎస్ స్వయంసేవకులు పెద్ద సంఖ్యలో పాల్గొని మట్టి గణపతి విగ్రహాలను ఉత్సాహంగా స్వీకరించారు.

## కిశోర బాలికలకు ఆరోగ్యంపై అవగాహన

మరిపెడ, విజన్ ఆంధ్ర : కిశోర బాలికలు ఆరోగ్యం, పోషకాహారం, వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అంగన్వాడీ టీచర్ గుగ్గిళ్ల అమృత సూచించారు. మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని బురహాన్‌పురం గ్రామంలో అంగన్వాడీ కేంద్రం ఆధ్వర్యంలో కిశోర బాలికల అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కిశోర బాలికలకు పౌష్టికాహారం ప్రాధాన్యత, రక్తహీనత నివారణ, ఆరోగ్య పరిరక్షణ, వ్యక్తిగత పరిశుభ్రత వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా బాలికలు పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోవడం ద్వారా రక్తహీనతను నివారించుకోవచ్చని, పరిశు భ్రత పాటించడం ద్వారా అనేక అనారోగ్య సమస్యలకు దూరంగా ఉ ండవచ్చని వివరించారు. అలాగే కిశోర బాలికలు తమ ఆరోగ్య సమస్యలను నిర్భయంగా తల్లిదండ్రులు, అంగన్వాడీ సిబ్బంది, ఆశా కార్యకర్తల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు గుగ్గిళ్ల అమృత, బి. శాంత, వెంకటరమణ, ఆశా వర్కర్, కిశోర బాలికలు, ఆయా ,బాలింతలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయకులే మేలు

### రైతు కుటుంబాలు మట్టి ప్రతిమలనే పూజించాలి: అన్నం కోటిరెడ్డి

కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 12:(విజన్ ఆంధ్ర): పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఎర్రగడ్డ రైతు మార్కెట్‌లో కూరగాయలు విక్రయించేందుకు వచ్చిన రైతులకు శనివారం ఉచితంగా మట్టి గణపతి ప్రతిమలను పంపిణీ చేశారు. పర్యావరణహిత వినాయక చవితి నిర్వహణపై ప్రజల్లో అవగాహన కల్పించడమే కార్యక్రమం ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా అన్నం కోటిరెడ్డి మాట్లాడుతూ.. రసాయనాలతో తయారు చేసిన విగ్రహాల వల్ల పర్యావరణానికి, నీటి వనరులకు నష్టం కలిగే అవకాశం ఉందన్నారు. ప్రతి రైతు కుటుంబ సభ్యులు పర్యావరణ పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని మట్టి వినాయక ప్రతిమలను పూజించాలని కోరారు. మట్టి గణపతుల వినియోగాన్ని ప్రోత్సహించడం ద్వారా ప్రకృతి పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని సూచించారు. కార్యక్రమంలో లయన్స్ సభ్యులు తిరుపతి రెడ్డి,



# సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలి

మంచిర్యాల టౌన్ న్ సెప్టెంబర్ 12 (విజన్ ఆంధ్ర)సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేస్తూ ఈరోజు భారతీయ జనతా పార్టీ మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ గర్మిళ్ల జోన్ అధ్యక్షులు అమీరిశెట్టి రాజు కుమార్ ఆధ్వర్యంలో మంచిర్యాల ఎమ్మార్వో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాజుకుమార్ గారు మాట్లాడుతూ..... భారతదేశానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్రం వస్తే తెలంగాణకు మాత్రం 1948 సెప్టెంబర్ 17న నిజమైన స్వాతంత్రం లభించింది అన్నారు. 1947 ఆగస్టు 15న దేశానికి స్వాతంత్ర్యం వచ్చినా, హైదరాబాద్ సంస్థానం 13 నెలల పాటు నిజాం పాలనలోనే ఉ ండిపోయిందని నిజాం భారత్ లో కలవడానికి ఒప్పుకోలేదు అని అన్నారు. నిజాంకు మద్దతుగా ఖాసిం రజ్వీ అనే వ్యక్తి రజాకార్లు అనే ప్రైవేట్ సైన్యాన్ని తయారు చేసి నిజాంకు వ్యతిరేకంగా మాట్లాడిన వారిపై దోపిడీలు, హత్యలు, అత్యాచారాలకు పాల్పడి భయభ్రాంతులకు గురిచేసేవారన్నారు. అప్పటి భారత ప్రభుత్వం సర్దార్ వల్లభాయ్ పటేల్ నేతృత్వంలో ఆపరేషన్ పోలో చర్యను ప్రారంభించి సైన్యం ద్వారా నిజాం పాలన ను అంతమొందించి భారతదేశంలో తెలంగాణను విలీనం చేయడం జరిగిందన్నారు. సెప్టెంబర్ 17 అనేది ఒక తేదీ కాదని చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయేదని, ఎంతోమంది త్యాగాల ఫలితంగా ఈ రోజున తెలంగాణకు విమోచనం జరిగింది అని



అన్నారు. కేంద్రంలోని భాజాపా ప్రభుత్వం ప్రతి సంవత్సరం విమోచన దినోత్సవాన్ని నిర్వహిస్తున్న కూడా తెలంగాణ ప్రభుత్వం ఇప్పటివరకు విమోచన దినోత్సవం నిర్వహించడం లేదన్నారు. పక్కనున్న కర్ణాటక మరియు మహారాష్ట్రలో కూడా విమోచన దినోత్సవం ఆయా ప్రభుత్వాలు నిర్వహిస్తున్నాయని పేర్కొన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించి నిజాం కు వ్యతిరేకంగా అప్పటి తెలంగాణ ప్రజలు,మహిళలు,రైతులు సాయుధ పోరాటాన్ని ప్రపంచాన్ని కి తెలియజేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో బిజెపి కార్పొరేటర్ బోట్ల సత్యం, జిల్లా మీడియా ఇన్చార్జి పల్లి రాకేష్, గర్మిళ్ల జోన్ బీజేపీ ప్రధాన కార్యదర్శి మేడికొండ శ్రీనివాస్,కర్రె లచ్చన్న, తూటి సరస్వతి, తరుణ్ సింగ్,రాకేష్ రైన్వా, పచ్చ వెంకటేశ్వర్లు, ఓం నమశ్శివాయ తదితరులు పాల్గొన్నారు

# అన్నదాన కార్యక్రమంను చేపట్టిన తుల శ్రీనివాస్

బోథ్. సెప్టెంబర్ 12. (విజన్ ఆంధ్ర) బోథ్ మండలంలోని కనుగుట్ట గ్రామంలో నెల రోజులుగా నిర్వహించిన అఖండ జ్యోతి కార్యక్రమంలో భాగస్వామ్యం కావడం తన పూర్వ జన్మ సుకృతం అని మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్ అన్నారు. శ్రీ శ్రీ శ్రీ పరమహంస సచ్చిదానంద సద్గురు శ్రీ శబరి మాతాజీ అఖండ అక్షయ శుభాశీస్సులతో కనుగుట్ట గ్రామంలో జరిగిన అఖండ జ్యోతి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కనుగుట్ట గ్రామంలో జరిగిన అఖండ జ్యోతి కార్యక్రమం ఎంతో గొప్పదని ప్రజలందరూ ఐకమత్యంగా ఉండి అమ్మవారి సేవలో పాల్గొనడం నిజంగా గర్వించదగ్గ విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో తాను కూడా భాగమైనందుకు ఆశ్రమ కమిటీ వారికి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. అన్నదానాన్ని చేసిన తుల శ్రీనివాస్ కు ఆలయ కమిటీ నిర్వాహకులు సన్మాన పత్రాన్ని సమర్పించి శాలువాతో ఘనంగా



సన్మానించారు.

ఈ కార్యక్రమంలో పిప్పలదరి మాజీ సర్పంచ్ శ్రీధర్ రెడ్డి, కౌటా సర్పంచ్ స్వామి, బోథ్ విడిసి అధ్యక్షులు అల్లకొండ పోతన, బోథ్ మాజీ సర్పంచ్ సురేందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ లోక్ అదాలత్‌తో కేసుల పరిష్కారానికి చక్కని వేదిక

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర సెప్టెంబర్ 12 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని సివిల్ కోర్టులో శనివారం రోజున నిర్వహించిన మండల న్యాయ సేవ అధికారి సంస్థ ఆధ్వర్యంలో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమానికి కక్షిదారులు పెద్ద ఎత్తున పాల్గొని సద్వినియోగం చేసుకొన్నారు. ఈ సందర్భంగా సివిల్ కోర్టు జడ్జి ఈ.ప్రమిద మాట్లాడుతూ రాజీమార్గమే రాజా మార్గమని ఎలాంటి ఖర్చు లేకుండా ఇరు వర్గాలు కేసులను పరిష్కరించుకొనుటకు కక్షిదారులకు మంచి అవకాశం అన్నారు. ఇలాంటి అవకాశాలను కక్షిదారులు వినియోగించుకోవాలన్నారు. జాతీయ లోక్ అదాలత్ తో పలుకేసులు పరిష్కారం అయ్యాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ ఎస్సై లక్ష్మారెడ్డి తో పాటు కోహెడ అక్కన్నపేట బెజ్జంకి ఎస్సైలు,ఏపీపీ




నాగరాజు,న్యాయవాదులు మాజీ ఏజీపీ కన్నోజు రామకృష్ణ, బాకం సంపత్, జూమ్ లాల్, గీకొండ ప్రవీణ్ రాజశేఖర్ సాయి ప్రవీణ్ కక్షిదారులు పాల్గొన్నారు.

## మట్టి ప్రతిమలను పూజిద్దాం : జీఎం

మందమర్రి, సెప్టెంబర్ 12 (విజన్ ఆంధ్ర) : పర్యావరణ పరిరక్షణ కొరకై ప్రతి ఒక్కరు మట్టి ప్రతిమలతో చేసిన వినాయక విగ్రహాలను పూజించాలని మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ రాధాకృష్ణ అన్నారు. శనివారం స్థానిక జీఎం కార్యాలయంలో మట్టితో తయారు చేసిన ప్రతిమలను జీఎం చేతుల మీదుగా ఉచితంగా పంపిణీ చేశారు. ప్రశాంత వాతావరణంలో నవరాత్రి ఉత్సవాలను జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉన్నత అధికారులు,ఉద్యోగులు పాల్గొన్నారు.



## డీజే లకు పర్మిషన్ లేదు కమిటీ సభ్యులు తప్పనిసరిగా పర్మిషన్ తీసుకోవాలి సీఐ సైదా నాయక్

చిన్న శంకరం పేట మండల (విజన్ ఆంధ్ర )12: సెప్టెంబర్ : కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్లో ఈరోజు పీస్ కమిటీ సమావేశం ఎస్సై శివానందం ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిఐ సైదా నాయక్ స్థానిక తాసిల్దార్ మాలతి హాజరై కార్యక్రమాన్ని ఉద్దేశించి సీఐ సైదా నాయక్ ముందుగా మండల ప్రజలందరికీ వినాయక చవితి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం వారు మాట్లాడుతూ డీజే లకు పర్మిషన్ లేదు మండపాల కమిటీ సభ్యులు తప్పనిసరిగా పర్మిషన్ తీసుకోవాలి కాలుష్యాన్ని నివారించాలి మట్టి విగ్రహాలను పెట్టాలి వినాయక చవితి పండగ విషయంలో ఎంత జాగ్రత్త తీసుకుంటారో అంత జాగ్రత్త తీసుకోవాలి తాసిల్దార్ మాలతి మాట్లాడుతూ గణపతి నవరాత్రుల కార్యక్రమంలో భక్తిశ్రద్ధలతో వినాయకుని నిమజ్జనం చేయాలి . 9.11 రోజుల నవరాత్రుల కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పూర్తి బాధ్యత వహించాలి మండప కమిటీ సభ్యులు ఇతరులకు ఇబ్బంది కలిగిస్తే తప్పనిసరిగా చర్యలు తప్పవు భక్తిని భక్తితో జరుపుకోవాలని ఇతరులకు ఇబ్బంది కలిగించకూడదు యువత చెడు దారి పడకుండా ఇలాంటి సందర్భంలోనే సోషల్ వర్క్ చేయాలి మంచి గుర్తింపు తెచ్చుకోవాలి ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కంచర్ల చంద్రశేఖర్ చందంపేట సర్పంచ్ ప్రవీణ్ కుమార్ కామారం సర్పంచ్ మోహన్ నాయక్ సంగేపల్లి సర్పంచ్ గంగాధర్ మరియు ఆయా గ్రామాల యువజన సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు

## సుల్తాన్‌పూర్‌లో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

### ప్రజల వద్దకే ప్రజా పాలన: సర్పంచ్ చంటి గీతారాణి రమేష్

చౌటకూర్, సెప్టెంబర్ 12 (విజన్ ఆంధ్ర): ప్రజల వద్దకే ప్రభుత్వ పాలనను తీసుకెళ్లాలనే ఉద్దేశంతో ప్రభుత్వం అందిస్తున్న స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం చౌటకూర్ మండలం పరిధిలోని సుల్తాన్‌పూర్ గ్రామంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ చంటి గీతారాణి రమేష్, ఉప సర్పంచ్ మహేష్ యాదవ్ చేతుల మీదుగా అర్హులైన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు. ప్రజా పాలనలో భాగంగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు.

ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు చెన్నం రెడ్డి, రేషన్ డీలర్ భాస్కర్ రెడ్డి, సద్దాం, యూత్ అధ్యక్షుడు మంగల్ మహేష్, మైనార్టీ అధ్యక్షుడు రషీద్, గ్రామ పెద్దలు శ్రీనివాస్ రెడ్డి, చెన్నం రెడ్డి, శ్రీశైలం యాదవ్, గ్రామ మహిళలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## వినాయక ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలి..కొత్తపల్లి కోరి ఎస్సై త్రిలోకనాథరెడ్డి..

భూపాలపల్లి సెప్టెంబర్ 12, రేగొండ( విజన్ ఆంధ్ర): గోరుకొత్తపల్లి మండలం పరిధిలోని వినాయక ఉత్సవ కమిటీ నిర్వాహకులతో గోరుకొత్తపల్లి ఎస్సై త్రిలోక్ నాథ్ రెడ్డి శనివారం పోలీస్ స్టేషన్లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక చవితి ఉత్సవాలను ప్రశాంతంగా, నిబంధనలకు అనుగుణంగా నిర్వహించుకోవాలని సూచించారు. డి జే లు ఉపయోగించరాదని, మండపాలకు ఆన్లైన్లో అనుమతులు పొందాలని తెలిపారు. ట్రాఫిక్ విద్యుత్ ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ సమావేశంలో మండలంలోని వివిధ గ్రామాల వినాయక మండప ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

ఆర్మూర్ నిజామాబాద్ జిల్లా సెప్టెంబర్ 12 (విజన్ ఆంధ్ర) : ఆర్మూర్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా బిజెపి పార్టీ పట్టణ అధ్యక్షుడు మందుల బాలు. మాట్లాడుతూ ఆర్మూర్ పట్టణ అభివృద్ధి కి హిందూ టైగర్ డైనమిక్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి ప్రతిసారి అసెంబ్లీ సమావేశాల్లో అనర్గళంగా నియోజకవర్గం అభివృద్ధికి ఎన్నోసార్లు కొట్లాడుతూ గతంలో ఎమ్మెల్యే ప్రమాణస్వీకారం చేసిన కొద్ది రోజులకే గల్ఫ్ బాధితుల పట్ల నిలబడి యావత్ తెలంగాణ కుటుంబాలకు ఒక అండగా ఆశాజ్యోతిగా నిలిచిన ఘనత మన పైడి రాకేష్ రెడ్డి కి దక్కిందన్నారు పట్టణ అభివృద్ధి కోసం ఎన్నోసార్లు రాష్ట్ర ముఖ్యమంత్రికి జిల్లా మంత్రులకు అప్లికేషన్ ఇస్తూ వాళ్లకు కంటిన్యూగా కలుస్తూ అభివృద్ధి కోసం నిత్యం నిద్ర లేకుండా సేవ చేయడమే లక్ష్యంగా ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి మన ఆర్మూర్ మున్సిపాలిటీకి నూతన భవనం కొరకు 7. 5 కోట్ల



రూపాయలని మంజూరు చేయించిన ఘనత మన ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డికి దక్కిందని అన్నారు.

ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గ్రామీణ యువతకు సాంకేతిక నైపుణ్యాలు

**-నార్నూర్‌లో డిజిటల్ నైపుణ్యాల సర్వే ప్రారంభం**

**విద్యార్థులు, యువత, మహిళలు వివరాలు నమోదు చేసుకోవాలి**

నార్నూర్, సెప్టెంబర్ 12(విజన్ ఆంధ్ర):గ్రామీణ ప్రాంత విద్యార్థులు, యువత, మహిళలకు కంప్యూటర్ పరిజ్ఞానం అందించి ఉపాధి, స్వయం ఉపాధి అవకాశాలను పెంచే లక్ష్యంతో నార్నూర్ మండలంలో సాంకేతిక నైపుణ్యాల సర్వేను ప్రారంభించినట్లు ఎంపీడీఓ పుల్లారావు తెలిపారు. స్వశోధన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గ్రామాల్లో ఈ సర్వే నిర్వహించనున్నారు.

జిల్లా కలెక్టర్ మార్గదర్శకత్వంలో డీఆర్‌డీఓ, ఎంపీడీఓ, ఏపీఎం, గ్రామపంచాయతీ కార్యదర్శులు, సంబంధిత అధికారులు సమన్వయంతో సర్వే చేపట్టనున్నారు. గ్రామాల్లోని విద్యార్థులు, యువత, మహిళలకు ప్రస్తుతం ఉన్న కంప్యూటర్ పరిజ్ఞానం, ఎలాంటి శిక్షణ అవసరం, ఉపాధిపై ఆసక్తి వంటి వివరాలను సేకరించనున్నారు.

తక్కువ ఖర్చుతో శిక్షణ

సర్వేలో సేకరించిన వివరాల ఆధారంగా కంప్యూటర్ వినియోగం, కార్యాలయ పనులకు అవసరమైన కంప్యూటర్ పరిజ్ఞానం, ఆన్‌లైన్ సేవలు, ఇంటి నుంచే చేసే ఉద్యోగాలు, స్వయం ఉపాధి వంటి అంశాల్లో తక్కువ ఖర్చుతో శిక్షణ ఇవ్వనున్నారు. ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు ప్రత్యేక శిక్షణ అవకాశాలు కల్పించనున్నట్లు తెలిపారు.

సెప్టెంబర్ 16లోపు నమోదు

6వ తరగతి నుంచి డిగ్రీ, పీజీ వరకు చదువుతున్న లేదా చదువు పూర్తి చేసిన విద్యార్థులు, యువత, మహిళలు సర్వేలో పాల్గొని తమ వివరాలను సెప్టెంబర్ 16లోపు నమోదు చేసుకోవాలని నిర్వాహకులు కోరారు. గ్రామీణ ప్రాంతాలకు సాంకేతిక పరిజ్ఞానాన్ని చేరువ చేసి, యువతకు మెరుగైన నైపుణ్యాలు అందించడం ద్వారా ఉపాధి అవకాశాలు పెంచడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. మరిన్ని వివరాలకు:చందన్ చౌహాన్, సాంకేతిక నైపుణ్యాల సమన్వయకర్త, స్వశోధన్ ట్రస్ట్ -- 7013301600.

## ప్రజా ఉద్యమాల ధృవతార కామ్రేడ్ సీతారాం ఏచూరి

**- వర్ధంతి సందర్భంగా జమీూ కార్మికవర్గం ఘన నివాళులు**

చౌటకూర్ సెప్టెంబర్ 12 (విజన్ ఆంధ్ర):- చౌటకూర్ మండలం పరిధిలోని శివ్వంపేట భారత కమ్యూనిస్టు ఉద్యమంలో తనదైన ముద్ర వేసిన మహోన్నత నాయకుడు, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడిన యోధుడు, ప్రముఖ మేధావి, సీపీఐ(ఎం) అఖిల భారత పూర్వ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి వర్ధంతి సందర్భంగా సీఐటీయూ కార్మికవర్గం ఘన నివాళులు అర్పించింది. ఈ సందర్భంగా పర్మనెంట్ యూనియన్ కార్యదర్శి ప్రసన్నరావు మాట్లాడుతూ, సీతారాం ఏచూరి భారతదేశంలో వామపక్ష ఉద్యమాన్ని బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషించారని అన్నారు. విద్యార్థి ఉద్యమం ద్వారా రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించి, ప్రజా ఉద్యమాల్లో చురుకైన పాత్ర పోషిస్తూ అంచెలంచెలుగా జాతీయ స్థాయి నాయకుడిగా ఎదిగారని పేర్కొన్నారు. దేశంలో సామాజిక న్యాయం, లౌకికవాదం, ప్రజాస్వామ్య పరిరక్షణతో పాటు కార్మికులు, రైతులు, పేదలు, అణగారిన వర్గాల హక్కుల కోసం ఆయన నిరంతరం పోరాడారని తెలిపారు. పార్లమెంటరీ వ్యవస్థపై లోతైన అవగాహనతో ప్రజా సమస్యలను సమర్థవంతంగా ప్రస్తావించడంతో పాటు, కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా విస్తృత ప్రజా ఐక్యత కోసం కృషి చేశారని అన్నారు. సీతారాం ఏచూరి గొప్ప రాజకీయ నాయకుడే కాకుండా మార్క్సిస్టు సిద్ధాంతంపై లోతైన అవగాహన కలిగిన మేధావి,




అద్భుతమైన వక్త, రచయిత అని కొనియాడారు. ప్రజాస్వామ్య, లౌకిక శక్తుల ఐక్యత కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. ప్రజల కోసం జరిగే ప్రతి ఉద్యమంలో సీతారాం ఏచూరి ఆలోచనలు, సిద్ధాంతాలు, పోరాట స్ఫూర్తి మార్గదర్శకంగా నిలుస్తాయని అన్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు అందించే నిజమైన నివాళి అని, కార్మికులు, రైతులు, పేదలు, సామాన్య ప్రజల హక్కుల పరిరక్షణ కోసం ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టు యూనియన్ కార్యదర్శి సురేష్, పర్మనెంట్ యూనియన్ నాయకులు మల్లారెడ్డి, విష్ణుగౌడ్, చంద్రయ్య, విఠల్, కాంట్రాక్టు యూనియన్ నాయకులు బీరప్ప, నరేష్, మహిపాల్, రమేష్‌తో పాటు పలువురు కార్మికులు పాల్గొన్నారు.

## పండుగలు ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలి వినాయక మండపాల వద్ద జాగ్రత్తలు పాటించాలి

**- మొగుళ్ళపల్లి ఎస్ఐ ముప్పు సురేష్**

భూపాలపల్లి సెప్టెంబర్ (విజన్ ఆంధ్ర ) వినాయక చవితి నవరాత్రుల ఉత్సవాలను ప్రజలంతా ప్రశాంతమైన వాతావరణంలో సంతోషంగా జరుపుకోవాలని మొగుళ్ళపల్లి ఎస్ఐ ముప్పు సురేష్ ప్రజలకు సూచించారు. శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మండపాల వద్ద యువత జాగ్రత్తలు పాటించాలని, విద్యుత్ వైర్ల సమీపంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. వినాయక మండపాలను రోడ్లపై పెట్టకూడదని, సీనియర్ సిటిజన్లు, గుండె సంబంధిత వ్యాధిగ్రస్తులు, రోగులకు ఇబ్బంది కలగకుండా స్పీకర్లు, బాక్సుల ధ్వని ఉండేలా నిర్వాహకులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. యువతకు గ్రామ పంచాయతీ సిబ్బంది, విద్యుత్ సిబ్బంది, పోలీస్ సిబ్బంది నుండి తగిన సహకారం లభిస్తుందన్నారు.





## 18,20 వార్డులలో కౌన్సిలర్ల ఆధ్వర్యంలో ఇంటింటికీ మొక్కల పంపిణీ

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర సెప్టెంబర్ 12 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా 18,20వ వార్డులలో స్థానిక కౌన్సిలర్లు వాలా సుప్రజానవీన్, గోపగోని శోభన్ ఆధ్వర్యంలో పురపాలక సంఘం ఆధ్వర్యంలో ఇంటింటికి మొక్కల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పురపాలక సంఘ వైస్ చైర్ పర్సన్ చిత్తారి పద్మరవీందర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వైస్ చైర్ పర్సన్ మాట్లాడుతూ ప్రతి ఇంటి ఆవరణలో మొక్కలు నాటి వాటిని సంరక్షించడం ద్వారా పచ్చదనం పెంపొందించడంతో పాటు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని ఏర్పాటు చేయవచ్చని, ప్రజలందరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములై మొక్కలను నాటి వాటిని బాధ్యతగా సంరక్షించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు, మహిళలు మున్సిపల్ అధికారులు బాల ఎల్లం, ఇంచార్జ్ వార్డు ఆఫీసర్లు శివ కుమార్, సాగర్, మెప్మా ఆర్ పిలు, వార్డు ప్రజలు మరియు సిబ్బంది పాల్గొన్నారు

## ఇంద్రమ్మ ఇళ్లను వేగవంతం చేయాలి కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ముత్తిగళ్ళ రామచంద్రం



చిన్న శంకరంపేట (విజన్ ఆంధ్ర )12: సెప్టెంబర్ మండలం కొరివిపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లను స్థానిక ఎమ్మెల్యే ఆదేశాల మేరకు ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు రామచంద్రం పరిశీలించడం జరిగింది ఇందిరమ్మ ఇండ్లు వేగవంతం పెంచాలని కాంట్రాక్టర్ తో చర్చించి స్థానిక ఎమ్మెల్యే గారి స్వగ్రామమైన కోరిపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్ తో చర్చించడం జరిగిందని ముత్యాల రామచంద్రం ఓ ప్రకటనలో తెలిపారు ఆయనతో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉదయ్ కుమార్ రాములు లక్ష్మగలరాములు తదితరులు ఉన్నారు

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలుగా అంకం కరుణ

జన్నారం, సెప్టెంబర్ 12 (విజన్ ఆంధ్ర) : జన్నారం మండలంలోని అక్కపెల్లిగూడ ప్రాథమిక పాఠశా లలో ఉపాధ్యాయురాలుగా విధులు నిర్వహిస్తున్న అంకం కరుణ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ఎంపికై శనివారంరోజున కలెక్టర్ దీపక్ కుమార్, డి ఈఓ చంద్రయ్యల చేతుల మీదుగా పలువురు ఉ న్నతాధికారుల సమక్షంలో అవార్డు అందుకున్నా రు. విద్యార్థులకు చేసిన సేవలకు, పాఠశాల అభి వృద్ధి, అలాగే విద్యార్థుల నమోదు పెరుగుదలకు కృషి చేసినందుకు గాను ఆమె ఉ త్తమ ఉపాధ్యా యురాలుగా ఎంపికయ్యారు. ఈ అవార్డుకు ఎంపి కైన ఆమెను మండల విద్యాధికారి బి.రాజేందర్ , కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఎన్ విజయ్ కుమా ర్, పీఆర్టీయు అధ్యక్ష కార్యదర్శులు కట్ట రాజమౌళి, అనుముల రాజన్న పలువురు అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ అవార్డు తన బాధ్యతను మరింత పెంచిందని, విద్యార్థుల కు నాణ్యమైన గుణాత్మక విద్య అందించడమే తన ధ్యేయమని అన్నారు. అవార్డుకు




ఎంపిక చేసిన అ ధికారులకు ఉ పాధ్యాయురాలు ఆమె ధన్యవాదా లు తెలిపారు.

## పద్మశాలిలకు ప్రభుత్వం అందించిన 10% ల్యాండ్ భూమిని ఎవరు అమ్ముకోలేదు

ఆర్మూర్ నిజామాబాద్ జిల్లా సెప్టెంబర్ 12 ( విజన్ ఆంధ్ర) ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని పెరికిట్ కోటార్ మూర్ పరిధిలో గల గత ప్రభుత్వం 10% భూమిని పట్టణ మండల పద్మశాలి కళ్యాణ మండపం కు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే ఆశన్న గారి జీవన్ రెడ్డి ధృవీకరణ పత్రాన్ని జిల్లా మండల అధ్యక్షులకు అందించారు. భూమితో పాటు రూపాయలు 90 లక్షల నిధులను ప్రభుత్వం నుండి మంజూరు చేయించారు.

కళ్యాణ మండపం నిర్మాణం. చేపట్టి మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి గతంలోనే ప్రారంభించారు.

కళ్యాణ మండపం కు ప్రహరీ గోడ వంటగది మూత్రా శాల గదులు నిర్మాణానికి నిధులు లేక అర్ధాంతంగా నిలిచిపోయాయి. పట్టణ మండల పద్మశాలి కుల బాంధవులు కళ్యాణ మండప హార్డ్ హాక్ కమిటీ. ఏర్పాటు చేసుకున్నారు. ఒక షేర్ రూ. 50 వేల చొప్పున చందాల రూపంలో వసూలు చేసి కళ్యాణం మండపం లో మౌలిక సదుపాయాలు కల్పించడం లక్ష్యంగా ఎన్నుకున్నారు.

మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి. క్రైమ్ నెంబర్ 27 కింద పద్మశాలి కళ్యాణ మండపం వద్దకు వెళ్లి 10% ల్యాండ్ నిధులు మంజూరు చేయించానని కళ్యాణ మండపం పూర్తిగా నిర్మాణం కొన సాగలేదని ఇట్టి భూమిని కొందరు రాజకీయ నాయకులు అమ్ముకున్నారని ఆరోపణలు చేశారు.

జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు బిజ్జు దత్తాద్రి. మండల పద్మశాలి అధ్యక్షులు బొడ్డు గంగాధర్ పట్టణ 2 సంగం అధ్యక్షులు గుజ్జేటి వెంక ట రామ్. లు శనివారం పాత్రికేయుల సమావేశం నిర్వహించారు.



పద్మశాలి. కళ్యాణ మంటపం నిర్మాణానికి గత. ప్రభుత్వంలో కేటాయించిన 10% ప్రభుత్వ భూమిని మాజీ ఎమ్మెల్యే గారు పద్మశాలి సంఘం కు జీవో కాపీని అందించారని అట్టి భూమిలో కళ్యాణమంటపం నిర్మాణం. చేపట్టామని నిధులు సరిపోలేదని మిగతా పనులు కొరకు కళ్యాణ మండపం హార్డ్ హాక్ కమిటీ ని ఏర్పాటు చేసుకున్నాం షేర్ రూపంలో. విక్రయించి నిధులు సేకరించి మండపంలో మౌలిక సదుపాయాలు. కల్పించుకున్నామని ఇట్టి భూమిలో. ఏ రాజకీయ నాయకుడు అమ్ముకోలేదని రాజకీయ పబ్బం. కొరకు ఇతరులపై నిందలు వేయడం మానుకోవాలన్నారు. పద్మశాలీలు ఇప్పుడిప్పుడే రాజకీయంగా ఎదుగుతున్నారని వారి ఎదుగుదలకు ప్రతి పార్టీ ప్రోత్సహించాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ప్రసాద్. రాజేందర్. ప్రభాకర్. అశోక్. పద్మయ్య. శ్రీకాంత్ తదితర కుల పెద్దలు పాల్గొన్నారు.

## సర్-2026 ప్రత్యేక ప్రచార దినోత్సవ కార్యక్రమాల పరిశీలన

మహబూబ్‌నగర్ : మహబూబ్‌నగర్ జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్, 75-జడ్చర్ల అసెంబ్లీ నియోజకవర్గం ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి జె.ఎల్.బి. హరిప్రియ శనివారం జడ్చర్ల మండలంలోని గంగాపూర్, గొల్లపల్లి గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు.

సర్-2026లో భాగంగా నిర్వహిస్తున్న ప్రత్యేక ప్రచార దినోత్సవ కార్యక్రమాల సందర్భంగా గంగాపూర్ గ్రామంలోని పోలింగ్ కేంద్రాలు 208, 209, 210, 211, గొల్లపల్లి గ్రామంలోని పోలింగ్ కేంద్రాలు 121, 122, 123లను ఆమె సందర్శించి, అక్కడ జరుగుతున్న కార్యక్రమాలను పరిశీలించారు. ఈ సందర్భంగా నోటీస్ హియరింగ్స్, డిస్క్రెపెన్సీస్, నో మ్యాపింగ్కు సంబంధించిన పత్రాలు, రికార్డులను పరిశీలించి, వాటి పరిష్కారానికి చేపడుతున్న చర్యలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రత్యేక ప్రచార దినోత్సవంలో భాగంగా చేపడుతున్న కార్యకలాపాలను ఎన్నికల నిబంధనల ప్రకారం సమర్థవంతంగా నిర్వహించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో ఎలాంటి లోపాలకు తావులేకుండా ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించి, అర్హులైన ప్రతి ఓటరుకు సంబంధించిన వివరాలు సక్రమంగా నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు.

ఈ కార్యక్రమంలో జడ్చర్ల తహశీల్దార్, ఏఈఆర్ఓ నర్సింగరావు, డిప్యూటీ తహశీల్దార్ (ఎన్నికలు), జడ్చర్ల తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యుడు రేణికుంట్ల ప్రవీణ్

బెల్లంపల్లి, సెప్టెంబర్ 12 విజన్ ఆంధ్ర : బెల్లంపల్లి పట్టణంలోని సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల సీఓఈలో పేరెంట్స్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యుడు రేణికుంట్ల ప్రవీణ్ శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ ఆశయాలను విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ అధ్యక్షుడు వెంకటస్వామి, ప్రధాన కార్యదర్శి రాజేష్, కమిటీ సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు, కళాశాల ప్రిన్సిపాల్ విద్యాసాగర్, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.



## సిపి కనెక్ట్ ప్రోగ్రాంలో ప్రతిభ కనబరిచిన పోలీస్ సిబ్బందికి ప్రశంస పత్రాలు

### పోలీస్ సిబ్బందిని అభినందించిన సిద్దిపేట సిపి రష్మీ పెరుమాళ్

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర సెప్టెంబర్ 12 : సీపీ కనెక్ట్ పోగ్రాంలో భాగంగా ప్రతిభ కనబరిచిన పోలీసు సిబ్బందిని సిద్దిపేట జిల్లా సీపీ రష్మి పెరుమాళ్ అభినందించారు. ఈ సందర్భంగా గత కొంతకాలంగా కోహెడ మండల పరిధిలో జరుగుతున్న వరుస దొంగతనాలకు పాల్పడిన దొంగలను పట్టుకోవడంలో ప్రదర్శన కనబరిచిన, శాంతిభద్రతల పరిరక్షణలో మరియు నేరాల నియంత్రణలో ప్రతిభ కనబరిచిన పోలీసు అధికారులను, సిబ్బందిని ప్రోత్సహించేందుకు ప్రవేశపెట్టిన సీపీ కనెక్ట్' కార్యక్రమంలో భాగంగా సిద్దిపేట పోలీస్ కమిషనర్ రష్మి పెరుమాళ్, ఐపీస్ ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీసు సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. గత కొంతకాలంగా కోహెడ మండల పరిధిలో జరుగుతున్న వరుస దొంగతనాలు, ట్రాన్స్ఫార్మర్ కాపర్ వైర్ దొంగతనాలకు ,పాల్పడుతున్న దొంగలను కొట్టుకోవడంలోఅద్భుతమైన ప్రతిభ కనబరిచిన క్రింది పోలీసు సిబ్బంది శ్రీధర్ హుస్నాబాద్ సీఐ, సంపత్ , కోహెడ హెడ్ కానిస్టేబుల్,జి వేణు, కోహెడ కానిస్టేబుల్,లింగ స్వామి,హోమ్ గార్డ్ లను అభినందించి ప్రశంసా పత్రాలు అందజేశారు.



# ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేయాలి

## 76-దేవరకద్ర నియోజకవర్గ అధికారులతో అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ సమీక్ష

మహబూబ్‌నగర్, సెప్టెంబర్ 12: ఓటర్ల జాబితాను దోషరహితంగా, పారదర్శకంగా రూపొందించేందుకు చేపట్టిన ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్-2026) ప్రక్రియను ఎన్నికల సంఘం నిబంధనల మేరకు పకడ్బందీగా పూర్తి చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పి. మధుసూదన్ నాయక్ అధికారులను ఆదేశించారు.

76-దేవరకద్ర అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని తహశీల్దార్లు, అసిస్టెంట్ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు (ఏఈఆర్‌ఓ), బీఎల్ఓ సూపర్‌వైజర్లతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఎస్ఐఆర్-2026 కార్యక్రమం పురోగతిని అదనపు కలెక్టర్ సమీక్షించారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, క్షేత్రస్థాయిలో ఓటర్ల వివరాల పరిశీలనను ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా, నిష్పక్షపాతంగా నిర్వహించాలని సూచించారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటిస్తూ, నిర్దేశిత గడువులోగా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు.

ఓటర్ల జాబితాలో గుర్తించిన వ్యత్యాసాలు, అన్‌మ్యాప్డ్ ఓట్లు, ఇతర మార్పులకు సంబంధించి అవసరమైన నోటీసులను సంబంధిత ఓటర్లకు వెంటనే అందజేయాలని బీఎల్ఓలను ఆదేశించారు. క్షేత్రస్థాయి విచారణలను పారదర్శకంగా నిర్వహించి, నివేదికలను సకాలంలో సమర్పించాలని సూచించారు.




ఫారం-6 ద్వారా కొత్త ఓటర్ల నమోదు, ఫారం-7 ద్వారా తొలగింపులు/ఆక్షేపణలు, ఫారం-8 ద్వారా మార్పులు, సవరణలకు అందిన దరఖాస్తులను ఎలాంటి పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి, నిబంధనల ప్రకారం పరిష్కరించాలని తహశీల్దార్లను ఆదేశించారు.

ప్రత్యేక ప్రచార దినాల్లో స్వీకరించిన దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలి సెప్టెంబర్ 12వ తేదీతో ప్రత్యేక ప్రచార దినాలు ముగిసిన నేపథ్యంలో, ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాల్లో ఓటర్ల నుంచి స్వీకరించిన దరఖాస్తులు, అభ్యర్థనలు, సవరణలకు సంబంధించిన వివరాలను సంబంధిత అధికారులు పరిశీలించి, ఎన్నికల సంఘం నిబంధనల మేరకు తదుపరి చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ప్రత్యేక ప్రచార దినాల్లో స్వీకరించిన దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సూచించారు.

బీఎల్ఓ సూపర్‌వైజర్లు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ బీఎల్ఓలు నిర్వహించిన పనులను క్రాస్ వెరిఫికేషన్ చేయాలని ఆదేశించారు. ఓటర్ల వివరాల పరిశీలన, దరఖాస్తుల పరిష్కారం తదితర అంశాల్లో ఎలాంటి పొరపాట్లు జరగకుండా పర్యవేక్షించాలని సూచించారు. ఎన్నికల విధుల్లో అలసత్వం లేదా నిర్లక్ష్యం వహించే వారిపై నిబంధనల ప్రకారం క్రమశిక్షణా చర్యలు తప్పవని అదనపు కలెక్టర్ హెచ్చరించారు.

అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాను పరిశీలించుకోవాలి

18 ఏళ్లు నిండిన అర్హులైన యువతతో పాటు ఓటర్లందరూ తమ పేర్లు ఓటర్ల జాబితాలో ఉన్నాయో లేదో పరిశీలించుకోవాలని అదనపు కలెక్టర్ కోరారు. ఓటర్ల వివరాల్లో ఏవైనా తప్పులు, మార్పులు ఉన్నట్లయితే సంబంధిత అధికారులు, ఎన్నికల సిబ్బంది దృష్టికి తీసుకురావాలని సూచించారు. కొత్త ఓటరు నమోదు, పేరు తొలగింపు లేదా వివరాల సవరణకు సంబంధించి ఫారం-6, ఫారం-7, ఫారం-8 ద్వారా దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందని తెలిపారు. ఆన్‌లైన్‌లో కూడా సంబంధిత దరఖాస్తులను సమర్పించుకోవచ్చని పేర్కొన్నారు. దోషరహితమైన, పారదర్శకమైన ఓటర్ల జాబితా రూపకల్పనకు అధికారులు, ఎన్నికల సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని, ఓటర్లు కూడా తమ వివరాలను సరిచూసుకుని సహకరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పి. మధుసూదన్ నాయక్ కోరారు.

## శాస్త్రోక్తంగా, భక్తిశ్రద్ధలతో వినాయక చవితి వేడుకలు నిర్వహించాలి



**- ప్రముఖ పురోహితులు నందగిరి శ్యాంప్రసాద్ శర్మ**

గజ్వేల్, 12 సెప్టెంబర్ 2026 (విజన్ ఆంధ్ర) : వినాయక చవితి వేడుకలను మన పూర్వీకులు అందించిన సాంప్రదాయ పద్ధతిలోనే నిర్వహించుకోవాలని ప్రముఖ గజ్వేల్ పురోహితులు నందగిరి శ్యాంప్రసాద్ శర్మ సూచించారు. శనివారం గజ్వేల్‌లో ఆయన మాట్లాడుతూ వినాయక నవరాత్రి ఉత్సవాల వేళ భక్తులందరూ ఆధ్యాత్మిక భావనతో, పూర్తి భక్తిశ్రద్ధలతో గడపాలని కోరారు. నవరాత్రులలో ఎలాంటి ఆడంబరాలకు పోకుండా, కేవలం భజన కీర్తనలు, భక్తి పాటలతో మాత్రమే పూజా కార్యక్రమాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలన్నారు. నవరాత్రుల ముగింపులో నిర్వహించే వినాయక నిమజ్జన వేడుకలను సైతం ఎంతో పవిత్రమైన వాతావరణంలో, సంప్రదాయ పద్ధతులకు లోబడి మాత్రమే జరపాలన్నారు. ఈ పావన పర్వదినాల్లో భక్తులంతా ఐక్యతతో, ఆధ్యాత్మిక చింతనతో గణనాథుని సేవలో తరించాలని ఆకాంక్షించారు.

## మహాదేవపూర్ గ్యాస్ ఏజెన్సీని జిల్లా కేంద్రానికి తరలించడం వెనుక కుట్ర ఏంటి?

**- ప్రజల నోటి దగ్గర గ్యాస్ సిలిండర్ కూడా దూరం చేస్తారా?**

**- బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి బల్ల శ్రావణ్ కుమార్**

మహాదేవపూర్ సెప్టెంబర్ 12 (విజన్ ఆంధ్ర) : జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల ప్రజలకు అందుబాటులో ఉన్న గ్యాస్ ఏజెన్సీని జిల్లా కేంద్రానికి తరలించడం వెనుక అసలు ఉద్దేశం ఏమిటో అధికారులు, సంబంధిత ప్రజాప్రతినిధులు ప్రజలకు సమాధానం చెప్పాలని బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి బల్ల శ్రావణ్ కుమార్ డిమాండ్ చేశారు. మండల ప్రజలకు సౌకర్యాలు కల్పించాల్సింది పోయి, ఇప్పటికే అందుబాటులో ఉన్న సేవలను దూరం చేయడం ఏ విధమైన ప్రజాపాలన అని ప్రశ్నించారు. గ్యాస్ ఏజెన్సీని జిల్లా కేంద్రానికి తరలిస్తే మహాదేవపూర్‌తో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు అదనపు ఖర్చులు, ప్రయాణ ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు, ప్రజలకు సేవలు దగ్గర చేయాల్సిన సమయంలో గ్యాస్ ఏజెన్సీని దూరం చేయడం ఎందుకు? దీని వెనుక ఎవరి ప్రయోజనం ఉంది? ఎవరి ఒత్తిడితో ఈ నిర్ణయం తీసుకున్నారు?" అని వారు ప్రశ్నించారు. మహాదేవపూర్ ప్రజల ప్రయోజనాలను పక్కనపెట్టి ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకుంటే బీజేపీ చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. గ్యాస్ ఏజెన్సీని తిరిగి మహాదేవపూర్‌లోనే కొనసాగించేలా సంబంధిత అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజల ఇబ్బందులను పరిష్కరించకుండా నిర్లక్ష్యం చేస్తే మహాదేవపూర్ మండల ప్రజల తరఫున బీజేపీ ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమాన్ని చేపడతామని బల్ల శ్రావణ్ కుమార్ స్పష్టం చేశారు.



# గ్రీన్‌ఫీల్డ్ హైవే విషయంలో పరకాల ప్రజలను మరోసారి మోసం చేయొద్దు

**- గతంలోనే భూసేకరణ పూర్తి చేసిన ఇన్,ఔట్ పాయింట్లనులి**

**పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డిలి మార్చే ప్రయత్నం ఎందుకు?**

పరకాల, సెప్టెంబర్ 12: విజన్ ఆంధ్ర : గ్రీన్‌ఫీల్డ్ హైవే ఇన్, ఔట్ పాయింట్ల విషయంలో పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి గారు సభలో చేసిన వ్యాఖ్యలు పరకాల ప్రజలను తప్పుదోవ పట్టించేలా ఉన్నాయని బీజేపీ పరకాల పట్టణ శాఖ అధ్యక్షులు

గాజుల నిరంజన్‌లి విమర్శించారు.

గ్రీన్‌ఫీల్డ్ హైవే పరకాల పట్టణానికి కేవలం ఒక కిలోమీటర్ దూరంలో హుజూరాబాద్ రోడ్డులో (సర్వీస్ రోడ్లను) ఇన్, ఔట్ పాయింట్ లను ఏర్పాటు చేయడానికి గతంలోనే ప్రభుత్వం, గ్రీన్‌ఫీల్డ్ హైవే సిబ్బంది నిర్ణయించారు.

అందుకు సంబంధించి భూ నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించి, సుమారు 360 అడుగుల వెడల్పుతో భూసేకరణ కూడా జరిగింది.

ఇప్పటికే భూసేకరణ జరిగిన ఇన్ ఔట్ పాయింట్‌ను మార్చడం వెనుక అంతర్యం ఏమిటి?

పరకాల పట్టణానికి అత్యంత సమీపంలో ఉండి ప్రజలకు, వ్యాపారులకు, చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉన్న గ్రీన్‌ఫీల్డ్ హైవే ఇన్ పాయింట్, ఔట్ పాయింట్ రోడ్డును మలకపేట రోడ్డుకు మార్చాలని పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డిలి గారు మాట్లాడటం వెనుక ఉన్న అంతర్యం ఏమిటో అర్థం కావడం లేదని గాజుల నిరంజన్ అన్నారు.

ఇది అవగాహన రాహిత్యమా?

లేక పరకాల పట్టణ ప్రయోజనాలను దెబ్బతీసే ప్రయత్నమా?

అని ఆయన ప్రశ్నించారు.

గతంలోనే భూసేకరణ చేసి, భూ నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించిన ప్రాంతాన్ని పక్కనపెట్టి, ఇప్పుడు కొత్తగా మలకపేట రోడ్డుకు మార్చాలని మాట్లాడటం పరకాల ప్రజలకు తీవ్ర అన్యాయం చేయడమేనని ఆయన అన్నారు.

పరకాలకు గతంలో అన్యాయం చేసింది ఎవరు?

గతంలో అధికారంలో ఉన్న మీ ప్రభుత్వ హయాంలోనే పరకాలకు తీవ్ర అన్యాయం జరిగింది.

చారిత్రక నేపథ్యం, ప్రజల ఆకాంక్షలు ఉన్నప్పటికీ పరకాలను జిల్లాగా ఏర్పాటు చేయకుండా భూపాలపల్లి జిల్లాను ఏర్పాటు చేసి పరకాల ప్రజల ఆశలను దెబ్బతీసిన నేతలు, ఈరోజు పరకాల అభివృద్ధి గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు.

అప్పుడు పరకాల ప్రజల ఆకాంక్షలు ఎందుకు పట్టించుకోలేదు?

పరకాల జిల్లా కోసం ప్రజలు చేసిన పోరాటాలను ఎందుకు గౌరవించలేదు?

ఇప్పుడు పరకాలపై ప్రేమ ఒలకబోస్తూ సభల్లో ప్రకటనలు చేయడం వెనుక రాజకీయ ప్రయోజనం తప్ప మరేమైనా ఉందా?

అని గాజుల నిరంజన్ ప్రశ్నించారు.



పరకాల ప్రజలు ఇక మోసపోరు

పరకాల పట్టణానికి కిలోమీటర్ దూరంలో ఇప్పటికే భూసేకరణ జరిగిన గ్రీన్‌ఫీల్డ్ హైవే పాయింట్లను మార్చే ప్రయత్నాలను వెంటనే నిలిపివేయాలని, పరకాల ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉన్న ప్రస్తుత ఇన్ పాయింట్, ఔట్ పాయింట్ పాయింట్లపై స్పష్టత ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.

అభివృద్ధి పేరుతో పరకాల ప్రజలను మరోసారి మోసం చేసే ప్రయత్నాలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని స్పష్టం చేశారు.

పరకాల అభివృద్ధిపై నిజమైన చిత్తశుద్ధి ఉంటే, గతంలో జరిగిన అన్యాయాలకు సమాధానం చెప్పాలి.

ప్రజలకు ఉపయోగపడే ప్రాజెక్టులను రాజకీయ ప్రయోజనాల కోసం మార్చే ప్రయత్నాలు మానుకోవాలి.

భారతీయ జనతా పార్టీపరకాల పట్టణ శాఖ

గాజుల నిరంజన్

బిజెపి పరకాల పట్టణ శాఖ అధ్యక్షులు



## మట్టి గణపతిని పూజిద్దాం - పర్యావరణాన్ని కాపాడుకుందాం

### - 2వ వార్డు కౌన్సిలర్ గోలి మమత సంతోష్

గజ్వేల్, 12 సెప్టెంబర్ 2026 (విజన్ ఆంధ్ర) : పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, ప్రకృతిని కాపాడుకుంటూ పండుగలు జరుపుకోవడమే నిజమైన భక్తి అని సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ 2వ వార్డు కౌన్సిలర్ గోలి మమత సంతోష్ పిలుపునిచ్చారు. శనివారం వార్డు పరిధిలో కౌన్సిలర్ సొంత ఖర్చులతో ఏర్పాటు చేసి ఉచిత మట్టి గణపతి విగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్, రసాయన రంగులతో చేసిన విగ్రహాల వల్ల జలవనరులు కలుషితమై పర్యావరణానికి తీవ్ర విఘాతం కలుగుతుందన్నారు. పూర్వీకుల సంప్రదాయం ప్రకారం మట్టి వినాయకుని పూజించడం వల్ల సకల శుభాలు కలుగుతాయని, నిమజ్జనం కూడా సులువుగా, పర్యావరణానికి హాని లేకుండా జరుగుతుందని వివరించారు. వార్డును పర్యావరణ హిత వార్డు గా తీర్చిదిద్దే లక్ష్యంతోనే ఈ ఉచిత విగ్రహాలు పంపిణీ చేపట్టినట్లు తెలిపారు. భక్తులందరూ మట్టి గణపతులనే ప్రతిష్ఠించి, పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రముఖులు, మహిళలు, యువకులు, కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

## అమ్రాబాద్ టైగర్ రిజర్వ్‌లో 170 మంది ఫ్రంట్‌లైన్ సిబ్బందికి రక్షణ సామగ్రి పంపిణీ.

హైదరాబాద్ కి చెందిన యు ఎస్ టి అనే సాఫ్టవేర్ కంపెనీ సి ఎస్ ఆర్లో భాగంగా శనివారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో టైగర్ రిజర్వ్ పరిధిలో పనిచేస్తున్న 170 మంది బేస్‌క్యాంప్ వాచర్లు యానిమల్ ట్రాకర్లు పేపర్ పికర్స్‌కు వివిధ రకాల రక్షణ, విధి నిర్వహణ సామగ్రిని అందజేశారు.

ఈ సందర్భంగా సిబ్బందికి షూస్,బిల్‌హుక్స్, జాకెట్లు, ఇతర అవసరమైన రక్షణ సామగ్రితో కూడిన కిట్లను పంపిణీ చేశారు. అడవుల్లో పెట్రోలింగ్, వన్యప్రాణుల కదలికల పర్యవేక్షణ, అటవీ రక్షణ, అక్రమ కార్యకలాపాల నియంత్రణ, పరిశుభ్రత వంటి విధులను నిర్వహించే సిబ్బందికి ఈ సామగ్రి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ అధికారి రేవంత్ చంద్ర, ఫారెస్ట్ డివిజనల్ ఆఫీసర్ శ్రీ యశ్ చంద్ర ప్రకాశ్ సింఘాల్, ఐ ఎస్ ఎఫ్, ఏ సి ఎఫ్ చంద్రశేఖర్, రేంజ్ అధికారులు మరియు ఇతర అటవీ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

అలాగే యు ఎస్ టి, సి ఎస్ ఆర్ ప్రతినిధులు మదన్ రెడ్డి, విశాల్ దయాపులే, శ్రీనాథ్ అల్లినేని, శ్రీ సందీప్ కొండపాక,అంకిత్ కుమార్ కార్యక్రమంలో పాల్గొని ఫ్రంట్‌లైన్ సిబ్బందికి రక్షణ కిట్లను అందజేశారు.

టైగర్ ఫర్ సేఫర్ అనే సందేశంతో చేపట్టిన ఈ కార్యక్రమం ద్వారా అటవీ ప్రాంతాల్లో ప్రతికూల పరిస్థితుల మధ్య విధులు నిర్వహించే సిబ్బందికి అవసరమైన రక్షణ సామగ్రి అందించారు. అటవీ, వన్యప్రాణుల సంరక్షణలో ఫ్రంట్‌లైన్ సిబ్బంది చేస్తున్న సేవలను అధికారులు అభినందించారు.

అమ్రాబాద్ టైగర్ రిజర్వ్‌లో వన్యప్రాణుల సంరక్షణతో పాటు ఫ్రంట్‌లైన్ సిబ్బంది భద్రత, సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ యు ఎస్ టి, సి ఎస్ ఆర్ అందించిన సహకారం అభినందనీయమని అధికారులు పేర్కొన్నారు. సి ఎస్ ఆర్ సంస్థల సహకారంతో అటవీ సంరక్షణ కార్యక్రమాలకు మరింత ప్రోత్సాహం లభిస్తుందని తెలిపారు.

# దళిత ద్రోహి కేసీఆర్.. క్షమాపణ చెప్పాలి

**= స్పీకర్ గడ్డం ప్రసాద్‌పై అనుచిత వ్యాఖ్యలకు నిరసన**

**= తుక్కుగూడలో కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో ఆందోళన**

రంగారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 12 (విజన్ ఆంధ్ర ): మాజీ సీఎం కేసీఆర్ దళితుల పట్ల ద్రోహపూరితంగా వ్యవహరించారని మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి (కేఎల్ఆర్) ఆరోపించారు. స్పీకర్ గడ్డం ప్రసాద్‌పై కేసీఆర్ చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ తుక్కుగూడలో కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు.

రంగారెడ్డి జిల్లా ఎస్సీ డిపార్ట్‌మెంట్ చైర్మన్ క్యారగారి శ్రీధర్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కేఎల్ఆర్‌తో పాటు చల్లా నరసింహారెడ్డి, దేప భాస్కర్‌రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేఎల్ఆర్ మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో దళిత సీఎం, ప్రతి దళిత కుటుంబానికి మూడు ఎకరాల భూమి ఇస్తామని హామీలు ఇచ్చి బీఆర్ఎస్ ప్రభుత్వం దళితులను మోసం చేసిందని విమర్శించారు. దళితుడైన గడ్డం ప్రసాద్‌ను అత్యున్నతమైన స్పీకర్ స్థానంలో కూర్చోబెట్టిన ఘనత కాంగ్రెస్ పార్టీ, సీఎం రేవంత్‌రెడ్డికే దక్కుతుందని అన్నారు. స్పీకర్ పదవికి గౌరవం ఇవ్వకుండా కేసీఆర్ అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని పేర్కొన్నారు. కేసీఆర్ వెంటనే స్పీకర్ గడ్డం ప్రసాద్‌కు బేషరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. లేకపోతే బీఆర్ఎస్ నేతలు దళిత వ్యతిరేకులుగా చరిత్రలో మిగిలిపోతారని కేఎల్ఆర్ హెచ్చరించారు. కేసీఆర్‌కు ప్రభుత్వం కల్పిస్తున్న జీతభత్యాలు, భద్రతను రద్దు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

# శాంతియుత వాతావరణంలో గణేష్ ఉత్సవాలు నిర్వహించాలి

**- నిర్మల్ రూరల్ సీఐ యం. కృష్ణ**

**- ఉత్సవ కమిటీ నిర్వాహకులతో సమన్వయ సమావేశం**

సారంగాపూర్, సెప్టెంబర్ 12 (విజన్ ఆంధ్ర) : వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలను ప్రజలందరూ ప్రశాంత, శాంతియుత వాతావరణంలో, భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని నిర్మల్ రూరల్ సీఐ యం. కృష్ణ సూచించారు. శనివారం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఎస్ఐ శ్రీకాంత్ ఆధ్వర్యంలో వినాయక మండపాల నిర్వాహకులు, వివిధ శాఖల అధికారులతో ప్రత్యేక సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీఐ కృష్ణ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.

**ఆన్‌లైన్ నమోదు తప్పనిసరి:**

మండపాలు ఏర్పాటు చేసే నిర్వాహకులు పోలీసు శాఖ నిబంధనల ప్రకారం ముందస్తుగా ఆన్‌లైన్ ద్వారా అనుమతులు పొందాలని సీఐ తెలిపారు. మండపాల వద్ద భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

**విద్యుత్ సరఫరాతో జాగ్రత్త:**

మండపాల వద్ద తాత్కాలిక విద్యుత్ కనెక్షన్ల విషయంలో జాగ్రత్త వహించాలని, ప్రమాదాలకు తావులేకుండా విద్యుత్ శాఖ అధికారుల సూచనలు పాటించాలని స్పష్టం చేశారు. విద్యుత్ వైర్ల విషయంలో అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు.



**మహారాష్ట్ర డీజేలకు అనుమతి లేదు:**

ఉత్సవాల్లో అధిక శబ్దాలు చేసే మహారాష్ట్ర డీజేలకు ఎలాంటి అనుమతులూ లేవని సీఐ స్పష్టం చేశారు. సౌండ్ సిస్టమ్స్ పరిమితికి లోబడి మాత్రమే వాడాలని, నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. భక్తిరస కార్యక్రమాలు, సంస్కృతిని ప్రతిబింబించే రీతిలో ఉత్సవాలు జరుపుకోవాలన్నారు. ఈ సమావేశంలో తహసీల్దార్ విజయ్‌కాంత్ రావ్, ఎస్ఐ శ్రీకాంత్, ఏఎస్ఐ వసంత్, పోలీస్ సిబ్బంది, విద్యుత్ శాఖ అధికారులు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, గ్రామాల పెద్దలు, యువకులు మరియు వివిధ గణేష్ మండపాల నిర్వాహకులు పాల్గొన్నారు.

# శివంపేటలో అక్రమ మట్టి తవ్వకాలకు అడ్డుకట్ట

అధికారుల ఎంట్రీతో మారిన సీన్

శివంపేట గ్రామ శివారులో కొంతకాలంగా రాత్రి వేళల్లో భారీ వాహనాలతో మట్టి తవ్వకాలు, రవాణా జరుగుతున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలో అధికారులకు అందిన సమాచారం మేరకు రెవెన్యూ సిబ్బంది రంగంలోకి దిగి తనిఖీలు నిర్వహించారు. అధికారులు అక్కడికి చేరుకునే సమయానికి మట్టి తరలింపు జరుగుతున్నట్లు గుర్తించినట్లు సమాచారం.

అక్రమ మట్టి రవాణాకు పాల్పడుతున్న వాహనాలను అదుపులోకి తీసుకున్న అధికారులు వాటిని పోలీస్ స్టేషన్‌కు తరలించడంతో స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.

అనుమతులు ఉన్నాయా? లేక అక్రమ తవ్వకాలేనా?

ఈ ఘటన నేపథ్యంలో పలు ప్రశ్నలు తలెత్తుతున్నాయి. రాత్రివేళల్లోనే మట్టి తవ్వకాలు ఎందుకు జరుగుతున్నాయి? మట్టి తవ్వకాలకు అధికారిక అనుమతులు ఉన్నాయా? తవ్విన మట్టిని ఎక్కడి నుంచి తీసుకొస్తున్నారు? ఎక్కడికి తరలిస్తున్నారు? ఇంతకాలం ఈ వ్యవహారం ఎవరి కనుసన్నల్లో సాగింది? అనే అంశాలపై స్థానికులు ప్రశ్నిస్తున్నారు. మట్టి తవ్వకాలు, రవాణాకు నిబంధనలు ఉన్నప్పటికీ వాటిని ఉల్లంఘిస్తే ప్రభుత్వ ఆదాయానికి నష్టం కలగడంతో పాటు సహజ వనరుల దుర్వినియోగానికి దారితీసే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా రాత్రివేళల్లో భారీ టిప్పర్ల రాకపోకలతో గ్రామీణ రహదారులపై ప్రమాదాల ముప్పు కూడా ఉందని చెబుతున్నారు.

అధికార పార్టీ నేత ప్రమేయంపై ఆరోపణలు

ఈ అక్రమ మట్టి తవ్వకాలు, రవాణా వ్యవహారం వెనుక అధికార పార్టీకి చెందిన ఓ నాయకుడి ప్రమేయం ఉందంటూ స్థానికంగా ఆరోపణలు వినిపిస్తున్నాయి. అయితే ఈ ఆరోపణలకు ఇప్పటివరకు అధికారిక ధృవీకరణ లభించాల్సి ఉంది. అధికారులు పూర్తిస్థాయి విచారణ చేపడితేనే ఈ వ్యవహారం వెనుక ఉన్న అసలు వాస్తవాలు వెలుగులోకి వస్తాయని స్థానికులు పేర్కొంటున్నారు.సమగ్ర విచారణకు స్థానికుల డిమాండ్

వాహనాలను పట్టుకోవడంతోనే విచారణను ముగించకుండా, మట్టి ఎక్కడి నుంచి తవ్వారు? ఎంత పరిమాణంలో తవ్వారు? ఎక్కడికి తరలించారు? ఎవరికీ తరలించారు? అనుమతులు ఎవరు ఇచ్చారు? అనే అంశాలపై సమగ్ర దర్యాప్తు చేపట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. రెవెన్యూ, మైనింగ్, పోలీస్ శాఖలు సమన్వయంతో దర్యాప్తు చేపట్టి అక్రమ మట్టి తవ్వకాలు నిజమేనని తేలితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

వాహనాలు పట్టుబడ్డాయి.. అసలు మట్టి మాఫియా ఎవరు?

శివంపేటలో జరిగిన అధికారుల దాడిలో టిప్పర్లు, జేసీబీలు పట్టుబడినప్పటికీ, ఈ వాహనాల వెనుక ఉన్న అసలు మట్టి దందా నిర్వాహకులు ఎవరు అన్నది ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారింది. వాహనాల స్వాధీనంతోనే కథ ముగుస్తుందా? లేక అక్రమ మట్టి తవ్వకాల వెనుక ఉన్న అసలు గుట్టును అధికారులు బయటకు తీస్తారా? అన్నది వేచి చూడాల్సి ఉంది.

# గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా నిర్వహించుకుందాం

## - మండపాల నిర్వాహకులు పోలీసులకు సహకరించాలి: సిరిసిల్ల డీఎస్పీ కే. నాగేంద్రచారి

ఎల్లారెడ్డిపేట, సెప్టెంబర్ 12 (విజన్ ఆంధ్ర): గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, శాంతియుత వాతావరణంలో నిర్వహించుకునేందుకు మండపాల నిర్వాహకులు పోలీస్ శాఖకు సహకరించాలని సిరిసిల్ల డీఎస్పీ కే. నాగేంద్రచారి సూచించారు. శనివారం ఎల్లారెడ్డిపేట మండలంలోని సాయి శివ గార్డెన్‌లో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, మండపాల నిర్వాహకులు, స్థానిక ప్రజాప్రతినిధులతో సమన్వయ సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ ప్రతి గణేష్ మండప నిర్వాహకుడు గణేష్ పోర్టల్--2026లో మండపానికి సంబంధించిన వివరాలను తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని సూచించారు. ప్రజా రవాణాకు, అత్యవసర వాహనాల రాకపోకలకు ఎలాంటి అంతరాయం కలగకుండా మండపాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు.

ప్రతి మండపం వద్ద తప్పనిసరిగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని, మండపాలను జియో ట్యాగింగ్ చేసి టీజీ-కాప్ పోర్టల్లో అప్‌లోడ్ చేస్తామని తెలిపారు. జియో ట్యాగింగ్ ద్వారా సంబంధిత ఎస్‌హెచ్ఓలు మండపాల వద్ద పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు అవకాశం ఉంటుందన్నారు.




గణేష్ విగ్రహాల ఏర్పాటు నుంచి నిమజ్జనం వరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీస్ శాఖ సూచించిన నిబంధనలను ప్రతి ఒక్కరూ కచ్చితంగా పాటించాలని కోరారు. శోభాయాత్ర సమయంలో పోలీస్ శాఖ రూపొందించిన రూట్ మ్యాప్‌ను తప్పనిసరిగా అనుసరించాలన్నారు. డీజేలకు అనుమతి లేదు గణేష్ మండపాలు, శోభాయాత్ర, నిమజ్జనం సందర్భంగా డీజేలకు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతి లేదని డీఎస్పీ స్పష్టం చేశారు. అనుమతి లేకుండా డీజేలు వినియోగిస్తే నిర్వాహకులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం రాత్రి 10 గంటల వరకు రెండు చిన్న స్పీకర్లకు మాత్రమే అనుమతి ఉంటుందని తెలిపారు.

సోషల్ మీడియాలో విద్వేషాలు రెచ్చగొట్టే పోస్టులు పెట్టడం, వాస్తవాలను నిర్ధారించుకోకుండా అలాంటి పోస్టులను ఫార్వర్డ్ చేయడంపై ప్రత్యేక నిఘా ఉంటుందని చెప్పారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

విద్యుత్, అగ్ని ప్రమాదాలపై అప్రమత్తత

మండపాల ఏర్పాటుకు విద్యుత్ శాఖ నుంచి తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని సూచించారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్, అగ్ని ప్రమాదాలు జరగకుండా ముందస్తు భద్రతా చర్యలు చేపట్టాలన్నారు. అవసరమైన ప్రదేశాల్లో ఫైర్ ఎక్స్‌టింగ్విషర్లు, ఫైర్ బాల్స్, నీటి బకెట్లు అందుబాటులో ఉంచాలని సూచించారు.

ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఉత్సవాలను సంతోషకర వాతావరణంలో నిర్వహించేందుకు పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే డయల్--112కు లేదా స్థానిక పోలీసులను సంప్రదించాలని సూచించారు.

ఈ సమావేశంలో ఎల్లారెడ్డిపేట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఓ. వెంకటేష్, ఎస్సై ఎన్. రమేష్, గణేష్ మండపాల నిర్వాహకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఉప సర్పంచ్‌లకు గౌరవంతో పాటు గౌరవ వేతనం ఇవ్వాలి



జాయింట్ చెక్ పవర్, మండల సర్వసభ్య సమావేశాలకు ఆహ్వానం కల్పించాలి

ఎల్లారెడ్డిపేట, సెప్టెంబర్ 12 (విజన్ ఆంధ్ర): ఉప సర్పంచ్‌లకు గౌరవంతో పాటు గౌరవ వేతనం కల్పించాలని ఎల్లారెడ్డిపేట మండల ఉప సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు మందాటి రాము యాదవ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉప సర్పంచ్‌లు రాజ్యాంగబద్ధంగా బ్యాలెట్ పేపర్ ద్వారా ఎన్నికైన ప్రజాప్రతినిధులని పేర్కొన్నారు. అలాంటి ఉప సర్పంచ్‌లకు ప్రభుత్వం తగిన గౌరవం కల్పించడంతో పాటు గౌరవ వేతనం అందించాలని కోరారు. గ్రామ పంచాయతీల్లో నిధుల దుర్వినియోగానికి అవకాశం లేకుండా ఉప సర్పంచ్‌లకు జాయింట్ చెక్ పవర్ కల్పించాలని, అలాగే మండల స్థాయి సర్వసభ్య సమావేశాలకు ఉప సర్పంచ్‌లను ఆహ్వానించాలని ఆయన కోరారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ఉప సర్పంచ్‌ల పాత్రను గుర్తించి ప్రభుత్వం తగిన ప్రాధాన్యత కల్పించాలని రాము యాదవ్ విజ్ఞప్తి చేశారు.

# సీతారాం ఏచూరి ఆశయ సాధనకు కృషి

## సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బోడ సామెల్




ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 12 (విజన్ ఆంధ్ర ): సీతారాం ఏచూరి ఆశయాలను సాధించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సామేల్ అన్నారు. శనివారం ఇబ్రహీంపట్నం పాషా, నరహరి స్మారక కేంద్రంలో సీతారాం ఏచూరి రెండవ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సామెల్ మాట్లాడుతూ... సీతారాం ఏచూరి ఆశలను సాధించాలన్నారు. ఉన్నత విద్య అభ్యసించిన ఏచూరి విద్యార్థి ఉద్యమం నుంచి సీపీఎం జాతీయ కార్యదర్శిగా ఎదిగారని అన్నారు. పార్లమెంట్ రాజ్యసభలో ప్రజా సమస్యల పైన ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టేవారు. జాతీయ, అంతర్జాతీయ రాజకీయాల్లో కీలకపాత్ర పోషించిన వ్యక్తి ఏచూరి అన్నారు. దేశంలో వామపక్ష పార్టీల ఐక్యతకు కృషి కృషి చేశారు. నేటి తరం నాయకులు ఏచూరిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ప్రజా సమస్యలు పరిష్కరించాల్సిన చట్టసభలు వ్యక్తిగత దూషణతో ప్రజా సమస్యలను పక్క దారి పట్టిస్తూ ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు. దరఖాస్తు చేసుకున్న ఆసరా పెన్షన్ లబ్ధిదారులకు వెంటనే నూతన పెన్షన్లు ఇవ్వాలి. ఉచిత బియ్యం ఇస్తున్నామని ఆర్భాటం చేస్తున్న రేవంత్ రెడ్డి సర్కార్ తెల్ల రేషన్ కార్డు ఉన్న పేదలకు బియ్యంతో పాటు 14 రకాల సరుకులను ఉచితంగా పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేసినప్పుడే సీతారాం ఏచూరికి ఇచ్చే నిజమైన నివాళులన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బుగ్గరాములు, జిల్లా కమిటీ సభ్యులు జంగయ్య, జగన్, ప్రజానాట్య మండలి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శారద, గణేష్, మండల నాయకులు ప్రభుదాసు, నర్సింహ, ముసిలయ్య, పురుషోత్తం, మాజీ సర్పంచులు పోచమోని కృష్ణ, పెద్దులు, నాయకులు దాసు, నిట్టు నర్సింహ, స్వామి, విజయ్, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

# గజ్వేల్ లోక్ అదాలత్‌లో 2,020 కేసుల పరిష్కారం

గజ్వేల్, 12 సెప్టెంబర్ 2026 (విజన్ ఆంధ్ర) : రాజీ మార్గం ద్వారా కేసులను పరిష్కరించుకోవడం వల్ల సమయం, ఖర్చు ఆదా కావడంతో పాటు ఇరుపక్షాలకు సత్వర న్యాయం జరుగుతుందని మండల లీగల్ సర్వీస్ అథార్టీ చైర్మన్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి స్వాతి గౌడ్ అన్నారు. శనివారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ కోర్టు ఆవరణలో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో అదనపు జూనియర్ సివిల్ జడ్జి మన్సీర్‌తో కలిసి ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా న్యాయమూర్తులు మాట్లాడుతూ లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వివాదాలను సామరస్యంగా పరిష్కరించుకోవడం వల్ల కాలయాపన తప్పడమే కాకుండా, ఇరువర్గాల మధ్య శత్రుత్వం తొలిగి సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం నెలకొంటాయని పేర్కొన్నారు. ఈ లోక్ అదాలత్‌లో సివిల్, క్రిమినల్ మరియు ఇతర అన్ని రకాల రాజీపడదగిన కేసులు కలిపి మొత్తం 2,020 కేసులను పరిష్కరించినట్లు న్యాయమూర్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీపీ మాధవీలత, గజ్వేల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు కిరణ్ సాగర్ రావు, ఉపాధ్యక్షులు నరేష్ చారి, తొగుట సీఐ లతీఫ్, జగదేవ్‌పూర్, గజ్వేల్, దౌల్తాబాద్, రాయపోల్, గౌరారం, ములుగు, బేగంపేట్ పోలీస్‌స్టేషన్ల ఎస్ఐలు, కోర్టు సిబ్బంది, కక్షిదారులు తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి అనుగ్రహం అందరి పై ఉండాలి - కౌన్సిలర్ మామిడి శ్రీధర్



గజ్వేల్, 12 సెప్టెంబర్ 2026 (విజన్ ఆంధ్ర) : సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలోని శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి ఆలయంలో శ్రావణమాసం చివరి శనివారాన్ని పురస్కరించుకుని స్వామివారికి విశేష పూజలు, పంచామృత అభిషేకాలు వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మామిడి శ్రీధర్-విద్యాధరి దంపతులు, మాజీ కౌన్సిలర్ శిరీష-రాజు దంపతులు, తాటిపల్లి భాగ్యలక్ష్మి కుటుంబ సభ్యులు పాల్గొని భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేసి, భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మామిడి శ్రీధర్ మాట్లాడుతూ అయ్యప్ప స్వామి ఆలయంలో శ్రావణమాసం పూజల్లో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని, ప్రతి ఒక్కరూ దైవభక్తి, సేవా గుణాన్ని అలవర్చుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం ఆలయ కమిటీ అధ్యక్షులు బొగ్గుల సురేష్ గురు స్వామి, ప్రధాన కార్యదర్శి అయిత సత్యనారాయణ మాట్లాడుతూ శ్రావణ మాసంలో నెల రోజుల పాటు దంపతుల ఆధ్వర్యంలో అభిషేకాలు నిర్వహించడం విశేషమన్నారు. అలాగే రాబోయే వినాయక చవితి నవరాత్రులు సందర్భంగా గణపతికి పంచామృత అభిషేకాలు నిర్వహించనున్నామని, ఇందులో పాల్గొనే భక్తులు ఆలయ కమిటీ సభ్యులను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాచారం దేవస్థానం డైరెక్టర్ జగ్గయ్యగారి శేఖర్, కోశాధికారి నారాయణరెడ్డి, శ్రీనివాస్, లక్ష్మారెడ్డి, గందె యాదగిరి, దేవానంద్, కైలాస ప్రశాంత్, అంజయ్య, డెంటల్ శ్రీనివాస్, ఉప్పల కృష్ణమూర్తి, చంద్రశేఖర్, గంగిశెట్టి ఉమేష్, గందె సంతోష్, ఆలయ కమిటీ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.




# పీఓపీ విగ్రహాలను నిషేధించాలి..

## కల్వకుర్తిని కాపాడాలి

### వచ్చే ఏడాది నుంచి పీఓపీ వినాయక విగ్రహాలకు అనుమతులు ఇవ్వొద్దు

### మట్టి గణపతులనే ప్రోత్సహించాలి: బీజేపీ పట్టణ అధ్యక్షుడు గన్నోజు బాబీదేవ్

కల్వకుర్తి సెప్టెంబర్ 12 (విజన్ ఆంధ్ర): ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ (పీఓపీ)తో తయారు చేసే వినాయక విగ్రహాలను వచ్చే ఏడాది నుంచి పూర్తిగా నిషేధించాలని బీజేపీ కల్వకుర్తి పట్టణ అధ్యక్షుడు గన్నోజు బాబీదేవ్ కోరారు.

శుక్రవారం కల్వకుర్తి పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై కురుమూర్తి అధ్యక్షతన నిర్వహించిన వినాయక చవితి శాంతి కమిటీ సమావేశంలో ఆయన పలు సూచనలు చేశారు.

స్థానిక చెరువులు, కాలువల్లో పీఓపీ విగ్రహాలను నిమజ్జనం చేయడం వల్ల నీటి వనరులు కలుషితమయ్యే ప్రమాదం ఉందన్నారు. భూగర్భ జలాల నాణ్యతపై కూడా ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని తెలిపారు. గతంలో వినాయక విగ్రహాలను దిండి, శ్రీశైలం, సోమశిల, నాగార్జునసాగర్ వంటి దూర ప్రాంతాల్లో నిమజ్జనం చేసేవారని, ప్రస్తుతం స్థానిక చెరువులు, కాలువల్లోనే నిమజ్జనం చేస్తున్నందున పర్యావరణ పరిరక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు.

భవిష్యత్ తరాలను దృష్టిలో పెట్టుకుని వచ్చే ఏడాది కల్వకుర్తి మున్సిపాలిటీలో తీర్మానం చేసి పీఓపీ విగ్రహాలపై నిషేధం విధించాలని కోరారు. వినాయక ఉత్సవ నిర్వాహకులు కూడా మట్టి గణపతుల వైపు మళ్లాలని, తద్వారా మన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడటంతో పాటు కల్వకుర్తి ప్రాంతాన్ని కాలుష్యం నుంచి రక్షించవచ్చన్నారు. అలాగే డీజేలకు అనుమతులు ముందుగానే ఇవ్వాలని కోరారు. చివరి నిమిషంలో అనుమతులు ఇవ్వడం వల్ల డీజేల అద్దెలు భారీగా పెంచుతున్నారని, దీంతో ఉత్సవ నిర్వాహకులు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.

డీజేలకు అనుమతులు ఇవ్వని పక్షంలో పూర్తిగా నిషేధించాలని సూచించారు. వినాయక విగ్రహాల తరలింపు, నిమజ్జనం సందర్భంగా మరిన్ని క్రేన్లు ఏర్పాటు చేయాలని కోరారు.

## పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతులతో బాట

### - ఆర్యవైశ్యులకు ఉచితంగా మట్టి గణపతి విగ్రహాల పంపిణీ

### - వాసవి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో కార్యక్రమం

కల్వకుర్తి సెప్టెంబర్ 12 (విజన్ ఆంధ్ర): పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి గణపతి విగ్రహాలను పూజించాలని ప్రజల్లో అవగాహన కల్పించే ఉద్దేశంతో వాసవి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం కల్వకుర్తిలో ఉచితంగా మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేశారు.

పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్యులకు మట్టి గణపతి ప్రతిమలను అందజేశారు.

పర్యావరణానికి హాని కలిగించే రసాయనాలతో తయారైన విగ్రహాలకు బదులుగా మట్టి గణపతి విగ్రహాలను ఉపయోగించాలని నిర్వాహకులు సూచించారు. ప్రకృతి పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా మట్టి గణపతిని పూజించాలని పిలుపునిచ్చారు.

కార్యక్రమంలో వాసవి సేవా ట్రస్ట్ అధ్యక్షుడు దాచేపల్లి మనోహర్, ప్రధాన కార్యదర్శి దొంతు శ్రీనివాసులు, కోశాధికారి గుబ్బ ప్రభాకర్, చిదిరే శ్రీనివాసులు, ఇరువెంటి రమేష్, వీరబొమ్ము గౌరయ్య, మారాల వెంకటస్వామి నారాయణ రాజు, పోల నరేష్, మహవీర్ ,రవి, శ్రీనివాస్ సభ్యులు, ఆర్యవైశ్యులు తదితరులు పాల్గొన్నారు

## కాలువ పనులను పరిశీలించిన బృంగి ఆనంద్ కుమార్

### నాణ్యతతో.. వేగంగా పనులు చేయాలి



కల్వకుర్తి సెప్టెంబర్ 12 (విజన్ ఆంధ్ర): కల్వకుర్తి పట్టణంలోని పోలీస్‌సే షన్ ముందు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో చేపడుతున్న కాలువ నిర్మాణ పనులను శనివారం మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ పరిశీలించారు. పనుల పురోగతిని సంబంధిత సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. కాలువ పనులను నాణ్యతా ప్రమాణాలతో చేపట్టడంతో పాటు వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. పట్టణ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పనులను త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చీమ్ముల శ్రీకాంత్ రెడ్డి, కౌన్సిలర్లు ఎజాజ్, హన్మ నాయక్, నాయకులు సోఫి, ముక్తార్దర్, శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# అనుమతుల్లేకుండా రోడ్డు కటింగ్..!

ప్రధాన రహదారిపైనే తవ్వకాలు... చింతల్ నుంచి సుచిత్ర వైపు వెళ్లే ఈ ప్రధాన రహదారి పలు కాలనీలు, బస్తీలకు అనుసంధానంగా ఉంది. రోజంతా వాహనాల రాకపోకలతో రద్దీగా ఉండే ఈ మార్గంలో రోడ్డు కటింగ్ చేపట్టడంతో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడుతోందని స్థానికులు చెబుతున్నారు. ప్రస్తుతం బాపునగర్ ప్రాంతంలో రోడ్డు నిర్మాణ పనులు కొనసాగుతున్న నేపథ్యంలో అటువైపు వెళ్లాల్సిన వాహనాలు కూడా ఈ మార్గం మీదుగా మళ్లాల్సి వస్తోందని, ఇలాంటి సమయంలో రోడ్డును తవ్వడం మరింత ఇబ్బందులకు దారితీస్తోందని వాపోతున్నారు.

రేపే వినాయక చవితి.. ఊరేగింపులకు ఇదే ప్రధాన మార్గం

వినాయక చవితి పండుగకు ఒక్కరోజు మాత్రమే మిగిలి ఉన్న సమయంలో ప్రధాన రహదారిపై తవ్వకాలు చేపట్టడం పట్ల స్థానికులు మరింత ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సంజీవయ్య నగర్‌తో పాటు పరిసర ప్రాంతాల్లోని పలు కాలనీలు, బస్తీల నుంచి ప్రతిష్ఠించే వినాయక ప్రతిమలను పండుగ సందర్భంగా ఈ ప్రధాన రహదారి మీదుగానే ఊరేగింపుగా తీసుకువెళ్తుంటారు.

వినాయక ప్రతిమల ఊరేగింపులు, భక్తుల రాకపోకలు, వాహనాల రద్దీ ఉండే సమయంలో రహదారిపై తవ్వకాలు, గోతులు, నిర్మాణ సామగ్రి ఉంటే ప్రమాదాలకు అవకాశం ఉంటుందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పండుగ రోజుల్లో వేలాది మంది ఈ మార్గంలో రాకపోకలు సాగించే అవకాశం ఉన్నందున అధికారులు వెంటనే స్పందించి రహదారిని సురక్షితంగా మార్చాలని కోరుతున్నారు.

రాత్రివేళల్లో పనులా?

సీసీ రోడ్డు కటింగ్ పనులు రాత్రివేళల్లో కొనసాగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. సంబంధిత శాఖల నుంచి ముందస్తు అనుమతులు పొందారా? రోడ్డు తవ్వకానికి నిబంధనల ప్రకారం అనుమతి ఉందా? తవ్విన ప్రాంతాన్ని తిరిగి నాణ్యమైన రీతిలో పునరుద్ధరించే బాధ్యత ఎవరిది? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

వర్క్ ఇన్‌స్పెక్టర్ స్పష్టీకరణ

ఈ విషయంపై అందుబాటులో ఉన్న వర్క్ ఇన్‌స్పెక్టర్‌ను విజన్ ఆంధ్ర ప్రతినిధి ఫోన్‌లో సంప్రదించగా, సంజీవయ్య నగర్‌లో సీసీ రోడ్డు కటింగ్ చేస్తున్న వారు సైబరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ నుంచి ఎలాంటి అనుమతులు తీసుకోలేదని తెలిపారు. అందువల్లే గుట్టుచప్పుడు కాకుండా రాత్రివేళల్లో పనులు నిర్వహిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని పేర్కొన్నారు.

అనుమతులు లేకుండా రోడ్డు కటింగ్ చేయడం వల్ల వాహనదారులు, పాదచారులకు ఇబ్బందులు కలుగుతున్న విషయం తమ దృష్టిలో ఉందని వర్క్ ఇన్‌స్పెక్టర్ తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా పనులు చేపట్టిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు.

ఇంటి నిర్మాణంపైనా ఆరోపణలు

రోడ్డు కటింగ్ చేపిస్తున్న ఇంటి యజమాని తన ఇంటి నిర్మాణంలోనూ నిబంధనలను ఉల్లంఘించారనే ఆరోపణలు స్థానికుల నుంచి వినిపిస్తున్నాయి. సైబరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ నుంచి అవసరమైన అనుమతులు తీసుకోకుండానే జీ ప్లస్ టూ భవనంపై అదనంగా పెంట్‌హౌస్ నిర్మాణం చేపట్టారని స్థానికులు ఆరోపిస్తున్నారు.

రోడ్డు తవ్వకానికి అనుమతులు లేవని వర్క్ ఇన్‌స్పెక్టర్ స్పష్టం చేసిన నేపథ్యంలో, సంబంధిత ఇంటి నిర్మాణానికి మునిసిపల్ అనుమతులు ఉన్నాయా? నిర్మాణం ఆమోదిత ప్రణాళికకు అనుగుణంగానే ఉందా? పెంట్‌హౌస్ నిర్మాణానికి అనుమతి ఉందా? అనే అంశాలపైనా అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

రోడ్డు కటింగ్, భవన నిర్మాణం రెండింటిపైనా సమగ్రంగా తనిఖీ చేసి, నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు ఉన్నట్లు తేలితే సంబంధిత వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

గత ప్రమాదం మరువకముందే..

ఇదే ప్రధాన రహదారిలో సుమారు నెల రోజుల క్రితం మ్యాన్‌హోల్ కుంగిపోవడంతో పాఠశాల బస్సు ప్రమాదానికి గురైన ఘటనను స్థానికులు గుర్తుచేస్తున్నారు. బస్సులోని విద్యార్థులు తృటిలో ప్రమాదం నుంచి బయటపడిన పరిస్థితి మరువకముందే రహదారిపై యథేచ్ఛగా తవ్వకాలు చేపట్టడం ప్రమాదకరమని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ముఖ్యంగా వినాయక చవితి సందర్భంగా భక్తులు, మహిళలు, చిన్నారులు, యువత పెద్ద సంఖ్యలో ఊరేగింపుల్లో పాల్గొనే అవకాశం ఉండటంతో రహదారిపై ఎలాంటి ప్రమాదకర పరిస్థితులు లేకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని స్థానికులు పేర్కొంటున్నారు.

అధికారుల పర్యవేక్షణ ఏదీ?

వాటర్ వర్క్స్ సిబ్బంది సహకారంతోనే రోడ్డు కటింగ్ పనులు జరుగుతున్నాయని కొందరు స్థానికులు ఆరోపిస్తున్నారు. అయితే ఈ ఆరోపణలపై సంబంధిత అధికారులు స్పష్టత ఇవ్వాల్సి ఉంది. రహదారి కటింగ్‌కు ఎవరు అనుమతి ఇచ్చారు? ఏ శాఖ పరిధిలో పనులు జరుగుతున్నాయి? అనుమతులు లేకపోతే బాధ్యులపై చర్యలు తీసుకుంటారా? అనే అంశాలపై అధికారులు విచారణ జరపాలని స్థానికులు కోరుతున్నారు.

పండుగకు ముందే రహదారి పునరుద్ధరించాలి

వినాయక చవితి పండుగకు ముందు రోడ్డు కటింగ్ పనులను వెంటనే నిలిపివేసి, తవ్విన ప్రాంతాలను పూర్తిస్థాయిలో పూడ్చి రహదారిని సురక్షితంగా మార్చాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. విగ్రహాల ఊరేగింపులు సజావుగా జరిగేలా రహదారిపై గోతులు, అడ్డంకులు లేకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ప్రజల భద్రతకు ముప్పు కలిగించేలా అనుమతుల్లేకుండా రోడ్డు తవ్వకాలు జరిగితే తక్షణమే పనులను నిలిపివేసి, రహదారిని పునరుద్ధరించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.